

ధర్మించండి - తరించండి

స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం

కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.

సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...

శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి

శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్

A/c No. 30178925930, IFSC No. SBIN0010105

మరిన్ని వివరాలకు : 08573-281112, 281747

వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States

విశాఖ డైరీ అవకతవకలపై ప్రత్యేక హౌస్ కమిటీ

● రాష్ట్ర శాసన సభా సెక్రటరీ జనరల్ ప్రసన్న కుమార్ సూర్యదేవర

అమరావతి,డిసెంబర్ 2 (వార్తాప్రభ) : విశాఖ డైరీలో పలు అక్రమాలు , అవకతవకలు జరిగినట్లు వచ్చిన ఆరోపణలపై విచారించేందుకు ప్రత్యేక హౌస్ కమిటీ ప్రాథమిక సమావేశం ఈ నెల 3 వ తేదీ మంగళవారం ఉదయం 11.00 గంటలకు రాష్ట్ర శాసన సభ కమిటీ హాల్లో జరుగన్నుట్లు రాష్ట్ర శాసన సభా సెక్రటరీ జనరల్ ప్రసన్న కుమార్ సూర్యదేవర ఒక ప్రకటనలో తెలిపారు.

సంపుటి : 23 | సంచిక : 243 | ది. 3-12-2024 | విజయవాడ | మంగళవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-

నామినేటేడ్ పోస్టులపై కసరత్తు..

మరో 15 రోజుల్లో ప్రకటన

సీఎం చంద్రబాబుతో డిప్యూటీ సీఎం పవన్ భేటీ

అమరావతి,డిసెంబర్ 2 (వార్తాప్రభ) : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సోమవారం అమరావతిలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వీరిద్దరి మధ్య పలు కీలక అంశాలు చర్చకు వచ్చాయి..కాకినాడ పోర్ట్‌లో రేషన్ బియ్యం కట్టడికి తీసుకోవాల్సిన చర్యలపై వీరిద్దరు ప్రధానంగా చర్చించారు. దీనిపై త్వరలో ఓ సబ్ కమిటీని ఏర్పాటు చేయాలని ఏపీ ప్రభుత్వం ఆలోచన చేస్తుంది. ఈ అంశంపై మంగళవారం జరిగే కేబినెట్‌లో చర్చించే అవకాశమున్నట్లు తెలుస్తుంది. అలాగే రాజధాని అమరావతిలో చేపట్టబోయే అభివృద్ధి పనులపై చంద్రబాబు, పవన్ కళ్యాణ్ చర్చించారు. డిసెంబర్ 15వ తేదీ నుంచి అమరావతి పనులను వేగవంతం చేయాలని ఈ సందర్భంగా వారు నిర్ణయించారు. అలాగే రాష్ట్రంలో తాజా రాజకీయ పరిణామాలతోపాటు ఇటీవల ఢిల్లీ వేదికగా చోటు చేసుకున్న కీలక పరిణామాలపై వీరు చర్చించారు. అయితే సీఎం చంద్రబాబు నాయుడు సోదరుడు నారా రామ్మూర్తి నాయుడు ఇటీవల మృతి చెందారు. ఈ నేపథ్యంలో ఆయన మృతి పట్ల డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ విచారం వ్యక్తం చేశారు. ఇక నామినేటెడ్ పోస్టుల విషయంలో త్వరలో నాలుగో జాబితా విడుదలపై కసరత్తు చేస్తున్నారు. అందులో భాగంగా పలువురి పేర్లు ప్రస్తావనకు వచ్చినట్లు సమాచారం. మూడు జాబితాల విషయంలో ఎటువంటి వివాదాలకు తావు లేకపోవడంతో నాలుగు జాబితా సైతం కష్టపడి పని చేసిన వారికి పదవులు కేటాయించాలని వీరిద్దరు ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తుంది. మరో 15 రోజుల్లో నాలుగో జాబితా విడుదల చేసే అవకాశముంది. కాకినాడ పోర్ట్ నుంచి ప్రజా పంపిణి బియ్యం స్మగ్లింగ్ అవుతున్న నౌకను డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్వయంగా సీజ్ చేయించారు. ఈ నేపథ్యంలో ఈ విషయం రాష్ట్రవ్యాప్తంగా సంచలనమైంది. ఈ అంశంపై వైసీపీ నేతలు పేర్ని నాని, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ ఆరోపణలు గుప్పించిన సంగతి తెలిసిందే. అయితే ఈ బియ్యం అక్రమ రవాణా విషయంపై సీఎం చంద్రబాబు సీరియస్ అయిన విషయం విధితమే. తాజాగా వీరి భేటీలో ఈ అంశాన్ని ప్రధానంగా చర్చించినట్లు సమాచారం. ఇక ఈ ఏడాది మే, జూన్ మాసాల్లో ఏపీ అసెంబ్లీ, సార్వత్రిక ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో బీజేపీ, జనసేన, టీడీపీ కలిసి కూటమిగా ఏర్పడి ఎన్నికలకు వెళ్లాయి. ఈ ఎన్నికల్లో సీట్ల సర్దుబాటులో భాగంగా ఈ మూడు పార్టీలకు చెందిన ఆశావహులు.. ఎన్నికల బరిలోకి దిగలేదు. ఈ నేపథ్యంలో వారికి నామినేటేడ్ పదవులు కేటాయిస్తామని.. ముందే పార్టీల అధినేతలు హామీ ఇచ్చారు. దీంతో ఈ ఎన్నికల్లో కూటమి ఘన విజయం సాధించింది. దీంతో నామినేటేడ్ పోస్టుల భర్తీకి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అందులోభాగంగా ఇప్పటికే మూడు జాబితాలను విడుదల చేసింది. నాలుగో జాబితా విడుదలకు రంగం సిద్ధం చేస్తుంది..

గ్రామ-వార్డు సచివాలయాల పునర్ వ్యవస్థీకరణపై ప్రభుత్వం ఫోకస్

● సమర్థవంతమైన సేవలు అందించేలా తీర్చిదిద్దే అంశంపై కసరత్తు

అమరావతి,డిసెంబర్ 2 (వార్తాప్రభ) : గ్రామ – వార్డు సచివాలయ వ్యవస్థలో సమూల మార్పులు తీసుకువచ్చి, మరింత అర్థవంతంగా, పటిష్టంగా ఈ వ్యవస్థను తయారు చేసి ప్రజలకు ఉపయోగకరంగా నిలపాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భావిస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం జీఎస్‌డబ్ల్యూఎస్ పై తన నివాసంలో ముఖ్యమంత్రి సమీక్ష జరిపారు. అటు గ్రామాల్లోనూ – ఇటు పట్టణ, నగర ప్రాంతాల్లోనూ సచివాలయాలు ప్రజలకు మరింత చేరువై, ఏ విధంగా మెరుగైన సేవలు అందించాలనే దానిపైన ముఖ్యమంత్రి ప్రధానంగా చర్చించారు. సచివాలయ వ్యవస్థ పునర్ వ్యవస్థీకరణ ప్రధాన అజెండాగా జరిగిన మొదటి మీటింగ్ లో వ్యవస్థ పనితీరు, ప్రజలకు అందుతున్న సేవలపై అధికారులు ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ వ్యవస్థ ద్వారా అత్యుత్తమ ప్రజాసేవలు అందించడంతోపాటు సచివాలయ ఉద్యోగులకు కూడా ఒక క్రమబద్ధమైన ఉద్యోగ బాధ్యతలు కల్పించి ఈ వ్యవస్థను సమర్థవంతంగా ఉపయోగించుకునే అంశంపై చర్చించారు. మానవ వనరులను సక్రమంగా వినియోగించుకోవడంతో పాటు....ఉద్యోగుల అవసరాలు, సౌకర్యాలపైనా చర్చించారు. సచివాలయ ఉద్యోగుల్లో కొందరికి ఎక్కువ పని, మరికొందరికి తక్కువ పని ఉండటం సరికాదని.. అందరికీ సమానమైన పని బాధ్యత ఉండేలా చూడాలనే ఆలోచనపై అభిప్రాయాలు తీసుకున్నారు. ప్రభుత్వ అవసరాలకు అనుగుణంగా ఉద్యోగుల సర్దుబాటు, శిక్షణ వారికి ఇవ్వాలని సమావేశంలో చర్చించారు.

పంచాయతీలు ఎక్కువ -సచివాలయాలు తక్కువ.. ప్రస్తుతం రాష్ట్రంలో గ్రామ పంచాయతీలు 13,291 ఉండగా గ్రామ సచివాలయాలు మాత్రం కేవలం 11,162 సచివాలయాలు మాత్రమే ఉన్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 15,004 గ్రామ–వార్డు సచివాలయాలు ఉండగా వీటిలో 1,19,803 మంది ఉద్యోగులను నేరుగా నియమించారు. ఇతర విభాగాల వారిని కూడా కలుపుకుంటే 1,27,175 మంది గ్రామ–వార్డు సచివాలయాల్లో ఉద్యోగులుగా ప్రస్తుతం పనిచేస్తున్నారు. వీరిలో గ్రామ సచివాలయాల్లో 95,533 మంది, వార్డు సచివాలయాల్లో 31,592 మంది ఉన్నారు. వీరిలో 18 నుంచి 27 సంవత్సరాల వయసున్న ఉద్యోగులు 50,284 (39.54%) మంది, 28 నుంచి 37 సంవత్సరాల వయసున్న ఉద్యోగులు 54,774 (43.07%) మంది ఉన్నారు. సచివాలయ ఉద్యోగుల్లో పీజీ, పీహెచ్ డీ, ఇంజినీరింగ్, వైద్య విద్య చదివిన వాళ్లు ఉన్నారు. పీజీ, ఆపైన చదివిన ఉద్యోగులు 14 శాతం, వృత్తివిద్యా కోర్సులు చదివిన వాళ్లు 31 శాతం ఉన్నారు. యువత అధికంగా ఉండే ఈ వ్యవస్థను ఏ విధంగా వినియోగించుకోవాలనే అంశంపై సమావేశంలో చర్చించారు. మొదటి సమావేశంలో వ్యవస్థ పనితీరుతో పాటు పలు అంశాలపై చర్చించారు. రానున్న రోజుల్లో మరింత కసరత్తు జరిపి ప్రభుత్వం ఈ విభాగంపై ముందడుగు వేయనుంది.

లోక్ నాయక్ ఫౌండేషన్ ద్వారా నార్ల ఉత్తమ పాత్రికేయ పురస్కారాలు

● విశ్వహిందీ పరిషత్ జాతీయ అధ్యక్షులు, పద్మ భూషణ్, అచార్య యార్లగడ్డ లక్ష్మి ప్రసాద్



విజయవాడ,డిసెంబర్ 2 (వార్తాప్రభ) : దివంగత నార్ల వెంకటేశ్వరరావు పేరిట ఇకపై ప్రతి సంవత్సరం ఉత్తమ పాత్రికేయ అవార్డులను అందించనున్నట్లు పద్మ భూషణ్, విశ్వహిందీ పరిషత్ జాతీయ అధ్యక్షుడు, అచార్య యార్లగడ్డ లక్ష్మి ప్రసాద్ తెలిపారు. లోక్ నాయక్ ఫౌండేషన్ నేతృత్వంలో ప్రతి సంవత్సరం ముగ్గురు జర్నలిస్టులకు ఒక్కొక్కరికీ రూ.50వేల నగదు పురస్కారంతో విజయవాడ వేదికగా నార్ల ఉత్తమ పాత్రికేయ అవార్డులను అందిస్తామన్నారు. గ్రామీణ, పట్టణ, నగర ప్రాంతాల నుండి ఒక్కొక్కరిని ఎంపిక చేస్తామని, ఇందుకోసం లబ్దప్రతిష్టులతో కమిటీని ఏర్పాటు చేసి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. అవార్డుల ప్రధానం ప్రతి సంవత్సరం డిసెంబరు 1 వతేదీన క్రమం తప్పకుండా జరుగుతుందని అచార్య యార్లగడ్డ స్పష్టం చేసారు. లోక్ నాయక్ ఫౌండేషన్ గత 21వ సంవత్సరాలుగా విశాఖ వేదికగా ఉత్తమ సాహితీ వేత్తలకు రూ.2 లక్షల పురస్కారం, ముగ్గురు సామాజిక సేవకులకు జీవన సాఫల్య పురస్కారాలుగా ఒక్కొక్కరికి లక్ష వంతున రూ.3 లక్షలు, మొత్తంగా రూ.5 లక్షల నగదు బహుమతిని అందచేస్తూ వస్తుందన్నారు. తాజాగా పాత్రికేయిలకు కూడా పురస్కారాలు అందించాలని నిర్ణయించామన్నారు. పత్రికా సంపాదకీయలను ఒక ఉద్యమంగా, సామాజిక సంస్కరణలకు స్ఫూర్తిగా ఉపయోగించిన నార్ల, పత్రికా సమాజానికి దిక్సూచి వంటి వారని ఆయన పేరిట అవార్డులు ఇవ్వటం తమ సంస్థకు గౌరవంగా భావిస్తున్నామని లోక్ నాయక్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అచార్య యార్లగడ్డ లక్ష్మి ప్రసాద్ పేర్కొన్నారు.

విద్యుత్ బకాయిలపై తేలని పంచాయితీ

విభజన అంశాలపై ముగిసిన సీఎస్‌ల భేటీ!

అమరావతి, డిసెంబర్ 2 (వార్తాప్రభ) : ఏపీ పునర్‌విభజన అంశాలపై చర్చించేందుకు నిర్వహించిన తెలుగు రాష్ట్రాల సీఎస్‌ల కమిటీ సమావేశం ముగిసింది. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల సీఎస్‌ల నేతృత్వంలో ఉన్నతాధికారుల కమిటీ దాదాపు రెండు గంటల పాటు సమావేశమై మూడు అంశాలపై అంగీకారానికి వచ్చినట్లు సమాచారం. విద్యుత్ బకాయిల అంశంపై పంచాయితీ మాత్రం ఎటూ తేలలేదు. రూ.861 కోట్ల మేర లేబర్ సెస్‌ను ఏపీ – తెలంగాణల మధ్య పంపకానికి అంగీకారం కుదిరింది. పన్నులు పంపకాలపై ఇరు రాష్ట్రాల శాఖల అధికారులు సమావేశమై ఓ నిర్ణయానికి రావాలని అభిప్రాయపడినట్లు సమాచారం. 9, 10 షెడ్యూల్ సంస్థల ఆస్తులు, అప్పులు పంపకాల అంశమూ తేలలేదు. ఉద్యోగుల మార్పిడి పైనా సీఎస్‌ల కమిటీ సమావేశంలో సుదీర్ఘ చర్చ జరిగింది. ఎక్సైజ్ శాఖకు తెలంగాణ చెల్లించిన రూ.81 కోట్ల బకాయిల అంశం పరిష్కారమైంది. అదనంగా ఇచ్చిన రూ.81 కోట్లు తిరిగి చెల్లించినట్లు ఏపీ తెలిపింది. డ్రగ్స్ నివారణపై సంయుక్త కమిటీ వేయాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. ఇందుకోసం పోలీస్, ఎక్సైజ్ శాఖలతో సంయుక్త కమిటీ వేయాలని నిర్ణయానికి వచ్చారు. మరో రెండు అంశాలపైనా సీఎస్‌ల కమిటీ సమావేశంలో ఏకాభిప్రాయం కుదిరినట్లు సమాచారం. విభజన అంశాలపై చర్చించేందుకు మరోసారి భేటీ కావాలని సీఎస్‌లు నిర్ణయించారు.

జగన్ అక్రమాస్తుల కేసు... ఈడీ, సీబీఐకి సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు

అమరావతి,డిసెంబర్ 2 (వార్తాప్రభ) : వైసీపీ అధినేత జగన్ అక్రమాస్తుల కేసులో పూర్తి వివరాలను అందించాలని ఈడీ, సీబీఐలను సుప్రీంకోర్టు ఆదేశించింది. 2 వారాల్లోగా వివరాలను అందించాలని ఆదేశాలు జారీ చేసింది. కింది కోర్టుల్లో ఉన్న డిశ్చార్జి పిటిషన్లు, తెలంగాణ హైకోర్టులో ఉన్న పెండింగ్ అప్లికేషన్ల వివరాలను అందించాలని ఆదేశించింది. ఈడీ, సీబీఐ రెండూ విడివిడిగా చార్ట్ రూపంలో వివరాలను అందించాలని చెప్పింది. జగన్ అక్రమాస్తుల కేసు విచారణ ఆలస్యమవుతోందని ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు గతంలో సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. కేసు విచారణను మరో రాష్ట్రానికి వాయిదా వేయాలని పిటిషన్ లో ఆయన కోరారు. ఈ పిటిషన్ ను ఈరోజు జస్టిస్ ఓకా ధర్మాసనం విచారించింది. రోజువారీ పద్ధతిలో విచారణకు ఇప్పటికే తెలంగాణ హైకోర్టు ఆదేశించిందని సుప్రీంకోర్టు దృష్టికి న్యాయవాదులు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ధర్మాసనం స్పందిస్తూ... ఇన్నేళ్లపాటు విచారణ ఎందుకు ఆలస్యమవుతోందని ప్రశ్నించింది. దీనికి సమాధానంగా... డిశ్చార్జి పిటిషన్లు, వాయిదా పిటిషన్లు, ఉన్నత కోర్టులో విచారణ పెండింగే ఆలస్యానికి కారణమని న్యాయవాదులు తెలిపారు. పెండింగ్ లో ఉన్న కేసుల వివరాలు ఇస్తే... తగిన ఆదేశాలను జారీ చేస్తామని చెప్పిన సుప్రీంకోర్టు తదుపరి విచారణను ఈనెల 13కు వాయిదా వేసింది.

రేషన్ బియ్యం అక్రమ రవాణా ఇకపై వ్యవస్థీకృత నేరం: ఏపీ ప్రభుత్వ నిర్ణయం

● నేడు రాష్ట్ర సచివాలయంలో మంత్రివర్గ ఉపసంఘం సమావేశం ● పోలీస్, రవాణా, సివిల్ సప్లైస్, మారిటైమ్ బోర్డు అధికారులతో సమీక్ష ● రాష్ట్రంలోని పోర్టుల నుంచి బియ్యం అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపాలని నిర్ణయం

అమరావతి,డిసెంబర్ 2 (వార్తాప్రభ) : పేదల కోసం ఉద్దేశించిన బియ్యాన్ని అక్రమంగా రవాణా చేయడాన్ని ఇకపై వ్యవస్థీకృత నేరంగా పరిగణించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్ర సచివాలయంలో పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, వ్యవసాయ శాఖ మంత్రి కె.అచ్చెన్నాయుడు, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తో కూడిన మంత్రివర్గ ఉప సంఘం నేడు సమావేశమైంది. ఈ సమావేశంలో రేషన్ బియ్యం అక్రమ రవాణా, కాకినాడ పోర్టులో వ్యవహారాలపై చర్చించారు. కాకినాడ పోర్టులో భద్రత వ్యవస్థను బలోపేతం చేయాలని, ఇందులో భాగంగా కాకినాడ పోర్టు భద్రత కోసం ఛీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ ను నియమించాలని ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. రేషన్ బియ్యం అక్రమ రవాణాను వ్యవస్థీకృత నేరంగా పరిగణిస్తున్నందున పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కాకినాడ పోర్టు, పరిసర ప్రాంతాల్లో రవాణా కార్యకలాపాలపై నిఘాను కట్టుదిట్టం చేయనున్నారు. కాకినాడ యాంకరేజ్ పోర్టులో బియ్యం ఎగుమతి చేస్తున్న స్టెల్లా నౌకపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. కాకినాడ పోర్టులోని 5 వేర్ హౌసుల్లో సార్టెక్స్ మిషన్లు ఉన్న అంశంపై చర్చించారు. వేర్ హౌసుల్లో యంత్రాలు ఏ విధంగా ఏర్పాటు చేశారని మారిటైమ్ బోర్డు, కాకినాడ పోర్టు అధికారులను మంత్రులు ప్రశ్నించారు. సార్టెక్స్ యంత్రాల ఏర్పాటుపై విచారణ చేపట్టాలని, అందుకు బాధ్యులైనవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ డీజీ, లా అండ్ ఆర్డర్ ఐజీ., సివిల్ సప్లైస్ ఎక్స్ అఫిషియో సెక్రెటరీ, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ ఎండీ., మారిటైమ్ బోర్డు సీఈవో., కస్టమ్స్ అధికారి, కాకినాడ పోర్టు అధికారులు, రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు.

అర్జీల పరిష్కార నాణ్యతలో రాజీపడొద్దు

● సమస్యకు మూలకారణాన్ని గుర్తించి, గడువులోగా పరిష్కరించండి
● శాఖల వారీగా ప్రత్యేక గ్రీవెన్స్ ఆడిట్ అధికారుల నియామకం
● ప్రజాసమస్యల పరిష్కార వ్యవస్థకు 97 అర్జీలు
● జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

విజయవాడ,డిసెంబర్ 2 (వార్తాప్రభ) : ప్రజా సమస్య చిన్నదైనా.. పెద్దదైనా సమాన ప్రాధాన్యమిచ్చి గడువులోగా పరిష్కరించాలని, నాణ్యతలో రాజీపడొద్దని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ.. జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా, డీఆర్వో ఎం.లక్ష్మీ నరసింహం, గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతితో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సుపరిపాలనను ప్రజల చెంతకు చేర్చేందుకు అత్యంత ప్రాధాన్యమిస్తోందని.. ప్రజా సమస్యల పరిష్కారంపై అధికారులు సమష్టిగా దృష్టిపెట్టి నిర్దేశ గడువులోగా పరిష్కరించాలని సూచించారు. అర్జీల పరిష్కార వ్యవస్థ పటిష్ట పర్యవేక్షణకు, అర్జీ స్వీకరించింది మొదలు అర్జీదారుడు సంతృప్తి చెందేలా పరిష్కరించేవరకు ప్రతి దశలోనూ పారదర్శకత, జవాబుదారీతనానికి ప్రాధాన్యమిచ్చేలా, అర్జీ రీఓపెన్ అయిన సందర్భంలో రీవెరిఫికేషన్‌కు శాఖల వారీగా ప్రత్యేక గ్రీవెన్స్ ఆడిట్ అధికారులను నియమించినట్లు వివరించారు.రెవెన్యూబీ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్‌కు సంబంధించిన అర్జీలకు విజయవాడ, నందిగామ, తిరువూరు ఆర్డీవోలకు ఆడిట్ అధికారులుగా బాధ్యతలు అప్పగించినట్లు కలెక్టర్ వెల్లడించారు.

48 రెవెన్యూ అర్జీలు: పీజీఆర్ఎస్ కార్యక్రమానికి మొత్తం 97 అర్జీలు రాగా వీటిలో రెవెన్యూకు సంబంధించి 48 అర్జీలు ఉన్నాయి. పురపాలక, పట్టణాభివృద్ధికి సంబంధించి 12, పోలీస్ 6, పంచాయతీరాజ్‌కు సంబంధించి 4 అర్జీలు రాగా దేవాదాయ, విద్య, మైన్స్ అండ్ జియాలజీ శాఖలకు సంబంధించి మూడు చొప్పున, గృహ నిర్మాణం, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్, కాలేజీ విద్య, ఆర్ అండ్ బీ శాఖలకు సంబంధించి రెండు చొప్పున అర్జీలు వచ్చాయి. సహకార, మైనారిటీ సంక్షేమం, మార్కెటింగ్, ఆరోగ్యం, ఐసీడీఎస్, సర్వే అండ్ సెటిల్‌మెంట్, ఏపీ జెన్‌కో, ఏపీసీపీడీసీఎల్, పరిశ్రమలు, పొల్యూషన్ విభాగాలకు సంబంధించి ఒక్కో అర్జీ వచ్చాయి. వీటిని నిర్దేశ గడువులోగా పరిష్కరించాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

బియ్యం అక్రమ రవాణా, రీసైక్లింగ్ కు పాల్పడే వారిపై పటిష్ట నిఘా

కాకినాడ, డిసెంబర్ 2 (వార్తాప్రభ) : ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేదల ఆహార భద్రత కోసం ప్రభుత్వం పంపిణీ చేస్తున్న బియ్యం అక్రమ రవాణా, రీసైకిలింగ్ కు పాల్పడే వారిపై పటిష్టమైన నిఘా,నిశితమైన తనిఖీలను కొనసాగించాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో రేషన్ బియ్యం అక్రమ తరలింపు,రిసైక్లింగ్ పాల్పడుతున్న వారిపై ఇప్పటి వరకూ నమోదు అయిన కేసులు,వాటి విచారణ, అక్రమాలపై చేపట్టిన చర్యలపై సోమవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. ఎస్పీ విక్రాంత్ పాటిల్, జాయింట్ కలెక్టరు రాహుల్ మీనాలతో కలిసి పౌరసరఫరాలు, పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ..పీడీఎస్ బియ్యం అక్రమ తరలింపు నిరోధానికి నిరంతరం పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసామని,అనుమానిత కార్యకలాపాలపై తనిఖీలు కొనసాగించాలని అధికారులను ఆదేశించారు.జిల్లాలో గతంలో నిర్వహించిన తనిఖీలలో భాగంగా అక్రమ బియ్యం రవాణా, పీడీఎస్ బియ్యం రీసైక్లింగ్ పాల్పడుతున్న వారిపై నమోదు అయిన కేసుల్లో దోషులపై చట్టపరమైన చర్యలు చేపట్టేందుకు త్వరితగతిన మరింత లోతైన విచారణ చేయాలని జిల్లా కలెక్టరు అధికారులను ఆదేశించారు. ఇందుకు పౌర సరఫరాలు, పోలీసు శాఖలో అధికారులు ప్రత్యేక దృష్టి సారించి సమన్వయంతో పని చేయాలన్నారు. సమావేశంలో గత జూన్,జూలై నెలల్లో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కాకినాడ జిల్లా పర్యటనలో భాగంగా నిర్వహించిన తనిఖీల సందర్భంగా నమోదు చేసిన 13 కేసులపై జరిపిన విచారణ, చేపట్టిన చర్యలపై జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్షించారు. సమావేశంలో ట్రైనీ ఐపీఎస్ అధికారిణి ఆర్.సుస్మిత, సీపీవో పీ. త్రినాథ్,ఇన్చార్జి డీఎస్ఓ టి.లక్ష్మీప్రసన్న దేవీ,పౌర సరఫరాల సంస్థ డీఎం ఎం.దేవులా నాయక్, కాకినాడ డీఎస్పీ రఘువీర్ విష్ణు ఇతర పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాను అభివృద్ధి పదంలో నడపటానికి మీడియా సహకారం అవసరం - జిల్లా కలెక్టర్ లక్ష్మీ షా

విజయవాడ సెంట్రల్,డిసెంబర్ 2 (వార్తాప్రభ) : విజయవాడ కలెక్టర్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫిషనల్స్ అసోసియేషన్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు బొడ్డు విజయ్ బాబు నేతృత్వంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీషా ని ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫిషనల్స్ అసోసియేషన్(ఏ.పి.ఏం.పి.ఏ.) నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు .ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ లక్ష్మీషా వాస్తవాలను వెలికి తీసే వార్తలను నిష్పక్షపాతంగా రాయాలని, జిల్లాను అభివృద్ధి లో నడపటానికి మీడియా సహకారం అవసరమని పేర్కొన్నారు. తన దృష్టికి వచ్చిన జర్నలిస్టు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమం లో ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫిషనల్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వీర్ల శ్రీరామ్ యాదవ్, రాష్ట్ర కార్యదర్శి యేమినేని రమణ, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ పసుపులేటి చైతన్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అల్లాడ ఆంజనేయులు, విజయవాడ సిటీ ఉపాధ్యక్షులు కోలా రాజా, మైలవరం నియోజకవర్గం ఏపిఎంపిఎ ప్రధాన కార్యదర్శి రాచబంటి క్రాంతి కుమార్, ఏపిఎంపిఎ సభ్యులు గుంజి నాగరాజు,మల్లాది తిరుపతిరావు, భీమన బోయిన.కొండల రావు తదితరులు పాల్గొన్నారు.

డిసెంబర్ 8న సంఘం శరణం గచ్చామి నాటక ప్రదర్శన

● కరపత్రం ఆవిష్కరించిన మంత్రి సుభాష్

రామచంద్రపురం, డిసెంబర్ 2 (వార్తాప్రభ) : డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురంలో అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో డిసెంబర్ 8 న ప్రదర్శించే 'సంఘం శరణం గచ్చామి' అనే సాంఘిక నాటకం కోసం రూపొందించిన కరపత్రం, గోడ పత్రికను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆవిష్కరించారు. అనంతరం మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ ఈ సాంఘిక నాటకం రామచంద్రపురం జూనియర్ కళాశాల ప్రాంగణంలో డిసెంబర్ 8 న సాయంకాలం 6:00 నుండి రాత్రి 9:00 వరకు ప్రదర్శింపబడుతుందన్నారు.భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల కోసం చేసిన కృషి, ఆశయాలు,పోరాటాలు ప్రజలకు తెలిసేలా 'సంఘం శరణం గచ్చామి' అనే నాటకం ద్వారా కళాకారులు ప్రదర్శిస్తారన్నారు. మానవతావాది డాక్టర్. బి.ఆర్.అంబేద్కర్ జీవిత చరిత్ర అందరూ తెలుసుకోవాలన్నారు. ఈ నాటకాన్ని అన్ని వర్గాల ప్రజలు, యువకులు ప్రతి ఒక్కరూ హాజరై వీక్షించి, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సుభాష్ కోరారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్,దళిత ఐక్య వేదిక నాయకులు, న్యాయవాదులు గాలింటి చిట్టిబాబు,డి. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

బీసీ హాస్టల్లో మెరుగైన వసతులు కల్పించాలి

● పీసీసీ ఓబిసి రాష్ట్ర చైర్మన్ శొంఠి నాగరాజు

పెడన,డిసెంబర్ 2 (వార్తాప్రభ) : రాష్ట్ర వ్యాప్తంగా బీసీ హాస్టల్ ఉన్న విద్యార్థులు సరైన వసతులు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే బీసీ హాస్టల్ లో మెరుగైన వసతులు కల్పించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఓబిసి విభాగం చైర్మన్ శొంఠి నాగరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఈ మేరకు అయన ఉక పత్రికా ప్రకటన విడుదల చేసారు.లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో నాగరాజు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ హాస్టల్ అన్నీ కూడా చాలా అధ్వాన స్థితికి చేరుకున్నాయని, సరైన ఆహారం అందక విద్యార్థులకు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు అందించే ఆహారంలో నాణ్యత లేకపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బందులకు గురి అవుతూ అనారోగ్యం పాలవుతున్నారని, ఆహారం బాగోలేదని హాస్టల్ వార్డెన్లకు చెప్పలేక చేసేదేమీ లేక అదే తింటున్నారని తక్షణమే విద్యార్థుల అందించే ఆహారాన్ని నాణ్యత కూడింది అందించాలని ఆయన కోరారు. బీసీ హాస్టల్ చదివి విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలు పెంచాలని ఎన్నో సంవత్సరాలుగా డిమాండ్ చేస్తున్నామని, తక్షణమే కూటమి ప్రభుత్వం విద్యార్థులకు కాస్మెటిక్ చార్జీలు పెంచాలని నాగరాజు కోరారు. బీసీ హాస్టల్ లో చదివే విద్యార్థుల పట్ల అధికారులు చిన్న చూపు చూస్తే సహించేది లేదని నాగరాజు అన్నారు. పిల్లలను చక్కగా చూసుకుంటారని బీసీ హాస్టల్ లో తల్లిదండ్రులు వారి పిల్లలను చేర్పిస్తుంటే కొంతమంది అధికారులు అలసత్వం కారణంగా బీసీ విద్యార్థులు అనేక రకాల ఇబ్బందులను గురవుతున్నారని, బిసి హాస్టల్ లో చదివించాలంటే విద్యార్థుల తల్లిదండ్రులు చాలా ఆలోచిస్తున్నారని, కాబట్టి బీసీ హాస్టల్ మీద నమ్మకంతో హాస్టల్లో ఉన్న విద్యార్థుల యొక్క బాగోగులను జాగ్రత్తగా చూసుకోవాల్సిన బాధ్యత అక్కడ అక్కడి అధికారులకు ఉంటుందని ఆయన అన్నారు. చలికాలంలో చాలా బీసీ హాస్టల్లో సరైన భవనాలు లేక సరే అని వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇక్కట్లను ఎదుర్కొంటున్నారని, విద్యార్థుల గురించి ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆయన అన్నారు. తక్షణమే రాష్ట్ర వ్యాప్తంగా బీసీ హాస్టల్ లో మెరుగైన వసతులు అందించాలని కోరారు.

రేషన్ డీలర్ నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం..

చల్లపల్లి/అవనిగడ్డ,డిసెంబర్ 2 (వార్తాప్రభ) : చల్లపల్లి మండలం నిమ్మగడ్డ గ్రామం లోని 0632028 నంబర్ గల చౌక ధరల దుకాణానికి డీలర్ నియామకం కొరకు అర్హులైన నిరుద్యోగ అభ్యర్థులు ఈ నెల 14 తేది లోపు ధరఖాస్తు చేసుకోవాలని చల్లపల్లి ఇన్చార్జి తహశీల్దార్ జి .శ్రీలత తెలియ చేశారు. దరఖాస్తు దారులకు ఈ నెల 20వ తేదిన రాత పరీక్ష , 23వ తేదిన మౌఖిక పరీక్ష నిర్వహిస్తారని తెలిపారు . ఈ పరీక్షలు జరుగు స్థలం హాల్ టికెట్ నందు తెలియచేస్తారని చెప్పారు. గంటన్నర పాటు జరిగే ఈ రాత పరీక్ష ను 80 మార్కులకు నిర్వ హిస్తారని ఆమె వివరించారు.

చేతికొచ్చిన వరి పంట పెంగాల్ తుఫానుతో నేలకొరిగింది

రౌతులపూడి,డిసెంబర్ 2 (వార్తాప్రభ) : తుఫాన్ కారణంగా రౌతులపూడి మండలంలో గత మూడు రోజులుగా కురుస్తున్న పెంగాల్ తుఫానుగా మారి వరి పంటలను నాశనం చేసింది. రేపో మాపో కోత కోసే సమయానికి నేలకొరిగిపోయిన వరి పొలాలను చూచి రైతులు బోరున విలపిస్తున్నారు. గత ప్రభుత్వంలో రైతు భరోసా అందేదని ఇప్పటికీ రైతు భరోసా అందలేదని, రైతు భరోసా ఇచ్చేలా ప్రభుత్వం అధికారులు తక్షణం సమగ్ర విచారణ జరిపి రైతు భరోసా ఇవ్వాలని కోరుతున్నారు.ఇప్పటికైనా తుఫాను వలన నష్టపోయిన వరి పంటకు కరువు మండలాలుగా లేదా కరువు గ్రామాలుగా ప్రకటించి వెంటనే పంట నష్టపోయిన రైతులకు బీమా కల్పించి తద్వారా సహాయం చేయాలని రైతుల కోరుకుంటున్నారు.

సౌమ్యను సత్కరించిన మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్

నందిగామ,డిసెంబర్ 2 (వార్తాప్రభ) : సోమవారం స్థానిక శాసనసభ్యురాలి కార్యాలయంలో ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్ గ నియమితులైన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యను రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ వాసం మునియ్య శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా మునిగే మాట్లాడుతూ తంగిరాల సౌమ్య భవిష్యత్తులో మరెన్నో ఉన్నతమైన పదవులను పొందాలని ఆకాంక్షను వెలిబుచ్చారు.

నోటీసులు లేకుండానే ఆక్రమణలను తొలగించడం జరుగుతుంది

● రహదారుల పర్యటనలో పురపాలక సంఘ కమిషనర్

నందిగామ,డిసెంబర్ 2 (వార్తాప్రభ) : 15వ ఆర్థిక సంఘం నిధులతో మున్నేరు నుంచి నందిగామకు సరఫరా చేసే మంచినీటి మెయిన్ పైపు లీకేజీ ను మరమ్మత్తులు గావించి జనవరి నాటికి పట్టణ ప్రజలకు కాంగ్రెస్ పురపాలక సంఘం కమిషనర్ ఈ వీ రమణ రావు తెలిపారు. సోమవారం పట్టణంలోని ప్రధాన రహదారులను కమీషనర్ రమణ రావు పర్యటన పరిశీలించారు. అనంతరం కీసర నుంచి వచ్చే మంచినీటి మెయిన్ పైపు లీకును గుర్తించిన కమిషనర్ వెంటనే మరుద్మత్తులు చేయాలని తమ సిబ్బందిని ఆదేశించారు. ప్రధాన రాజు గారిలో మురుగు కలలోను ఆక్రమించుకుని దుకాణాలు ఏర్పరచుకున్నందున ట్రైనింగ్ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉన్నదన్నారు. ఆ విధంగా ఆక్రమణలో ఉన్న దుకాణాలను ఎలాంటి నోటీసులు లేకుండా తొలగించడం జరుగుతుందని కమిషనర్ తెలిపారు. ఈ పర్యటనలో మున్సిపల్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఇంచార్జ్ శానిటరీ ఇన్స్పెక్టర్,టౌన్ ప్లానింగ్ బిల్డింగ్ ఓవర్సీస్ మరియు వార్డు ఎమినిటీస్ సెక్రెటరీ తదితరులు పాల్గొన్నారు.

నూజివీడు నియోజకవర్గంలో ఈ నెల 3, 4 తేదీల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

నూజివీడు,డిసెంబర్ 2 (వార్తాప్రభ) : నూజివీడు నియోజకవర్గంలో ఈ నెల 3,4 తేదీల్లో ఆయా మండలాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఆయా మండల ఆఫీసు నందు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 7 గంటల నిర్వహించబడుతున్నాయి. నూజివీడు నియోజక వర్గంలో ప్రజలు అనేక దీర్ఘకాలిక సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని గమనించిన రాష్ట్ర గృహనిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారధి అన్ని సమస్యలకు ఒక్కటే పరిష్కార వేదికను ఏర్పాటు చేశారు. ఈ నెల 3 వ తేది మరియు 4 వ తేదీలలో ముసునూరు, చాట్రాయి, ఆగిరపల్లి, నూజివీడు మండల తహసిల్దార్ ఆఫీసు నందు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 7 గంటలకు నిర్వహించబడునని దీన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవలసినదిగా రాష్ట్ర గృహనిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారధి విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గములో పలు గ్రామాల్లో ప్రజలు ల్యాండ్, సివిల్, క్రైమ్, ఉద్యోగ, వివిధ ప్రభుత్వ పథకాల సమస్యలు, రేషన్ కార్డు, పలు వ్యక్తిగత సమస్యలు మంత్రి దృష్టికి రాగా వీటన్నింటికి తక్షణ పరిస్కారం కోసం ఒక్కటే పరిష్కర వేదికను ఏర్పాటు చేయాలనే మంచి ఆలోచనతో మంత్రి వర్యులు ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదికను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ వేదికలో మంత్రివర్యులతో పాటు, తహశీల్దార్, మండల అధికారులు, రెవెన్యూ, విద్యుత్, ఆర్,& బి, హెల్త్, తదితర ప్రభుత్వ అధికారులందరూ హాజరై ప్రజల నుండి అర్జీలు స్వీకరించి తక్షణమే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటారు.

ఆదిత్య డిగ్రీ కళాశాలలో జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవం

కాకినాడ,డిసెంబర్ 2 (వార్తాప్రభ) : ఆదిత్య డిగ్రీ కళాశాల(స్వయం ప్రతిపత్తి) జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవం నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు. ఆదిత్య డిగ్రీ కళాశాలలో కాలుష్య నియంత్రణ దినోత్సవం జరిగింది. 1984లో భోపాల్ విషాదంలో మరణించిన వేలాది మంది వ్యక్తుల జ్ఞాపకంగా ఈ కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా డైరెక్టర్ డాక్టర్ నాయుడు ఆదేశాల మేరకు కళాశాల సమీపంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సి.సత్యనారాయణ మాట్లాడుతూ కాలుష్యాన్ని తగ్గించే బాధ్యత ప్రతి ఒక్కరూ పైన ఉందని, లక్షల టన్నుల ప్లాస్టిక్ వాడుతున్నారని, కుప్పలుతెప్పలుగా పడి ఉన్న ప్లాస్టిక్ వలన అనేక అనర్థాలు ఉన్నాయని అన్నారు. భూమిలో కరగడానికి వందల ఏళ్ళు పట్టే ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని అన్నారు. ఇన్చార్జి మూర్తి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.కవర్లు వాడకం తగ్గించి గుడ్డ లేదా జనపనార సంచులు వాడాలని అన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ ఎస్ ఎస్. విభాగాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి , డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు టి తేజేశ్వరరావు ,గౌరీ ప్రియ, ఎన్ ఎస్ ఎస్.వాలంటీర్లు పాల్గొన్నారు.

శానిటేషన్ వర్కర్ల జీతాలను వెంటనే చెల్లించండి

నందిగామ,డిసెంబర్ 2 (వార్తాప్రభ) : మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న శానిటేషన్ వర్కర్స్ పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని, అదేవిధంగా అక్రమ తొలగింపులను ఆపాలని కోరుతూ నందిగామ రెవిన్యూ డివిజన్ అధికారి కే బాలకృష్ణకు సిఐటియు నాయకులు సోమవారం అర్జీ అందజేశారు.ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి కే గోపాల్ మాట్లాడుతూ గత ఐదు నెలల నుంచి పెండింగ్లో ఉన్న శానిటేషన్ వర్కర్ల జీతాలను వెంటనే ఇప్పించవలసిందిగా డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కమిటీ సభ్యులు కర్రి వెంకటేశ్వరరావు, శానిటేషన్ వర్కర్స్ బెల్లంకొండ లక్ష్మి, వరలక్ష్మి, సుశీల,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బాలికలకు అవగాహన కార్యక్రమం

నూజివీడు,డిసెంబర్ 2 (వార్తాప్రభ) : నూజివీడు ఎస్ ఆర్ ఆర్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో బాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్రాంత ప్రొఫెసర్, కెరీర్ గైడెన్స్ మరియు ఐఏఎస్ గ్రూప్ వన్ శిక్షకులు డాక్టర్ శ్యామ్ విద్యార్థులకు పదవ తరగతి అనంతరం వారి పయనం ఎటు అన్న అంశంపై మాట్లాడారు. పదవ తరగతి అనంతరం ఉన్నత చదువులకు వెళ్లే విద్యార్థులు ఎంచుకోవలసిన కోర్సులు, స్కిల్ డెవలప్మెంట్ కోర్సులు అయిన పాలిటెక్నిక్, ఐటిఐ లతో పాటు ఉద్యోగాలు పొందడం కోసం అవసరమైన డిపార్ట్మెంట్ కోర్సులు ఏ విధంగా ఎంచుకోవాలి?... ఆ తర్వాత ఉత్తీర్ణులు కావడానికి ఏ విధంగా చదవాలి అన్న అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి కుటుంబాల నుండి వచ్చిన విద్యార్థులు కష్టపడి ఉద్యోగాలను సాధించడం కోసం ఏ విధమైన కోర్సులు ఎంచుకోవాలో వివరించారు. డాక్టర్ శ్యామ్ ఉన్నత విద్యను అభ్యసించి, ఇంగ్లాండులోని లీడ్స్ మరియు బ్రాడ్ ఫర్డ్, ఇక్ఫాయ్ యూనివర్సిటీల్లో ప్రొఫెసర్ గా పని చేయడంతో పాటు సివిల్ సర్వీసెస్ లో ఐఏఎస్ లకు ఉత్తమ శిక్షకుడిగా తన విధులను నిర్వర్తిస్తున్నారు. స్వదేశంలో సేవా కార్యక్రమాలు చేసేందుకు ముందుకు వచ్చి మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా అనేక సామాజిక సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ నేపథ్యంలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు కె అనంతలక్ష్మి, కోశాధికారి ఎస్ వి రామ్, డైరెక్టర్లు కే తిరుపతిరావు, డి యల్ రామలింగేశ్వర రావు తదితరులతో కలిసి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. విద్యార్థులు పాఠశాల స్థాయి నుండే తమ లక్ష్యాలను నిర్దేశించుకుని, క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవడంతో పాటు జీవితంలో స్థిరపడటానికి వ్యక్తిగత నైపుణ్యాలను పెంచుకోవాలని డాక్టర్ శ్యామ్ సందేశం ఇచ్చారు. అనంతరం విద్యార్థులను తాను ఇచ్చిన సందేశంపై పలు ప్రశ్నలు అడిగి సరైన జవాబులు చెప్పిన విద్యార్థులకు బహుమతులు అందించారు.

యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు కు సత్కారం

శ్రీశైలం,డిసెంబర్ 2 (వార్తాప్రభ) : టి. డి .పి.నాయకులు తూటిచర్ల వెంకటేశ్వర్లు యాదవ్ ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమించినటువంటి సందర్భంలో రాష్ట్ర బీసీ నేత పి ఎల్ పి యాదవ్ ఆధ్వర్యంలో యాదవ సత్రంలో ఘన సన్మానాన్ని నిర్వహించారు. ఎన్నో దశాబ్దాలుగా తూటిచర్ల వెంకటేశ్వర్లు యాదవ్ శ్రీశైలం యాదవ అన్నదాన సత్రంలో ప్రధాన పాత్ర పోషిస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారనీ పి ఎల్ పి పేర్కొన్నారు.కర్నూలు జిల్లాలో.. అదేవిధంగా రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో యాదవ సామాజిక వర్గం యొక్క ఆదరాభిమానాలు చురగొన్నటువంటి వెంకటేశ్వర్లు యాదవ్ నీ గుర్తించి ఈ పదవిని వారికి ఇచ్చినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో ఇంకా ఉన్నతమైనటువంటి స్థానం చేరుకోవాలని వెంకటేశ్వర్లు యాదవ్ ని అభినందించడం జరిగింది. యాదవ బీసీ సామాజిక వర్గాలతో పాటు అందరి ఆదరాభిమానాలు తో, ఉమ్మడి కర్నూలు జిల్లాలో తెలుగుదేశం పార్టీలో క్రియాశీలకమైన నాయకుడిగా ఎదిగిన పట్టుదల కలిగిన వ్యక్తి వెంకటేశ్వర్లు యాదవ్ అని రాష్ట్ర యాదవ నాయకులు పి ఎల్ పి యాదవ కొనియాడారు. శ్రీశైల మహా క్షేత్రానికి విచ్చేసి స్వామి దర్శనం చేసుకున్న అనంతరం సత్రానికి విచ్చేసిన వెంకటేశ్వర్లు యాదవ్ ని పి ఎల్ పి యాదవ్ తరపున ఘనంగా సన్మానించిన వారిలో కాంట్రాక్టర్ బాబు యాదవ్, సత్రం మేనేజర్ రాగల శివయ్య యాదవ్, లోకేష్ యాదవ్, వెంకటేష్ యాదవ్, శ్రీనివాసులు యాదవ్ తదితరులు ఉన్నారు... సన్మానం గ్రహించిన అనంతరం వెంకటేశ్వర్లు యాదవ్ మాట్లాడుతూ తనకు జరిగిన ఈ సన్మానం పట్ల ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ఇప్పటివరకు సత్ర అభివృద్ధి కోసం పాటుపడుతున్న వారందరినీ పేరుపేరునా గుర్తు చేసుకుంటూ భవిష్యత్తులో సంఘ నిర్మాణంలో పూర్తిస్థాయిలో తాను సహకారం అందిస్తానని తెలియజేశారు..ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి సత్రం యొక్క స్థాయిని విస్తరించేందుకు పెద్దలలో కలిసి సంప్రదింపులు జరిపి ముందుకు వెళ్తానని తెలియజేశారు.

శ్రీ పైడమ్మ అమ్మవారి జాతర మహోత్సవాల వేలం పాటలు నిర్వహణ

పెడన,డిసెంబర్ 2 (వార్తాప్రభ) : శ్రీ పైడమ్మ అమ్మవారి జాతర మహోత్సవాల సందర్భంగావేలం పాటల నిర్వహణ జరిగింది. ఈనెల 14వ నుంచి 24 వ తేదీ వరకు 11 రోజులు పాటు ఈ ఉత్సవాలు జరగనున్నాయి. సోమవారం సాయంత్రం పట్టణంలోని అమ్మవారి దేవాలయ ఆవరణలో వేలంపాటలను కార్యవర్గణాధికారి తిక్కిశెట్టి వెంకట మోహనరావు వ్యవస్థాపక ధర్మకర్త తోట రామారావు లు నిర్వహించారు. మొత్తం ఐదు హక్కులకు సంబంధించి ఈ పాటలు నిర్వహించారు. ఇందులో ప్రధానమైనది కాళీ స్థలం హక్కు.దీనికి కారణం 17 లక్షల ఇరవై వేల రూపాయలు ఆదాయం లభించింది. పట్టణానికి చెందిన వెనికట్ల వరప్రసాద్ ఈ హక్కును పాడుకున్నారు. అలాగే సిడిబండ్లకు 72 వేలు లడ్డు ప్రసాదం కు 54 వేల రూపాయల ఆదాయం లభించింది. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి మాట్లాడుతూ భక్తులనుంచి అధిక ధరలను వసూలు చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. లడ్డు ప్రసాదం కవర్ల మీద అమ్మవారి ఫోటో ముద్రించకూడదు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కూడా పాల్గొన్నారు

జుజ్జూరు రోడ్డుకి మహర్దశ

● నూతన రోడ్డు నిర్మాణానికి సన్నాహాలు ● 65 లక్షల ప్రభుత్వ నిధులు మంజూరు. ● ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

కంచికచర్ల,డిసెంబర్ 2 (వార్తాప్రభ) : గుంతలు లేని రోడ్ల నిర్మాణం చేపట్టడమే ఎన్డీఏ కూటమి లక్ష్యం అని నందిగామ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య తెలిపారు. జుజ్జూరు రోడ్డును సోమ వారం ఎండి కూటమి నాయకులతో కలిసి ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ జుజ్జురు రోడ్డు నూతననిర్మాణానికి ప్రభుత్వ నిధులు 65 లక్ష రూపాయలు మంజూరైనట్లు నందిగామ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య తెలియజేశారు. గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వ హయాంలో రోడ్లు తీవ్రనిర్లక్ష్యానికి గురయినయి అన్నారు. రాష్ట్రంలో రోడ్ల నిర్మాణాంచేపట్టవలసిన ప్రభుత్వ రోడ్ల నిర్మాణాలకు కేటాయించిననిధులను వైయస్సార్సీపి ప్రభుత్వం నిధులను వేరే దారి మన్నించడం జరిగిందని సౌమ్య ఆరోపించారు. నేడు రాష్ట్రంలో ఎన్డీఏ కూటమినేతలైన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వీరి హయాంలో రాష్ట్రంలో ఉన్న రోడ్లన్నీ కొత్త శోభను సంతరించుకుంటున్నట్లు ప్రభుత్వ విప్ తెలియజేశారు. ఇప్పటివరకు ప్రజలు ఈ రోడ్లపై నడవాలంటే ప్రజలు పలు రకాలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చిందన్నారు. ఈ కొత్త రోడ్ల నిర్మాణంతో పరిష్కార దశకు చేరుకుంటామన్నారు. ఈ రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వనిధులు కేటాయించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, పంచాయతీ రాజ్ అండ్ ఆర్ అండ్ బి, మంత్రికి సౌమ్య కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు టౌన్ పార్టీ అధ్యక్షులు వేమా వెంకట్రావు తాడపనేని లక్ష్మణరావు గుర్రం రామకృష్ణ నన్నపనేని నరసింహారావు మండల టిడిపి పార్టీ ఉపాధ్యక్షులు వార్డు మెంబర్ గుత్త ఓంకార్ వేమ కిషోర్ దాసరి రాము ఫణికోపూరు నంబూరు దుర్గారావుతోట మల్లి వాసు బర్రె శంకర్రావుబర్రె ఐటిడిపి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిప్రదీప్ షేక్ మస్తాన్ దివ్యల కోటి వల్లెపు శ్రీనివాసరావు, రమేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

క్లాప్ కొట్టి ఆశీస్సులు అందించిన తిరువూరు ఎమ్మెల్యే కొలికిపూడి

విస్సన్నపేట,డిసెంబర్ 2 (వార్తాప్రభ) : దేశభక్తిని పెంపొందించే వందేమాతరం మిని మూవీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొని క్లాప్ కొట్టి తమ ఆశీస్సులు అందించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి యువత అన్ని రంగాలలో అత్యున్నత స్థాయికి ఎదగాలని కోరుకుంటున్నాను అని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఈ మినీ మూవీ కి దర్శకత్వం వహిస్తున్న బివి రత్నం మాట్లాడుతూ కథ సినీ ప్లే దర్శకత్వం అన్ని శాఖలు తన ప్రత్యక్ష పర్యవేక్షణలో జరుగుతాయని చెప్పారు. ఆర్ బి ఎస్ జాతీయ అధ్యక్షులు గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు తెలుగు యువత ఆర్గనైజేషన్ కార్యదర్శి తుమ్మలపల్లి అనిల్ తెలుగు యువత మండల ప్రధాన కార్యదర్శి మురుగుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ రిపోర్టర్ వడ్డి త్రివేణి జన్మదిన వేడుకలు

హనుమాన్ జంక్షన్,డిసెంబర్ 2 (వార్తాప్రభ) : బోయపాటిప్రసాద్ కాంప్లెక్స్ దగ్గర తెలుగు దేశం పార్టీ నాయకులు చింతల వెంకట శివ అప్పారావు,దన్నె దుర్గారావు ఆధ్వర్యంలో సీనియర్ రిపోర్టర్ వడ్డి త్రివేణి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు..కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియపర్చారు. ఈ సందర్భంగా చెన్నుబోయిన శివయ్య,వేగిరడ్డి బాలాజీ, బోయపాటి ప్రసాద్, టిడిపి వాణిజ్య విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు వేగిరెడ్డి పాపారావు, గణపతి ,వేగిరెడ్డి హరిచక్రవర్తి,యజ్ఞవరపు సీతారామయ్య, ఎనికేపల్లి రాఘవేంద్ర రావు,గుళ్ళపల్లి రాధాకృష్ణ తదితరులు పాల్గొని మాట్లాడుతూ చిన్న తనం నుండి కష్టం ను నమ్ముకున్న వ్యక్తి,జీవిత భీమా సంస్థ ఏజెంట్ గా నీతి నిజాయితీ, నమ్మకంతో కస్టమర్లకు అందుబాటులో ఉండి క్రుషి సల్పి బిడ్డల భవిష్యత్తు కు బంగారు బాటవేసారనికొ నియాడారు.ఇప్పటి నుండి సేవా దృక్పథం అలవర్చుకొని సమాజసేవ చేయాలని ఆశించుస్తున్నామని అన్నారు.

నూజివీడు పట్టణంలో రహదారులు ఆక్రమణతో ఇబ్బందులు పడుతున్న వాహనదారులు

నూజివీడు,డిసెంబర్ 2 (వార్తాప్రభ) : నూజివీడు పట్టణంలో రహదారులు ఆక్రమణతో ఇబ్బందులు పడుతున్న వాహనదారులు, ప్రజలకు మరో కష్టం వచ్చి పడింది. పట్టణంలోని పలుచోట్ల భవన నిర్మాణాలు చేస్తున్న యజమానులు, వాటి నిర్మాణాలకు సంబంధించిన మెటీరియల్ ను రహదారి పైనే నిల్వ ఉంచడంతో వాహనదారులు, పాదచారులు ఇబ్బందులకు గురవుతున్నారు. నూజివీడు పట్టణంలోని బస్టాండ్ ఎదురుగా నెహ్రూపేట వెళ్లే దారిలో ఒక భవన నిర్మాణం చేపట్టిన యజమాని రహదారి పైన ఇసుకను ఉంచడంతో రాత్రి సమయంలో వాహనదారులు రోడ్డుపై వాహనాలు జారి పడటంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. పలువురు వాహనదారులు కిందపడి దెబ్బలు తగిలినట్లు ఆరోపిస్తున్నారు. భవనాలను నిర్మిస్తున్న యజమానులు భావన నిర్మాణానికి వినియోగించే మెటీరియల్ ను ఖాళీ ప్రదేశాల్లో నిల్వ ఉంచుకోవాలి. కానీ దీనికి విరుద్ధంగా నూజివీడు పట్టణంలో జరుగుతోంది. పట్టణంలోని ప

తప్పుడు ధృవపత్రాలతో దరఖాస్తు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

■ తిరస్కరించి చేతులుదులుపు కోవడం సరైంది కాదు

■ బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్

భద్రాద్రికొత్తగూడెం, డిసెంబర్ 2 (వార్తా ప్రభ ప్రతినిధి) కొత్తగూడెం: జీవో నెంబర్ -76 ద్వారా తప్పుడు ధృవపత్రాలతో ఇంటి పట్టాలకు దరఖాస్తులు చేసుకున్న వారి దరఖాస్తులు రద్దు చేసి చేతులు దులుపు కోవడం సరైంది కాదని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు.సోమవారం పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఇల్లు ఉండి యాజమాన్య హక్కు లేని వారి కోసం ప్రవేశ పెట్టిన జీవో నెంబర్ -76 ద్వారా అక్రమ పద్ధతిలో రైతు బజార్ స్థలాన్ని దోపిడీకి ప్రయత్నించిన వారిపై చర్యలు తీసుకోవాలని పలుమార్లు రెవిన్యూ అధికారులు,జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసిన స్పందించకపోవడంతో గత నెల 23వ తేదీన హైదరాబాద్ లోని జ్యోతిబా ఫూలే ప్రజాభవన్ లో ప్రజావాణిలో ఫిర్యాదు చేయడంతో అక్కడి నుండి కలెక్టర్ కు కలెక్టర్ నుండి తహసీల్దార్ కు సిఫారసు చేయగా 30వ తేదిన అట్టి దరఖాస్తులు తిరస్కరించడం జరిగిందని తెలిపారని ఇది సరైన పద్ధతి కాదన్నారు.కొత్తగూడెం నడిబొడ్డున సుమారు 10 కోట్ల రూపాయల విలువైన రైతు బజార్ స్థలాన్ని కౌన్సిలర్ షాహెర ఆమె భర్త,యూసుఫ్ మాజీ కౌన్సిలర్ భాస్కర్,పార్వతి పేర్ల మీద అదేవిదంగా గాజులరాజం బస్తీలో సుమారు 2కోట్ల రూపాయల విలువైన భూమిని కౌన్సిలర్ రావి మమత ఆమె భర్త రాంబాబు పేర్లతో దొంగ డాక్యుమెంట్లు సృష్టించి,ఇళ్ళు లేని ప్రాంతంలో ఇల్లులు వున్నట్టు తప్పుడు దృవపత్రాలు సృష్టించి,ఆస్థలాలను వేరే వారి వద్ద కొనుగోలు చేసినట్టు నఖిలి పత్రాలు సృష్టించరాని ఇంత తతంగం నడిపినా వారిపై,వారికి సహకరించిన వారిపై రెవిన్యూ అధికారులు పోలీస్ వారికి ఫిర్యాదు చేసి క్రిమినల్ కేసులు నమోదు చేయించాలని డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జునరావు,సాయి,మాలోతు వీరు నాయక్, వంగా రవిశంకర్,ఈసం మురళి తదితరులు పాల్గొన్నారు

కాంగ్రెస్ పాలనలో రైతన్నకు పండుగ

■ కాంగ్రెస్ వచ్చాక రుణమాఫీ, వరికి బోనస్ ■ టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు ■ సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

భద్రాద్రి కొత్తగూడెం డిసెంబర్ 2 (వార్తా ప్రభ ప్రతినిధి) సుజాతనగర్, బీఆర్ఎస్ హయాంలో రాష్ట్రం అప్పుల కుప్పగా మారడమే కాక, ప్రజా సంక్షేమం మసకబారి, రైతులకు అప్పులు.. ఆత్మహత్యలే మిగిలాయని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక పరిస్థితి మారిందని రుణమాఫీ, రైతు భరోసా, రైతు బోనస్ కార్యక్రమాల ద్వారా రైతులకు నిజమైన పండుగ తెచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు అన్నారు. సుజాతనగర్ మండలంలో సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంత్ రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దేవిప్రసన్న, కాంగ్రెస్ నాయకులు కోనేరు చిన్నితో కలిసి ప్రారంభించిన అనంతరం సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ధాన్యం పండించిన రైతులకు మద్దతు ధర కల్పించేందుకు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. ఏ గ్రేడ్ ధ్యానానికి రూ. 2060, బీ గ్రేడ్ రూ. 2040 చొప్పున మద్దతు ధర అందిస్తుందన్నారు. రైతుల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని, దళారులకు రైతులు ధాన్యం విక్రయించవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఏకకాలంలో రుణమాఫీ, వరి ధాన్యానికి రూ. 500 బోనస్ వంటి కార్యక్రమాల ద్వారా రైతులను ఆదుకున్నారని గుర్తు చేశారు. రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకునేలా 25 రోజుల్లో 21,000 కోట్ల రూపాయలు రైతుల పక్షపాతి అని సీఎం రేవంత్ రెడ్డి మరోసారి నిరూపించుకున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో , ఏఓ నర్మద, కాంగ్రెస్ నాయకులు చింతలపూడి రాజశేఖర్, బాగం మోహన్ రావు, విజయకూమారి, పైడా ప్రసాద్, మడిపల్లి శ్రీనివాస్, నాగార్జున ఏఈఓ శరత్ రైతులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి నిరు పేదలకు గొప్పవరం

నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి

నిజాంపేట్ డిసెంబర్ 2 (వార్తా ప్రభ): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహా నిధి ద్వారా మంజూరైన బాధితులకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 60,000/- ల సీఎం సహాయనిధి నుండి (సీఎంఆర్ఎఫ్) ని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి మంజూరు చేయించారు. 126,132 డివిజన్ల కు చెందిన దేవర నర్సింహా, కానరామ్ లకు రూ 60,000/- సీఎంఆర్ఎఫ్ -మంజూరి పత్రాలను (చెక్కులు) అందజేశారు. అనంతరం కొలన్ హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ అర్హులైన వారందరూ ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలని,పేద ప్రజల సంక్షేమం ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో దులపల్లి పిఏసిఎస్ చైర్మన్ గరిష్యే రాజు , డీసీసీ ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్, జేమ్స్ , కొంపల్లి మున్సిపాలిటీ పిఏసిఎస్ చైర్మన్ రాజు, మాజీ కార్పొరేటర్ పాల కృష్ణ, డివిజన్ అధ్యక్షులు బేకు శ్రీనివాస్, పండరి రావు, బైరి ప్రశాంత్ గౌడ్ , గణేష్ , సోమన్నగారి శ్రీధర్ రెడ్డి, ఎండి. లాయక్ , బుయ్యని శివ, సంతోష్ ముదిరాజ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాగి రెడ్డి, బాల్ రెడ్డి, శ్రీనివాస్ గుప్తా, నరేందర్ రెడ్డి, పుల్లెం రాజు, అజయ్, రజాక్, బాలాజీ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వన సమారాధన

■ కాపు సంఘానికి ఐదు లక్షల విరాళంగా ప్రకటించిన బెల్లంకొండ వెంకటేశ్వర్లు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 2 (వార్తా ప్రభ ప్రతినిధి) సుజాతనగర్, మండలంలోకాపు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం కార్తిక వన సమారాధన కార్యక్రమాన్ని ముందుగా వనదేవతలకు పూజా కార్యక్రమం నిర్వహించారు వివిఆర్ మామిడి తోటలో సుజాతనగర్ కాపు అధ్యక్షులు పెద్దమల్ల నరేందర్ (నరి) ఉపాధ్యక్షులు బొడ్డు, కేశవరావు ప్రధాన కార్యదర్శి చింతలపూడి, సాయికుమార్ మున్నూరు కాపు గ్రామ పెద్దలు చింతలపూడి, రాజశేఖర్ కోరుబైన, నాగేశ్వరరావు కొప్పుల, నరసింహారావు గడ్డం, రాజశేఖర్ బొడ్డు, బుజ్జి సాదుల, నరసింహారావు కొండపల్లి, కనక మౌలాలి పూరేటి, కోటి బైరు, సాంబయ్య లోచిట్టి, నాగార్జున ముక్కెర, మురళి ఆవుల, సత్యం బైరు, వేణు గాయత్రి, వాసు మామిడాల, సాంబ గడ్డం, రామారావు గడ్డం, రాజేందర్ అలవాల, కార్తీక్ గాజుల, కృష్ణ ఏనుగంటి, నరసింహారావు గరుగుల, కిషోర్ కాపు సోదరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న మాజీ మంత్రివర్యులు వనమా

వెంకటేశ్వరరావు మాజీ హెల్త్ డైరెక్టర్ గడల, శ్రీనివాసరావు రాష్ట్ర నాయకులు వనమా, రాఘవేంద్రరావు కాంగ్రెస్ నాయకులు ఎడవల్లి, కృష్ణ కొత్వాల, శీను రంగా, కిరణ్ సిపిఐ జిల్లా నాయకులు దుర్గారాశి, వెంకన్న చైర్ పర్సన్ కాపు, సీతామహాలక్ష్మి కాపు, కృష్ణ, ఆళ్ల, మురళి బీమా, శ్రీధర్ కాపు సంఘం నాయకులు గురజాల, సీతయ్య కొండపల్లి, జనార్ధన్ భాగం, శేషభూషణం కొండపల్లి, నాగేశ్వరరావు బెల్లంకొండ, వెంకటేశ్వర్లు ఎడవెల్లి, సుశీలను సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు గ్రామ పెద్దలు అందరూ మాట్లాడుతూ కాపులు ఐక్యంగా ఉండి ప్రతి సమస్యపై సంఘటితంగా పోరాడినవసరం ఎంతైనా ఉందని అన్నారు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన కాంగ్రెస్ ప్రభుత్వం మున్నూరు కాపులకు మంత్రి పదవి ఇవ్వకపోవడం అన్యాయం అన్నారు ఈ సందర్భంగా వన భోజనాలు అనంతరం మహిళా మణులు ఆటపాటలతో కార్యక్రమాన్ని ముగించారు

"రైతులకు ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ దే"

"రైతు పండుగ కార్యక్రమంలో పాల్గొన్న" ఎమ్మెల్యే మందుల సామేలు

అడ్డగూడూర్: నవంబర్ 30 (వార్త ప్రభ) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పరిపాలన విజయోత్సవంలో భాగంగా మహబూబ్ నగర్ జిల్లా ఆస్తిమాపూర్లో నిర్వహించిన రైతు పండుగ రైతు బహిరంగ సభ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన సందేశాన్ని రైతు పండుగ ముగింపు వేడుకలలో రైతులకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సర కాలంలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన

సందేశాన్ని రైతులతోని పాలుపంచుకుంటున్న సందర్భంలో అడ్డగూడూరు మండల కేంద్రంలో రైతు వేదికలో జరిగిన వీడియో కాన్ఫరెన్స్ కాల్ లో పాల్గొన్న తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మందుల సామేలు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కాలంలో వ్యవసాయ రంగానికి అధిక మొత్తంలో నిధులు కేటాయించిందన్నారు. రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ అన్నారు. బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో చేయలేని పని కాంగ్రెస్ 10 నెలల్లో చేసి చూపెట్టిందన్నారు. తను ఎమ్మెల్యే కాకపోతే ఈ ప్రాంతంలో పిడికెడు ఉసుక కూడా ఉండకుండా తరలించేవారన్నారు. తుంగతుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే నా లక్ష్యం అన్నారు. బునాది గాని కాల్వ 267 కోట్లతో టెండర్ పూర్తి అయింది అన్నారు త్వరలోనే పనులు ప్రారంభం అవుతాయన్నారు. తిరుమలగిరిలో ఇంటిగ్రేటెడ్ స్కూల్, మోత్కూర్ లో డిగ్రీ కాలేజ్ మంజూరు చేయడం జరిగిందన్నారు.గుర్రజాల నుంచి చౌళ్ల రామరం వరకు 25 కోట్లతో రోడ్డు పనులు జరుగుతున్నాయన్నారు. అడ్డగూడూరు మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఏడి పద్మావతి, ఏవో పాండురంగ చారి,ఏ ఈ ఓ లు దయాకర్, నవనీత,అక్షర ఏపీవో వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు లింగాల నర్సిరెడ్డి, ఇటికాల చిరంజీవి, వల్లంపట్ల రవీందర్, బొమ్మగాని లక్ష్మయ్య, నిమ్మనగోటి జోజి,బాలెంల సాగర్, పాశం సత్యనారాయణ,చిత్తలూరు సోమన్న, బాలెంల సైదులు, చుక్క యాదగిరి, బాలెంల సురేష్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో కానరాని కంటి ఆపరేషన్లు!!

◆ పరీక్షలు చేసి చేతులు దులుపుకుంటున్న డాక్టర్లు ◆ ల్యాబ్ అందుబాటులోకి తీసుకురావాలని పెరుగుతున్న డిమాండ్

పెద్దపల్లి/ గోదావరిఖని: డిసెంబర్ 2 (వార్తాప్రభ ప్రతినిధి) గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో కానరాని కంటి ఆపరేషన్లు అంటూ, తీవ్ర నిరాశ, నిస్పృహతో స్వచ్ఛంద సంస్థలు, ఇతర ప్రైవేట్ ఆసుపత్రి బృందాలు పెడుతున్న కంటి వైద్య శిబిరాలకు బస్సులలో తరలి వెళ్తున్నారు కంటి జబ్బులతో బాధపడుతున్న పేదలు. సింగరేణి సంస్థ 500 కోట్ల రూపాయల నిధులతో సింగరేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎస్.ఐ.ఎమ్.ఎస్.) కళాశాల ఏర్పాటు చేసి, గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రిలో సౌకర్యాలను పెంచే ప్రణాళికకు రెండేళ్ల క్రితం శ్రీకారం చుట్టారు. అయితే కంటి జబ్బులతో బాధపడుతూ ఆసుపత్రికి వెళ్ళే నిరుపేదలకు నిరాశ కలుగుతున్నది. కంటి పరీక్షలు చేసి, చీటీలు రాసి ఇచ్చి చేతులు దులుపుకుంటున్నరు డాక్టర్లు. అయినా డాక్టర్లు ఏమి చేస్తారు ప్రభుత్వ యంత్రాంగం పకడ్బందీ చర్యలు తీసుకొని వీలైనంత త్వరగా కంటి శస్త్ర చికిత్సలను చేసే ల్యాబ్ అందుబాటులోకి తీసుకురావాలని రోజురోజుకు డిమాండ్ పెరుగుతున్నది. చూద్దాం ఇంకా ఎన్ని రోజుల్లో ల్యాబ్ ఏర్పాటు చేసి నిరుపేదల కళ్ళకు ఆపరేషన్లు చేస్తారో.

సీఎం పర్యటన... సీపీ సమావేశం!!

◆ పర్యటన సక్సెస్ కోసం పోలీస్ హై ఎండ్ బందోబస్త్ ◆ ఎలాంటి అవాంతరాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలి ◆ మానిటరింగ్ చేస్తూ సమన్వయంతో ముందుకు సాగాలి

◆ రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎం.శ్రీనివాస్

పెద్దపల్లి/ గోదావరిఖని: డిసెంబర్ 2 (వార్తాప్రభ ప్రతినిధి) డిసెంబర్ 4వ తేదీ బుధవారం జిల్లా కేంద్రంలో జరిగే సీఎం పర్యటన నేపథ్యంలో, కార్యక్రమం సజావుగా సాగడం కోసం రామగుండం సీపీ ఎం.శ్రీనివాస్ సోమవారం కమిషనరేట్ కార్యాలయంలో పోలీసు ఉన్నత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి సీపీ పలు సూచనలను చేశారు. పర్యటన సక్సెస్ కోసం పోలీస్ హై ఎండ్ బందోబస్త్ చేపట్టాలన్నారు. ఎలాంటి అవాంతరాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలి అని సూచించారు. మానిటరింగ్ చేస్తూ సమన్వయంతో ముందుకు సాగాలి అని తెలిపారు. ట్రాఫిక్ మార్గదర్శకాలు, పార్కింగ్ స్థలం, అంబులెన్స్, ఫైర్ సర్వీస్ పైన ప్రత్యేక ఆలోచనలతో ముందుకెళ్లాలన్నారు. అలసత్వం ప్రదర్శించే అధికారులపై సీరియస్ యాక్షన్ తీసుకుంటామని హెచ్చరించారు. సమీక్ష సమావేశంలో పెద్దపల్లి డిసిపి చేతన, మంచిర్యాల డిసిపి భాస్కర్, అడిషనల్ డిసిపి, పలువురు ఏసీపీలు, సిఐలు, ఎస్సైలు, ఎస్.హెచ్.ఓ.లు పాల్గొన్నారు.

వార్తా ప్రభ

హైదరాబాద్

అభివృద్ధికై ఎమ్మెల్యే చేస్తున్న కృషికి అందరి ఆశీస్సులు తోడవ్వాలి!!

లక్ష్మీ గణపతి హోమం... సకల వరాలు సిద్ధింపు భాగ్యం

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు మనాలి రాజ్ ఠాకూర్

పెద్దవల్లి/ గోదావరిఖని: డిసెంబర్ 2 (వార్తాప్రభ ప్రతినిధి) రామగుండం నియోజకవర్గ అభివృద్ధికై ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ చేస్తున్న కృషికి అందరి ఆశీస్సులు తోడవ్వాలి అని భగవంతున్ని వేడుకున్నట్లు తెలిపారు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు మనాలి రాజ్ ఠాకూర్. ఈ మేరకు సోమవారం రామ్ మందిర్ ఏరియాలోని శివాలయంలో నిర్వహించిన లక్ష్మీ గణపతి హోమం పూజలో మనాలి పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..... లక్ష్మీ గణపతి హోమం... సకల వరాలు సిద్ధింపు భాగ్యం అని విశ్వాసం వ్యక్తం చేశారు. సింగరేణి కార్మికులు, నియోజకవర్గ ప్రజలందరూ గణపతి ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని భగవంతుని వేడుకున్నట్లు తెలిపారు.

ఉక్కుమనిషి కేసిఆర్ శిష్యులం జడిసేది లేదు!!

◆ సమస్యలపై ప్రశ్నిస్తూనే ఉంటాం ◆ ప్రజా క్షేత్రంలో పోరాటం చేస్తూనే ఉంటాం ◆ గురుకుల పాఠశాల విద్యార్థులకు అండగా నిలుస్తాం ◆ స్టూడెంట్స్ తల్లిదండ్రుల కన్నీళ్లు తుడుస్తాం ◆ రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్

పెద్దపల్లి/ గోదావరిఖని: డిసెంబర్ 2 (వార్తాప్రభ ప్రతినిధి) ఉక్కుమనిషి కేసిఆర్ శిష్యులం జడిసేది లేదు అని పిడికిలి బిగించి మరీ తెలిపారు రామగుండం మాజీ ఎమ్మెల్యే, జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్. ఈ మేరకు సోమవారం గోదావరిఖనిలోని ప్రభుత్వ గురుకుల పాఠశాలలో

సౌకర్యాలు, భోజన వసతులు, భోజనం తదితర అంశాలను పరిశీలన చేయడానికి వెళ్లిన మాజీ ఎమ్మెల్యే బృందానికి అనుమతులేదంటూ గేటు బయటే ఆపేశారు సెక్యూరిటీ, పోలీసులు. ఈ సందర్భంగా చందర్ మీడియాతో మాట్లాడుతూ..... సమస్యలపై ప్రశ్నిస్తూనే ఉంటాం అని, ప్రజా క్షేత్రంలో పోరాటం చేస్తూనే ఉంటాం అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యంతో భోజనం సరిగా లేక, పురుగులు పట్టిన బియ్యం, నీళ్ల సాంబారు తిని ఫుడ్ పాయిజనుతో విద్యార్థులు మృతి చెందుతున్నారని తీవ్ర ఆరోపణలు గుప్పించారు. ప్రభుత్వం ఏ విధంగా తమని అడ్డుకున్నా గురుకుల పాఠశాల విద్యార్థులకు అండగా నిలుస్తామన్నారు. స్టూడెంట్స్ తల్లిదండ్రుల కన్నీళ్లు తుడుస్తాం అని తెలిపారు. ఎన్నాళ్ళు పోలీసు రక్షణతో ఆపుతారని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ సందర్భంగా చందర్ వెంట కృష్ణవేణి, వేణు, మారుతి, శ్రీనివాస్, రవీందర్, శ్రావణ్, మహేందర్, శ్రీకాంత్ ఉన్నారు.

అయ్యప్ప స్వామి మహా పడిపూజ లో ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి,డిసెంబర్ 2 (వార్తాప్రభ): కొండాపూర్ డివిజన్ పరిధిలోని అంజయ్య నగర్ లో నిర్వహించిన శ్రీ అయ్యప్ప స్వామి మహా పడి పూజ మహోత్సవ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు,మరియు భక్తులతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ చేశారు .ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, బాలింగ్ గౌతమ్ గౌడ్,నర్సింహ సాగర్,గణపతి,రవిశంకర్, భాస్కర్ రెడ్డి,గోవర్ధన్ ముదిరాజు,రమేష్ మరియు అయప్పస్వామి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఎడిటోరియల్

ఉక్రెయిన్ కు అమెరికా 'అణు' హ్యాండ్..అగ్ర రాజ్యాన్ని నమ్మితే అంతే

'నువ్వు నాటోలో చేరు.. రష్యా నుంచి ముప్పు ఉండదు..' అని ఉక్రెయిన్ ను రెచ్చగొట్టింది అమెరికా. దాని మాటలు నమ్మితే ఏం జరిగింది..? దాదాపు మూడేళ్లయినా నాటో సభ్యత్వం దక్కనేలేదు. 'రష్యాపై యుద్ధం చెయ్. మేం ఆయుధాలు ఇస్తాం' అని చెప్పింది అమెరికా. దీనిని నమ్మి ముందుకెళ్లిన ఉక్రెయిన్ ఇప్పుడు కోలుకోలేనంత నష్టపోయింది. ఇక యుద్ధం ముదిరిన వేళ ఇప్పుడు అమెరికా పెద్ద హ్యాండే ఇచ్చింది. 1990లో సోవియట్ యూనియన్ నుంచి ఉక్రెయిన్ వేరుపడిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో ఉక్రెయిన్ వద్ద ఉన్న అణ్వాయుధాలు అక్షరాలా 5 వేలు పైనే. ప్రచ్ఛన్న యుద్ధం (కోల్డ్ వార్) ముగిసే సమయానికి బ్రిటన్, ఫ్రాన్స్, చైనా కంటే అత్యధిక అణ్వాయుధాలు ఈ దేశం వద్దనే ఉన్నాయి. ఇన్ని ఆయుధాలు సోవియట్ యూనియన్ నుంచి వారసత్వంగా ఉక్రెయిన్ కు వచ్చాయి. ఆ సమయంలో అణ్వస్త్రాల విషయంలో రష్యా, అమెరికా తర్వాత మూడో స్థానం ఉక్రెయిన్ దే కావడం గమనార్హం. వీటికి 33 హెవీ బాంబర్లు కూడా అదనం.ఒక చిన్న దేశమైన ఉక్రెయిన్ వద్ద అన్ని వేల అణ్వాయుధాలు ఉంటే ప్రమాదకరం. పైగా కొత్తగా ఏర్పడిన దేశం. దీంతో అణ్వాయుధాల నిర్వహణ విషయంలో దేశానికి విశ్వాసంగా ఉంటామని సైనికులు, కమాండర్లను ప్రతిజ్ఞ చేయమని కోరగా.. కొందరు నిరాకరించారు. ఇది మరింత ప్రమాదకరం కావడంతో అణు నిరాయుధీకరణ అంటూ బ్రిటన్, రష్యా, అమెరికా రంగంలోకి దిగాయి. 1994లో ఉక్రెయిన్ తో ఒప్పందం చేసుకున్నాయి. అప్పటి అమెరికా, రష్యా, ఉక్రెయిన్ అధ్యక్షులు బిల్ క్లింటన్, బోరిస్ ఎల్సిన్, లియోనిడ్ కుచ్మా, బ్రిటన్ ప్రధాని జాన్ మేజర్ 1994 డిసెంబర్ 5న హంగేరీ రాజధాని బుడాపెస్ట్ లో ఈ ఒప్పందంపై సంతకం చేశారు. ఈ లెక్కన ఉక్రెయిన్ అణ్వాయుధాలను నాశనం చేయాలి. ఆ దేశానికి వ్యతిరేకంగా ఈ దేశాలు సైనిక శక్తిని ప్రయోగించకూడదు. 1996 నాటికి చిట్టచివరి అణ్వాయుధాన్ని కూడా రష్యాకు అప్పగించింది ఉక్రెయిన్. కాగా, నాడు మధ్యవర్తిత్వంలో ముఖ్యమైన పాత్ర పోషించింది అమెరికా. ఈ నేపథ్యంలో ఉక్రెయిన్ ఇలా వదులుకున్న అణ్వాయుధాలను తిరిగి అప్పగించబోమని అమెరికా స్పష్టం చేసింది. తమ వాగ్దానం 'చట్టపరమైన హామీ వలే' అని మాత్రమేనని, చట్టపరమైన హామీ అని మాత్రం చెప్పలేదని పేర్కొంది. ఉక్రెయిన్ సొంతంగా రక్షించుకుంటూ రష్యాపై పోరాడేలా మాత్రమే సాయం చేస్తున్నామని అమెరికా తెలిపింది. కాగా, ఇటీవల ఉక్రెయిన్ కు తాము అందించిన దీర్ఘశ్రేణి క్షిపణులను రష్యా భూభాగం మీదకు ప్రయోగించేలా బైడెన్ అనుమతిచ్చారు. ఇది యుద్ధంలో చాలా ప్రమాదకర పరిస్థితులకు దారితీసే నిర్ణయం. ఇలానే ఉక్రెయిన్ కు అణ్వాయుధాలు తిరిగి ఇవ్వాలని బైడెన్ కు కొందరు సూచించారని ఇటీవల న్యూయార్క్ టైమ్స్ లో కథనం వచ్చింది. దీంతోనే అమెరికా సర్కారు స్పందించింది.

ప్రజల్లో భక్తి భావాన్ని పెంపొందించడానికి అన్నప్రసాద కార్యక్రమాలు..

విజయవాడ పశ్చిమ డిసెంబర్ 2 :(వార్తా ప్రభ ప్రతినిధి) మానవసేవే మాధవసేవ అనే విధంగా ప్రతి ఒక్కరూ మానవత్వం పెంచుకునే విధంగా నడుచుకోవాలని.. ఆ మంచి సంకల్పంతోనే అయ్యప్ప స్వాములు శివ స్వాములకు మధ్యాహ్నం పూట అన్నప్రసాదం(సద్ది) ఏర్పాటు చేపట్టడం జరిగిందని. నిర్వాహకులు తెలిపారు. స్థానిక పశ్చిమ నియోజకవర్గం 48వ డివిజన్ చిట్టీనగర్ సొరంగం రోడ్డులో తొత్తడి రాజు ఆధ్వర్యంలో జరుగుతున్న భవానీ, శివ,అయ్యప్ప స్వాములకు అన్నప్రసాదం కార్యక్రమం 12వ రోజు సోమవారం కూడా కొనసాగింది. ఈ సేవా కార్యక్రమాలు. సత్యాల రమ్య అనే మహిళా ముందుకు వచ్చి అన్న ప్రసాదం కార్యక్రమం వారి సహకారంతో సోమవారం కొనసాగిందని తొత్తడి రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో నెర్జీ మన్మధరావు, రాళ్లపూడి సాంబ, మాదిరెడ్డి విజయకుమార్, యిల్లిపిల్లి రవి, వాండ్రాసి శివ, తొత్తడి రాకేష్, తొత్తడి సాయి తదితరులు పాల్గొన్నారు..

రోడ్లు ఆక్రమణ నియంత్రణకి వి ఎమ్ సి సిబ్బంది స్పెషల్ డ్రైవ్

నెహ్రూ బొమ్మ సెంటర్ నుండి రథం సెంటర్ వరకు

బ్రాహ్మణ వీధిలోని ఆక్రమణలు తొలిగింపు

విజయవాడ పశ్చిమ డిసెంబర్ 2 :(వార్తా ప్రభ ప్రతినిధి) విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని బ్రాహ్మణ వీధిలోని ఆక్రమణలు తొలిగించడానికి వి ఎమ్ సి సిబ్బంది సోమవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. వ్యాపారస్తులు తమ వ్యాపార స్థావరాల హద్దులు దాటి రోడ్డుపై ముందుకు జరిగి ట్రాఫిక్ సమస్యలకు సృష్టిస్తున్నారు. రోడ్లు అక్రమంగా ఆక్రమించి ట్రాఫిక్ కి అంతరాయం కలిగిస్తున్నారు. విషయం గ్రహించిన వి ఎమ్ సి సిబ్బంది రంగంలో దిగారు. డిప్యూటీ సిటీ ప్లానర్ చంద్ర బోసు అదేశాలు మేరకు టౌన్ ప్లానింగ్ సూపరవైజర్ ఎన్ గిరి ఆధ్వర్యంలో స్థానిక ఇంచార్జి బిల్డింగ్ ఇన్స్పెక్టర్ జే నేతాజీ,ప్లానింగ్ సెక్రటరీలు కే కార్తీక్, మహేష్ బాబు, చైతన్య, సిబ్బంది మూకుమ్మడిగా ఆక్రమణలపై విరుచుకుపడ్డారు. నెహ్రూ బొమ్మ సెంటర్ నుండి మొదలైన ఆక్రమణల తొలిగింపు చర్యలు బ్రాహ్మణ వీధిలో కొనసాగింది. కెనాల్ రోడ్డు లో రథం సెంటర్ వరకు ఈ స్పెషల్ డ్రైవ్ సాగింది. సిబ్బంది చర్యలకు స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

శ్రీ విజయదుర్గా రామ లింగేశ్వర పంచముఖ ఆంజనేయ స్వామివారి దేవాలయంలో చండీ హోమం

5000 వేల మందికి అన్నదానం

విజయవాడ పశ్చిమ డిసెంబర్ 2 :(వార్తా ప్రభ ప్రతినిధి) విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 46 వ డివిజనులోమిల్క్ ప్రాజెక్ట్ సమీపంలో భీమన వారి పేట వద్ద ఉన్న శ్రీ విజయదుర్గా రామ లింగేశ్వర పంచముఖ ఆంజనేయ స్వామివారి దేవాలయంలో కార్తీక మాసం ముగింపు సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలను ఆలయ అర్చకులు వివిధ రకాల పండ్ల రసాలతో పంచామృతాభిషేకాన్ని, అన్నాభిషేకం, చండీ హోమం, అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఆలయ అర్చకులు చింతలపాటి వెంకట సుబ్రహ్మణ్యేశ్వర శాస్త్రి చింతలపాటి నాగ వెంకట పవన్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో వేలాదిమంది భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పూజారులు మాట్లాడుతూ గత 5 సంవత్సరాలుగా కార్తీక మాసం లో స్వామివారికి అత్యంత భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు, ఆదివారం పంచామృత అభిషేకాలతో పాటు స్వామివారికి అన్నాభిషేకం కార్యక్రమం చండీ హోమం కార్యక్రమం నిర్వహించమని తెలిపారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు. హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారని తెలిపారు. అనంతరం దేవస్థాన 2025 క్యాలెండర్ను వెల్లంపల్లి చేతుల మీదగా ఆవిష్కరించారు , ఈ కార్యక్రమాన్ని ఆలయ కమిటీ నిర్వాహకులు వేకువజాము నుండి భక్తులకు అసౌకర్యం కలగకుండా అభిషేకాల అనంతరం క్యూ మార్గం ద్వారా స్వామివారి దర్శనానంతరం తీర్థప్రసాదాలను అందజేశారు, అనంతరం మధ్యాహ్నం సమయంలో సుమారు 5000 మందికి అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు

శ్రీ దర్భేశ్వర స్వామి దేవస్థానంలో 2000 మందికి అన్నప్రసాద వితరణ

■ దేవస్థానం వంశపారంపర్య ధర్మకర్త రాంపిళ్ల జయప్రకాష్

విజయవాడ పశ్చిమ డిసెంబర్ 2 :(వార్తా ప్రభ ప్రతినిధి) కార్తీక మాసం ముగింపు సందర్భంగా శ్రీ దర్భేశ్వర స్వామి వారి దేవస్థానంలో 2000 మంది భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించినట్లు దేవస్థానం వంశపారంపర్య ధర్మకర్త రాంపిళ్ల జయప్రకాష్ చెప్పారు. ఆదివారం కొత్తపేట సైకం వారివీధిలో ఉన్న శ్రీదర్భేశ్వరస్వామి దేవస్థానం వద్ద అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని దేవీ ఉపాసకులు అజిత్ సింగ్ (ప్రిన్స్) లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జయప్రకాష్ మాట్లాడుతూ ప్రతి ఏటా కార్తీకమాసం ముగింపు రోజున వేలాదిమంది భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తూ వస్తున్నట్లు చెప్పారు. కార్తీకమాసం సందర్భంగా శ్రీస్వామి వారిని నిత్యం పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారని ఆయన వివరించారు. భక్తులకు అవసరమైన అన్ని సదుపాయాలను కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ప్రధాన అర్చకులు మురళి, అర్చకులు చంద్రశేఖర్, స్వామివారి భక్తులు గూడేల సత్యనారాయణ, తమ్మిన సూర్యకుమారి, తమ్మిన అనురాధ, ఇండియన్ సివిలైజేషన్ గాంధీ ట్రస్ట్ డైరెక్టర్లు తమ్మిన సోనియా, తమ్మిన హనుమ తదితరులు పాల్గొన్నారు.

కేసులకు భయపడి పిరికి పంద ఆర్జీవీ పత్తా లేకుండా పారిపోయాడు

■ మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న ఎద్దేవా

విజయవాడ పశ్చిమ డిసెంబరు 2 (వార్తా ప్రభ ప్రతినిధి): వైసీపీప్రభుత్వ సహకారంతో ఆర్జీవీ ఇష్టం వచ్చినట్టు వాగాడని చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్ను కించపరిచేలా సినిమాలుతీశాడు. అలాంటి వాడు నేడు పిరికిపందలా పత్తాలేకుండా పారిపోయాడని మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న ఎద్దేవా చేశారు. తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన తనదైన పంథాలో ఆర్జేడీ పై,వైసీపీ నాయకులపై ధ్వజమెత్తారు. ఆర్జేడీ తన ట్విట్టర్లో మార్ఫింగ్ ఫొటోలు పెట్టి పైశాచికఆనందం పొందాడు. ఇప్పుడు కేసులకు భయపడి ఎక్కడోదాక్కున్నాడు. దమ్ముంటే బయటికొచ్చి నిలబడాలి. తాను చేసింది కరెక్టేనని చెప్పుకోవాలి' అని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్దా వెంకన్న సవాలు విసిరారు. నాటి వర్మ తీసిన సినిమాలకు సెన్సార్ సర్టిఫికెట్ ఇస్తే ఇప్పుడు కేసులేమిటని జ్ఞానం లేకుండా జగన్ మాట్లాడుతున్నాడని, సినిమాల గురించి అతడుమాట్లాడటం ఏమిటని విమర్శించారు. తల్లీకూతుళ్లను వదిలేసిన వర్మను తల్లీ,చెల్లిని బయటకు పంపిన జగన్ వెనకేసుకురావటం సిగ్గుచేటన్నారు. వ్యూహంసినిమా తీసిన నిర్మాతను టీటీడీ బోర్డు సభ్యుడిగా జగన్ నియమించాడని, చంద్రబాబును కించపరిచేందుకే చెత్త సినిమాలను వర్మతో తీయించాడని విమర్శించారు.జగన్ వ్యవహారం తెలిసి ఆ పార్టీని వీడేందుకు చాలామంది కీలక నేతలు సిద్ధంగాఉన్నారన్నారు. వారంతా కూటమి పార్టీల వైపు చూస్తున్నారని, వైసీపీ పూర్తిగాఖాళీ అవుతుందన్నారు. అమెరికాలోనూ ఏపీ పరువును జగన్ తీసేశాడన్నారు.ఆర్జీవీ పెట్టిన పోస్టులు తాడేపల్లి ప్యాలెస్ నుంచే వచ్చాయన్నారు. వర్మకుదమ్ముంటే తానే స్వయంగా పోస్టులు పెట్టానని చెప్పాలని సవాల్ విసిరారు. వైసీపీనేతల్లా కేసులకు భయపడి పారిపోయే వ్యక్తులు టీడీపీలో లేరని, ఐదేళ్లపాటు అరాచకాలను ఎదుర్కొని ధైర్యంగా ఎన్నో పోరాటాలు చేశామన్నారు. చంద్రబాబు కోసంతాము ప్రాణాలిచ్చేందుకుయినా సిద్ధంగా ఉంటామని వెంకన్న అన్నారు.

భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ బేసిక్ ట్రైనింగ్ ప్రోగ్రాం

■ ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే వేదిక

మచిలీపట్నం డిసెంబర్ 2 (వార్తా ప్రభ ప్రతినిధి) భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ మచిలీపట్నం శాఖ ఆధ్వర్యంలో కృష్ణా ,ఎన్టీఆర్ జిల్లాలలోని 45 మంది ఉపాధ్యాయులకు బేసిక్ ట్రైనింగ్ ఇచ్చారు. గత ఆరు రోజుల నుండి జిల్లా పరిషత్ సెంటర్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ట్రైనింగ్ సెంటర్ లో ఉపాధ్యాయినిలు తర్ఫీదు పొందారు. భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ నియమ నిబంధనలు అనుసరించవలసిన విధానాలను నిష్ణాతుల పర్యవేక్షణలో ట్రైనింగ్ పొందారు. ఈ శిక్షణ పొందిన వివిధ పాఠశాల ఉపాధ్యాయులు భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ కృష్ణాజిల్లా ఎన్టీఆర్ జిల్లా పాఠశాలలో విద్యార్థి, విద్యార్థులకు శిక్షణ ఇచ్చి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతారు.ప్రధానమంత్రి స్కూల్స్ ఫర్ రేసింగ్ ఇండియా విద్యార్థులకు సురక్షితమైన సమర్థవంతమైన పౌరులుగా తీర్చిదిద్దడానికి కృష్ణాజిల్లా డీఈవో ఆధ్వర్యంలో భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ బేసిక్ ట్రైనింగ్ ను మహిళ ఉపాధ్యాయులకు అందిస్తున్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి చిత్తూరు జిల్లా మదనపల్లి హార్సిలీ హిల్స్ ప్రాంతం నుండి వచ్చిన డి శకుంతల లీడర్ ట్రైనర్ గైడ్ మాట్లాడుతూ భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ బేసిక్ ట్రైనింగ్ లో ఉపాధ్యాయులకు వ్యక్తిగత ట్రైనింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ బేసిక్ ట్రైనింగ్ లో 45 మంది ఉపాధ్యాయులు విజయవంతంగా ట్రైనింగ్ పూర్తి చేశారని అన్నారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ ఉపాధ్యాయిని ఓలేటి ఉమా సరస్వతి మాట్లాడుతూ పి ఎం సి కింద ఎంపికైన పాఠశాలలనుంది ఎంపిక చేయబడిన ఉపాధ్యాయులకు గత ఏడు రోజుల నుంచి భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణ తరగతులు విజయవంతంగా పూర్తి చేసామని అన్నారు. నేటి కాలంలో విద్యార్థులకు లోపించిన క్రమశిక్షణ, బాధిత్యా రాహిత్యాన్ని గుర్తించే విద్యార్థులు సరైన బాధ్యత గల పౌరులుగా తీర్చిదిద్దుటకు స్కౌట్స్ అండ్ గైడ్స్ బేసిక్ ట్రైనింగ్ చాలా ఉపయోగకరంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ పి లలిత్ మోహన్ , భాస్కర్ ,జి శుభాషిణి వియన్ఏం దమయంతి, జి సుజాత ,జి సీతామహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆదురుపల్లిలో షార్ట్ సర్క్యూట్ కారణంగా ఇద్దరికి కరెంట్ షాక్

మెయిన్ ఆఫ్ చేయడంతో తప్పిన పెను ప్రమాదం

చేజర్ల డిసెంబరు 02 (వార్తాప్రభ) మండలంలోని ఆదూరుపల్లిలో హెవెన్ సెలూన్ షాపు వద్ద ఆడుకుంటున్న ఒక పాపకు షార్ట్ సర్క్యూట్ కారణంగా కరెంట్ షాక్ కొట్టి కింద పడిపోయింది.అటుగా వెళుతూ గమనించిన షేక్ మస్తాన్ భాష పాపను రక్షించే ప్రయత్నం చేయగా అతనికి షాక్ కొట్టింది. సెలూన్ షాప్ లో ఉన్న ఒక వ్యక్తి గమనించి వెంటనే మెయిన్ ఆఫ్ చేయడంతో ప్రమాదం తప్పింది. వెంటనే విద్యుత్ సిబ్బంది అక్కడకు చేరుకుని షార్ట్ సర్క్యూట్ కు గల కారణం కనుగొని పరిష్కరించారు. వర్షాకాలంలో విద్యుత్ వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

బెజవాడ రాజారావు హైస్కూల్ నందు ఉచిత మెగా వైద్య శిబిరం

విజయవాడ పశ్చిమ డిసెంబర్ 2 :(వార్తా ప్రభ ప్రతినిధి) విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని విద్యాధరపురం, అరవింద వీధి బెజవాడ రాజారావు హైస్కూల్లో లయన్స్ క్లబ్ విజయవాడ మెడిక ఆధ్వర్యంలో శ్రీ ముకుంద ఫార్మా స్యూటికల్స్ అధినేత పి. హరి నాథ్ ప్రసాద్ సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరమును నిర్వహించారు. వందలాది మంది ఉచిత వైద్య సేవలు పొందారు. ఈ శిబిరములో కంటి వైద్య నిపుణులు, ఎముకలు కీళ్ళ వ్యాధి జనరల్ వైద్య నిపుణులు, దంత వైద్య నిపుణులు, గైనకాలజిస్టులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల నూతన కాలెండర్ 2025 లయన్ గవర్నర్ గద్దె శేషగిరి ఎన్ వి వి ఎస్ ప్రసాద్ , సీహెచ్ శ్రీనివాస రెడ్డి , జి ఎల్ టి కోఆర్డినేటర్ డాక్టర్ కోలా శేఖర్ లయన్ వేణు గోపాల్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బెజవాడ రాజారావు ని లయన్స్ క్లబ్ తరపున సన్మానించారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరానికి తమ పాఠశాల వేదిక కావడం చాలా అభినందనీయంగా ఉందని కరస్పాండెంట్ బెజవాడ రాజారావు తెలియచేశారు.

శ్రీ శ్రీ అంకమ్మ తల్లి శక్తిపీఠంలో ఈ నెల 8 వ,తేదీన అమ్మవారి చీరలు బహిరంగ వేలం

శ్రీశ్రీ అంకమ్మతల్లి శక్తి పీఠం పీఠాధిపతులు

డాక్టరు అన్నాబత్తుల శరాబంది రావు వెల్లడి

విజయవాడ పశ్చిమ డిసెంబర్ 2 :(వార్తా ప్రభ ప్రతినిధి) విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ పరిధిలోనిమధుర నగర్. నేతాజీ రోడ్ లోని శ్రీశ్రీ అంకమ్మతల్లి శక్తి పీఠంలో ఈ నెల 8 తేదీ నాడు మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం ఏడు గంటల వరకు అమ్మవారి చీరలు వేలం పాట జరుగుతుందని శక్తి పీఠం పీఠాధిపతులు డాక్టర్ అన్నాబత్తుల శరబందిరావు సోమవారం ఓ ప్రకటనలో వెల్లడించారు. అమ్మవారి కి భక్తులు కానుకగా సమర్పించిన అన్నిరకాల చీరలు ఈ వేలంలో ఉంచుతామని ఆయన తెలిపారు. కావున భక్తులందరూ ఈ వేదం పాటలో. పాల్గొనవలసిందిగా ఆయన కోరుతున్నారు. ఈ వేలంలో పట్టుచీరలు కాటన్ చీరలు సిల్క్ చీరలు అన్ని రకాలుగా ఉన్నాయని కావున భక్తులు ఈ వేలంపాటలో పాల్గొని అమ్మవారి పాదాల చెంతకు చేరిన ఈ పవిత్రమైన చీరల వేలం పాటలో అందరూ కంపల్సరిగా పాల్గొనవలసిందిగా కోరుచున్నామని ఆయన విజ్ఞప్తి చేస్తున్నారు.

నూతన తహశీల్దారుగా బి.మురళి బాధ్యతలు స్వీకరణ

చేజర్ల డిసెంబరు 02 (వార్తాప్రభ) మండల నూతన తాసిల్దార్ గా సోమవారం బి.మురళి బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన తహసిల్దార్ పదవి విరమణ చేయడంతో ఇందుకూరుపేటలో డిప్యూటీ తహసిల్దారుగా పని చేస్తున్న మురళి పదోన్నతిపై చేజర్ల తహసిల్దారుగా నియమితులు అయ్యారు. ఈ మేరకు ఆయన బాధ్యతలు స్వీకరించి మండలంలోని రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

ప్రెస్ క్లబ్ జర్నలిస్టులందరిది

- ఏపీజేయూ జిల్లా అధ్యక్షుడు భగవాన్

భీమవరం,డిసెంబర్ 2 (వార్తా ప్రభ ప్రతినిధి) ప్రెస్ క్లబ్ అనేది జర్నలిస్టులందరిదని, ఏపియూడబ్ల్యూజే సభ్యత్వం ఉన్నవారిని మాత్రమే ప్రెస్ క్లబ్ సభ్యులుగా చేర్చుకోవడం అన్యాయమని ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల యూనియన్ జిల్లా అధ్యక్షుడు, ఆల్ ఇండియా స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొడ్డు కృష్ణ భగవాన్ అన్నారు. సోమవారం భీమవరంలోని జిల్లా కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో జిల్లా రెవెన్యూ అధికారి మొగిలి వెంకటేశ్వర్లుకి భగవాన్ వినతి పత్రం అందజేశారు. జిల్లాలోని చాలా ప్రాంతాల్లో ప్రెస్ క్లబ్ లు ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపియూడబ్ల్యూజే) అధీనంలో ఉన్నాయని, ఏపియూడబ్ల్యూజే సభ్యత్వం ఉన్నవారికే ప్రెస్ క్లబ్ సభ్యత్వాన్ని ఇస్తామని ఎంతోమంది జర్నలిస్టులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని డిఆర్వో వెంకటేశ్వర్లుకి భగవాన్ వివరించారు. గతంలో తాను కూడా ఏపియూడబ్ల్యూజే సభ్యునిగా, ప్రెస్ క్లబ్ సహాయ కార్యదర్శిగా, ఈనాడు, ఆంధ్రప్రభ, స్టేట్ టైమ్స్ దిన పత్రికలకు జర్నలిస్టుగా పని చేశానని అన్నారు. పాత పాలకవర్గంలో అందరం సోదరభావంతో ఉండేవారమని, అదేవిదంగా సీనియర్ జర్నలిస్టులు సూచనలు, సలహాలు తీసుకుని వాటిని పాటించేవారమని తెలిపారు. తరువాత కాలంలో తాను ఏపియూడబ్ల్యూజే సభ్యత్వం తీసుకోలేదని, ఒక జర్నలిస్ట్ సంఘానికి జిల్లా అధ్యక్షుడిగా, ఒక న్యూస్ పేపర్ కి ఎడిటర్ అండ్ పబ్లిషర్ గా ఉన్నానే కారణంతో 2022 సంవత్సరంలో ఒక సంవత్సర కాల పరిమితితో ఏకగ్రీవంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులు ఇరువురు నా మీద కక్షతో నాకు ఉన్న ప్రెస్ క్లబ్ సభ్యత్వాన్ని రద్దు చేస్తూ జైలాలో రాశారని తెలిపారు. వెంటనే ప్రెస్ క్లబ్ లో ఉన్న మిగతా సభ్యులు నిలదీసి అడగడంతో నాకు ఉన్న ప్రెస్ క్లబ్ సభ్యత్వాన్ని పునరుద్ధరించారని తెలిపారు. ఇటీవల తాను పెట్టిన జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం విజయవంతంగా జరిగిందని, ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ జర్నలిస్టులను ఏపియూడబ్ల్యూజే స్థానిక ప్రతినిధులు ఇష్టానుసారంగా మాట్లాడుతూ నిందిస్తున్నారని, ప్రెస్ క్లబ్ వాట్సప్ గ్రూప్లో నుంచి తొలగించి సభ్యత్వాలను రద్దు చేస్తామని బెదిరిస్తున్నారని తెలిపారు. ఇదే మాదిరిగా జిల్లాలోని చాలా ప్రాంతాల్లో ఏపియూడబ్ల్యూజే సంఘం అని చెప్పుకుంటూ కొంతమంది ప్రెస్ క్లబ్ లు వారి అధీనంలోనే ఉంచుకుంటున్నారని, మిగతా జర్నలిస్టులకు ప్రెస్ క్లబ్ సభ్యత్వం కూడా ఇవ్వడం లేదన్నారు. జిల్లాలోని ప్రెస్ క్లబ్ లు జర్నలిస్టులందరూ వినియోగించుకునేవిధంగా, జిల్లాలో ఉన్న అన్ని జర్నలిస్టు సంఘాలకు సంబంధం ఉండేలా ప్రెస్ క్లబ్ సభ్యత్వాలను కల్పించే విధంగా జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల యూనియన్ రాష్ట్ర, పశ్చిమ గోదావరి కార్యవర్గం తరుపున కోరుతున్నానని భగవాన్ తెలిపారు.

కేతనకొండ గ్రామ నీటి సంఘం అధ్యక్షుడిగా ముత్తర్ మియా

ఇబ్రహీంపట్నం డిసెంబర్ 02 (వార్తా ప్రభ ప్రతినిధి):మండల పరిధిలోని కేతనకొండ గ్రామ నీటి సంఘం అధ్యక్షుడిగా సయ్యద్ ముత్తర్ మియా ఎన్నికయ్యారు. ఆదివారం రాత్రి జరిగిన తెలుగుదేశం పార్టీ సమావేశంలో ముత్తర్ మియా ను అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా పగడాల శ్రీనివాసరావు ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు లేపాక్షిరావు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ సూచన మేరకు నీటి సంఘం నియామకం చేసినట్లు, గ్రామంలోని రైతులు మరియు వ్యవసాయ రంగానికి చేయుత ఇచ్చేందుకు తమవంతు కృషి చేయాలని నూతన సభ్యులను కోరారు. ఎన్నికైన సభ్యులు తమ బాధ్యతలు అప్పగించిన ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు గోపి, నాయకులు చలపతి,వలి, వెంకట్రావు పత్రి హరి,లక్ష్మణ,ఖాజా పఠాన్,వెంకటేశ్వరరావు, ఉమ్మర్ష, పుల్లారావు,షరీఫ్, సమీల్లా, పాప, జనసేన పార్టీ అధ్యక్షుడు వెంకటస్వామి మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎయిడ్స్ రహిత ప్రపంచం అందరి లక్ష్యం

నిమ్రా ఫార్మసీ విద్యార్థుల అవగాహన ర్యాలీ

ఇబ్రహీంపట్నం డిసెంబర్ 02 (వార్తా ప్రభ ప్రతినిధి):స్థానిక నిమ్రా ఫార్మసీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ఆధ్వర్యంలో డిసెంబర్ 1 ప్రపంచ ఎయిడ్స్ దే సందర్భంగా సోమవారం నాడు ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్ లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎయిడ్స్ రహిత ప్రపంచాన్ని నిర్మిద్దామని, లక్ష్యం దిశగా అందరూ అవగాహన కలిగి ఉండాలని నినాదించారు. రింగ్ చుట్టూ ర్యాలీ నిర్వహించారు.ఎయిడ్స్ అనేది అంటువ్యాధి కాదని, తాకటం, పక్కన నిలవడం వల్ల ఒకరి నుండి ఇంకొకరికి సంక్రమించదని, తగిన జాగ్రత్తల ద్వారా వ్యాప్తిని అరికట్టవచ్చని ప్రజలకు విద్యార్థులు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం జనార్దన్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ చంద్రశేఖర్ నాయక్, కళాశాల అధ్యాపకులు రామకృష్ణ రెడ్డి, పల్లవి, సిబ్బంది మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి దివంగత డాక్టర్ మర్రి చెన్నారెడ్డికి ఘన నివాళులు

విజయవాడ పశ్చిమ డిసెంబర్ 2 :(వార్తా ప్రభ ప్రతినిధి) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి , కేంద్ర మాజీమంత్రి, అయిదు రాష్ట్రాల గవర్నరుగా సేవలు చేసిన దివంగత డాక్టర్ మర్రి చెన్నారెడ్డి 28వ వర్ధంతిని పురస్కరించుకుని బిజెపి సీనియర్ నాయకులు పోతిన వెంకటేశ్వరరావు హైదరాబాద్ ఇందిరా పార్కులో ఉన్న ఆయన సమాధికి ఆయన కుమారుడు, జాతీయ విపత్తుల నివారణ సంస్థ మాజీ ఉపాధ్యక్షులు, బిజెపి జాతీయ నాయకులు డాక్టర్ మర్రి శశిధర్ రెడ్డితో కలిసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు, తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, బిసి కమిషన్ చైర్మన్ జి నిరంజన్, మాజీమంత్రులు జెసి దివాకరరెడ్డి, డికె సమరసింహా రెడ్డి, పొన్నాల లక్ష్మయ్య, ఎంవి మైసూరారెడ్డి తదితరులు పాల్గొని చెన్నారెడ్డి సేవలను కొనియాడారు.

రోడ్డు మార్గాన్నికల్పించండి అంటున్నగ్రామస్తులు

కలువాయి డిశంబర్ 2 (వార్తాప్రభ) మండలంలోని రాజుపాళెం గ్రామంలో పెంగల్ తుఫాన్ ప్రభావంతో గత మూడు రోజులు గా కురుస్తున్న వర్షాల కారణంగా బురదమయమైన రోడ్డు గ్రామంలో దాదాపు 200 ఎస్సీ ఎస్టీ కుటుంబాలు జీవిస్తున్నాయి దాదాపు 50 మంది విద్యార్థులు వున్నారు.కానీ మెయిన్ రోడ్డు నుండి ఎస్సీ ఎస్టీ కాలనీలకు వెళ్ళడానికి మాత్రం సరైన రోడ్డు మార్గం లేదు అని అక్కడి ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వర్షం పడితే చాలు రోడ్డు మొత్తం బురదమయం అవుతుందని విద్యార్థులు స్కూల్స్ కి వెళ్ళడానికి దాదాపుగా 1 కి.మీ నడిచి వెళ్లాలని ఆ రోడ్డు పై బురద మరియు గుంతలలో నడిచి వెళ్ళలేక విద్యార్థులు స్కూల్ కి వెళ్ళలేని పారస్థితి ఏర్పడుతుందని తెలిపారు.రాత్రి సమయంలో హాస్పటల్ కి వెళ్లాలన్నా ఈ రోడ్డు మార్గం చాలా ఇబ్బంది కరంగా వుంటుందని అధికారులు గాని రాజకీయనాయకులు గాని మెయిన్ రోడ్డు నుండి ఎస్సీ ఎస్టీ కాలనీలకు వెళ్ళడానికి రోడ్డు మార్గం వెయిస్తే బాగుంటుందని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు.

సీజ్ ద షిప్ పవన్ కళ్యాణ్ సాహసోపేత నిర్ణయం కు అభినందనలు-మాజీ మంత్రి పేర్ని నాని

స్టెల్లా నౌక పై చర్యలు... కెన్ స్టార్ పై లేవా?

మచిలీపట్నం డిసెంబర్ 2 (వార్తా ప్రభ ప్రతినిధి)ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రేషన్ బియ్యం పై ప్రాణాలు తెగించి సాహసోపేత తనిఖీ అభినందనీయం అని మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య (నాని) అన్నారు. మచిలీపట్నం సోమవారం వైఎస్ఆర్సిపి కార్యాలయం లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రెండు రోజుల క్రితం కాకినాడ పోర్ట్ నుండి సౌత్ఆఫ్రికా కు స్టెల్లా నౌకల ద్వారా రేషన్ బియ్యంను అక్రమంగా తరలిస్తున్న 32వేల టన్నుల నౌకను సీజ్ చేసిన విషయం హర్షించదగ్గ విషయమే అయినప్పటికీ కాకినాడ పోర్ట్ లో ఇతర నౌకల ద్వారా 42 వేల టన్నుల రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్న ఇంకో నౌక కెన్ స్టార్ ను ఎందుకు తనిఖీ చేయలేదు అని విమర్శించారు. కాకినాడ పోర్ట్ లోనే ఉన్న కెన్ స్టార్ తనిఖీ చేయకపోవడానికి గల కారణం తెలుగుదేశం పార్టీ నాయకుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి ఐన పయ్యావుల కేశవ్, వియ్యంకుడు వేల్పూరి శ్రీనివాసరావు అందుకే తనిఖీ చేయలేదని పేర్ని నాని ఎద్దేవా చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా

రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్న వేల్పూరి శ్రీనివాసరావు భారత దేశంలోనే పిడిఎస్ రైస్ అక్రమ రవాణాకు పాల్పడుతున్న వారిలో మూడోవ స్థానంలో ఉన్నారని అన్నారు. పవన్ కళ్యాణ్ కు దమ్ము ధైర్యం ఉంటే కెన్ స్టార్ నౌక పై తనిఖీ చేసి అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యంకు అడ్డుకట్ట వేసి తన చిత్తశుద్ధి నిరూపించుకోవాలని అన్నారు.దక్షిణ ఆఫ్రికా కు స్టెల్లా నౌక లో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పదిమంది వ్యాపారులు కలిసి చేస్తున్న వ్యాపారం అని అన్నారు. అయితే కెన్ స్టార్ నౌకలో శ్రీనివాసరావు ఒక్కడే 42000వేల టన్నులు పీడిఎస్ రేషన్ బియ్యం తరలిస్తూ ఉండటం ఉప ముఖ్యమంత్రి దృష్టికి రాలేదా,లేక కూటమి పార్టీకి చెందిన వ్యక్తుల పై చర్యలకు వెనుకంజ వేస్తున్నారని అన్నారు. వైఎస్ఆర్సిపి పార్టీ కృష్ణాజిల్లా అధ్యక్షుడు పేర్ని నానికు వచ్చిన అనుమాలను నివృత్తి చేయాల్సిన అవసరం పవన్ కళ్యాణ్ కు ఉంది అని అన్నారు.

ఆరోగ్య భారతి ఆధ్వర్యంలో కుంచనపల్లి గ్రామంలో ఘనంగా ధన్వంతరి జయంతి

◆ ప్రత్యేకంగా ధన్వంతరి హోమం నిర్వహణ ◆ జీవన శైలిలో మార్పులు వల్లే 80 శాతం రోగాలు సంక్రమిస్తాయి ◆ ఆరోగ్య భారతి రాష్ట్ర సంఘటన కార్యదర్శి డాక్టర్ కాకాని పృద్వి రాజ్

విజయవాడ పశ్చిమ డిసెంబర్ 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)ఆరోగ్య భారతి ఆధ్వర్యంలో కుంచనపల్లి లో ధన్వంతరి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంతే గాకుండా ధన్వంతరి హోమాలు ప్రత్యక్షంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆరోగ్య భారతి రాష్ట్ర సంఘటన కార్యదర్శి డాక్టర్ కాకాని పృథ్వి రాజు డాక్టర్ నివేద్య కేరళ ఆయుర్వేద వైద్య నిపుణురాలు అతిథులుగా పాల్గొన్నారు. కుంచనపల్లి తాడేపల్లి గ్రామం నుండి అనేకమంది ఆరోగ్య అభిమానులు ఈ కార్యక్రమం హోమంలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. ఈ కార్యక్రమానికి విశ్వహిందూ పరిషత్ నాయకులు రాజశేఖర్ మరియు సేవా భారతి ఖండ ప్రముఖ శ్రీనివాస్ , ఆరోగ్య భారతి విజయవాడ ప్రముఖ్ శ్రీమతి లక్ష్మీ సునీత పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కాకాని పృథ్వీరాజ్ మాట్లాడుతూ 80 శాతం రోగాలు కేవలం మన జీవనశైలిలో మార్పులనే సంక్రమిస్తున్నాయని ప్రకృతి ఆధారంగా మన జీవనశైలిలో మార్పు తెచ్చుకున్నప్పుడు మనం రోగాలకు దూరంగా ఉండవచ్చునని తెలియజేశారు. ఎంత కావాలో ఎంత శ్రమ పడ్డాము అంతే తినాలి అని అవసరానికి మించిన డబ్బు కూడగట్టడం కూడా అనారోగ్యమే అని తెలియజేశారు. ఆధునిక సౌకర్యాలు మనల్ని ఆరోగ్యానికి దూరం చేస్తున్నాయని వాటిని ఎంతగా ఉపయోగించాలో అంతే ఉపయోగించాలి అని తెలియజేశారు. డాక్టర్ నివేద్య మాట్లాడుతూ ఉదయాన్నే లేవడం ఎక్సర్సైజ్ చేయడం పౌష్టికాహారం తీసుకోవడం సమయానికి నిద్రపోవడం మనం చేయటం లేదని అలా చేయటం వల్ల మన ఆరోగ్యాన్ని జాగ్రత్తపరచుకోవచ్చని తెలియజేశారు. సరిగ్గా పళ్ళు తోముకోవడం స్నానం చేయడం కూడా ఈ రోజుల్లో మనకు తెలియటం లేదని అది కూడా ఈ రోజుల్లో పిల్లలకి మనం నేర్పాల్సి వస్తుందని అన్నారు. చివరిగా ఆరోగ్య భారతి కుట్టి పత్రాన్ని విడుదల చేశారు.

వ్యర్థ నిర్వహణలో అధునాతన టెక్నాలజీని వాడండి

◆ విజయవాడ నగర పాలకు సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర

విజయవాడ పశ్చిమ డిసెంబర్ 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)

వ్యర్థ నిర్వాహణలో విజయవాడలో అగ్రస్థానంలో నిలవాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర, అధికారులను ఆదేశించారు. విజయవాడ ను స్వచ్ఛతలో ముందడుగులో ఉంచేందుకు గత ఏడు సంవత్సరాలుగా స్వచ్ఛ సర్వేక్షన్ లో మొదటి స్థానంలో ఉన్న ఇండోర్ నగరాన్ని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులతో పర్యటించారు.ఇండోర్ నగరంలో అమలు చేస్తున్న వ్యర్థపదార్థాల నిర్వహణను అధికారులతో పరిశీలించారు. వాళ్ళు అమలు చేస్తున్న ఇంటి వద్దనే వ్యర్థాలను వేరు చేసే విధానం, వారు వాడుతున్న వ్యర్థ సేకరణ వాహనాలు, వాటికున్న జిపిఎస్ మెకానిజం, చెత్త సేకరణ రూటు మారితే జిపిఎస్ లో గమనించిన కమాండ్ కంట్రోల్ రూమ్ సిబ్బంది, సంబంధిత శానిటరీ ఇన్స్పెక్టర్ కి తెలియపరచి వ్యర్థ సేకరణను ఖచ్చితంగా జరిగేటట్టు చూసుకునే విధానం, ఎంఆర్ఎఫ్ ప్లాంట్, వ్యర్థ నిర్వహణలో ఉపయోగించే టెక్నాలజీ, తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. విజయవాడకు తగ్గట్టుగా ఇండోర్ వారు వాడుతున్న టెక్నాలజీ, అమలుపరిచి వ్యర్థ నిర్వహణలో అగ్రస్థానంలో నిలపాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో సూపరిండెంటింగ్ ఇంజనీర్ (ప్రాజెక్ట్స్) పి. సత్యకుమారి, ఇంచార్జ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెహికల్ డిపో ఏసు పాదం పాల్గొన్నారు.

అంతర్జాతీయ సేవారత్న అవార్డు

నడికూడ రఘునాథ్ యాదవ్ కు దక్కిన అరుదైన గౌరవం

షాద్ నగర్, డిసెంబర్ 2 (వార్తా ప్రభ ప్రతినిధి)ఈ నెల 15వ తారీఖున అంతర్జాతీయ స్థాయిలో దిల్లీ లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టిన కార్యక్రమంలో రాష్ట్రపతి చేతుల మీదుగా అందచేసి "అంతర్జాతీయ సేవారత్న" అవార్డుకు షాద్ నగర్ కు చెందిన నడికూడ రఘునాథ్ యాదవ్ ఎంపిక కావడం జరిగింది. ప్రతి రాష్ట్రం నుండి ఒక్కరిని ఎంపిక చేసే క్రమంలో ఈసారి తెలంగాణ రాష్ట్రం నుండి అఖిలభారత యాదవ మహాసభ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి, అడ్వకేట్, సేవా తత్పరులు నడికూడ రఘునాథ్ యాదవ్ కు దక్కడం జరిగింది. ఈ యొక్క ఎంపిక బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఎంఎం గౌతం ల ఆధ్వర్యంలో నడికుడ రఘునాథ్ యాదవ్ సేవలను గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ మాట్లాడుతూ బహుజనులకు నిరంతరం సేవలందిస్తూ, నిరుపేదలకు,బీద విద్యార్తిని విద్యార్థులకు, స్వచ్ఛంద సేవా కార్యక్రమంలో ప్రతి ఒక్కరికి ఆదర్శవంతంగా మెలిగే విధంగా ఉన్నవారికి రాష్ట్ర మరియు జాతీయస్థాయిలో ప్రత్యేక గుర్తింపును మా యొక్క బహుజన సాహిత్య అకాడమీ గుర్తించి వారికి అత్యున్నత స్థాయిలో ప్రతిష్టాత్మకంగా ఇచ్చే గౌరవప్రదమైన అవార్డుకు ఎంపిక చేసి వారి యొక్క సేవలను మున్ముందు మరెన్నో రకాలుగా విస్తరింప చేయడానికి,వారిని ప్రోత్సహించేందుకు ఇవ్వడమే ఈ యొక్క అవార్డు ముఖ్య ఉద్దేశమని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో అఖిలభారత యాదవ మహాసభ షాద్ నగర్ తాలుకా అధ్యక్షుడు షాబాద్ మల్లేష్ యాదవ్, మెండే కృష్ణ యాదవ్,జిల్లా ఉపాధ్యక్షుడు బాతుకు దేవేందర్ యాదవ్, పద్మారం వెంకటేష్ యాదవ్, షాద్ నగర్ మున్సిపాలిటీ టౌన్ అధ్యక్షుడు నక్క బాల్ రాజ్ యాదవ్ ఫరూక్ నగర్ మండల అధ్యక్షుడు బాలమోణి మల్లేష్ యాదవ్, కొత్తూరు మండల అధ్యక్షుడు దన్నాడ జంగయ్య యాదవ్, కొందర్గు మండల అధ్యక్షుడు భుయ్యని రవీందర్ యాదవ్, చౌదరిగూడ మండల అధ్యక్షుడు అంకం శేఖర్ యాదవ్, నడి కూడ రమేష్ యాదవ్,నడికూడ మహేందర్ యాదవ్ లు పాల్గొని అంతర్జాతీయ సేవ రత్న అవార్డు గ్రహీత నడికూడ రఘునాథ్ యాదవ్ ను ఘనంగా సత్కరించారు.

డాక్టర్ ఆకుల రాజ్ కుమార్ సామాజిక సేవలు ప్రశంసనీయం

నిమ్రా మెడికల్ కాలేజీలో డాక్టర్ ఆకుల రాజ్ కుమార్ సంస్మరణ కార్యక్రమం

విజయవాడ పశ్చిమ డిసెంబర్ 2 : (వార్తా ప్రభ ప్రతినిధి)నిమ్రా మెడికల్ కాలేజీలో ఇటీవల మృతి చెందిన డాక్టర్ ఆకుల రాజ్ కుమార్ సంస్మరణ కార్యక్రమం జరిగింది . నిమ్రా మెడికల్ కళాశాల మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో ఏర్పాటు అయిన ఈ కార్యక్రమంలో పలువురు ప్రొఫెసర్లు,డాక్టర్ రాజకుమార్ సహచర పీజీ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు డాక్టర్ రాజ్ కుమార్ చేసిన సామాజిక సేవలను గుర్తుకు తెచ్చుకున్నారు. పేద రోగుల పట్ల డాక్టర్ రాజ్ కుమార్ ఎంతో సానుభూతితో వ్యవహరించే వారని, వారికి వైద్య సేవలను అందజేసే వారని కొనియాడారు. ఇటీవల బుడమేరు వరదలు సమయంలోను, గతంలో కరోనా సమయంలోను డాక్టర్ రాజ్ కుమార్ తన స్నేహితులతో కలిసి చేసిన సామాజిక సేవా కార్యక్రమాలను వారు స్మరించుకున్నారు. డాక్టర్ రాజ్ కుమార్ అకాల మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని సమావేశంలో తెలియజేశారు.

హరి హర వీరమల్లు చిత్ర దర్శక నిర్మాతలకు కనకదుర్గమ్మ స్తోత్రం పుస్తకం అందజేత

విజయవాడ పశ్చిమ డిసెంబర్ 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)బెజవాడ కనకదుర్గ అమ్మవారిని సోమవారం ప్రముఖ చిత్ర 'హరి హర వీర మల్లు' చిత్ర దర్శకులు జ్యోతి కృష్ణ, నిర్మాతలు శ్రీ ఏ ఎం రత్నం లు సోమవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ఈ ఓ కే ఎస్ రామారావు వీరికి అమ్మవారి స్తోత్ర పుస్తకమును వీరికి అందించారు.

ఆరోగ్యమే మహాభాగ్యం - ఆరోగ్యంగా ఉండి ఎంజాయ్ చేద్దాం..

క్రాంతి కళాబృందం వ్యవస్థాపకులు వెంకటాచారి..

జవహర్ నగర్ డిసెంబర్ 02:(వార్తా ప్రభ)ఈ బిజీబిజీ జీవితంలో మన ఆరోగ్యం దినదిన గండంగా మారింది. వాతావరణ కాలుష్యం, తినే తిండి,తాగే నీరు,పీల్చే గాలి వలన అనేక జబ్బులు పాలైతే,మన పిల్లలు ఇప్పుడు ఉన్న పరిస్థితులలో వాళ్లంతట వాళ్ళు అనేక జబ్బులు తెచ్చుకుంటున్నారు. ముఖ్యంగా యువకులు చెడు దారి పట్టిన సందర్భాలు మనం చూస్తున్నాం.వరద రాకముందే కట్ట వేసుకున్నట్టు దీపం ఉండగానే ఇల్లు చక్కదిద్దినట్టు నేటి యువతరాన్ని కాపాడుకుందాం.మత్తు మందు మాదక ద్రవ్యాలకు బానిసలై,బంగారం లాంటి జీవితాన్ని చేతులారా నాశనం చేసుకుంటున్నారు.ఈ అలవాట్ల వలన అనేక కుటుంబాలు ఆగమవుతున్నాయి,చిన్న పిల్లలపై అఘాయిత్యాలు, దొంగతనాలు,తల్లిదండ్రులను హింస పెట్టడం లాంటి నీచమైన సాంస్కృతికి తెరలేపుతున్నారు.కాబట్టి జీవితంలో ఎంజాయ్ అంటే ఏందో చెప్పుదాం రండి డిసెంబర్ 18వ తేదీ సాయంత్రం 5 నుండి 9గంటల వరకు జవహర్ నగర్ లో అంబేద్కర్ బాబు జగ్జీవన్ రావు విగ్రహాల పక్కన ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నాము.ఈ కార్యక్రమానికి ప్రముఖ హైదరాబాద్ ఫోక్ సింగర్ ఏ క్లైమేట్ వారి బృందంతో మిమ్మల్ని అందరిని అలరించే హైదరాబాద్ ఫోక్ సాంగ్స్ ఉంటాయి. క్రాంతి కళాబృందం కళాకారుల చేత లేటెస్ట్ జానపద గేయాలు ఆటపాట మాట ఉంటాయి. ఈ కార్యక్రమాన్ని అన్ని పార్టీల వాళ్లు ప్రజా సంఘాల నాయకులు అధికారులు అందరూ ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిందిగా కోరుతున్నాం.కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమంలో వి వెంకటాచారి, మంగళంపల్లి తిరుపతి ,ఎన్ ఆంజనేయులు, కోడూరి శ్రావణ్, బబ్లు, భానుచందర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

నిజాంపేట్ రాజీవ్ గృహ కల్పకు బస్సు సౌకర్యం కల్పించిన కొలన్ హన్మంత్ రెడ్డి

నిజాంపేట్ డిసెంబర్ 2 (వార్తాప్రభ) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ రాజీవ్ గృహ కల్ప గత 10సం లుగా బస్సు సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతు గత ప్రభుత్వంలో ఎంతోమంది నాయకులకు విజ్ఞప్తి చేసిన పట్టించుకొనే దాఖలు లేకపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ని కలిసి వారి బాధలను విన్నపించుకోగా కూకట్ పల్లి డిపో మేనేజర్ తో మాట్లాడి బస్సు సౌకర్యం కలిపించించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు హన్మంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం హన్మంత్ మాట్లాడుతూ కాంగ్రెస్ హయంలో నిర్మించిన రాజీవ్ గృహ కల్ప కాలనీ కి మరల కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలన సంబరాలలో బస్సు సౌకర్యం కలిగినందుకు ఆనందం వ్యక్తం చేసారు. అలాగే ప్రభుత్వ చౌక దారుల దుకాణ సందర్శించి గడిచిన మొదటి సంఎఎ లో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలన ఎలా ఉంది అని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, మైనారిటీ అధ్యక్షులు అంజద్, లక్ష్మణ్, ప్రభాకర్ రెడ్డి , రాంచందర్ నాయక్, రవి, మర్తమ్మ కాలనీ వాసులు పాల్గొన్నారు.

అనురాగ్ దివ్యాంగుల పాఠశాల - అవగాహన ర్యాలీ

కాప్రా, డిసెంబర్ 2 (వార్తా ప్రభ ప్రతినిధి) కాప్రా యెల్లారెడ్డి గూడ యందు కల అనురాగ్ ప్రత్యేక అవనరాల పిల్లల పాఠశాల విద్యార్థులు ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ నందర్భముగా సోమవారం-2024 నేరెడిమేట్ క్రాస్ రోడ్, సైనికపురి మరియు యి.సి.ఐ.యల్.క్రాస్ రోడ్ నందు ప్లె కార్డు లు ప్రదర్శిస్తూ అవగాహన కార్యక్రమమును చేపట్టారు. ఇందులో ఈ.సీ.ఈ.ఎల్. అసిస్టెంట్ సబ్ పోలీస్ ఇన్స్పెక్టర్ గోపాల్, మరియు విధి లో వున్ననేరెడిమేట్ మరియు యి.సి.ఐ.యల్. పోలీస్ సిబ్బంది పాల్గొని సంఘీ భావము తెలిపారు.

జవహర్ నగర్ లో ప్రజాపాలన విజయోత్సవ వేడుకలు

పలు కాలనీలను సందర్శించిన -మేయర్ శాంతి కోటేష్ గౌడ్

-డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్

జవహర్ నగర్, డిసెంబర్, 02:(వార్తా ప్రభ)తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రజా పాలన విధానాలను 01.012.2024 నుండి 09.12.2024 వరకు జరిపే ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా 2వ రోజు జవహర్ నగర్ కార్పొరేషన్ పరిధిలోని పలు కాలనీలలో బిల్డింగ్ మెటీరియల్స్ చెత్తను మరియు ఓపెన్ నాలాల వ్యర్థాలను తొలగించి అదేవిధంగా పబ్లిక్ టాయిలెట్స్ ల ను సందర్శించి పరిశుభ్రతపై ఆరా తీశారు. ఈ సందర్భంగా మేయర్ శాంతి కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ప్రవీణ్ రెడ్డి మరియు మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రులకు స్వాగత గీతం

రండీ!రండీ! రారండీ!!
పిల్లల తల్లిదండ్రులారా!
ఇదే ఇదే మా ఆహ్వానం
పిటిఎం సమావేశానికి
పిల్లల ప్రగతిని ఎరుగుటకు
బడితో బంధం పెరుగుటకు
పాఠశాల అభివృద్ధి కొరకు
కదిలిరండీ! కలసిరండీ!!
పిల్లలుండే దైవగుడి
మన ఊరిలో ఘన బడి
బలోపేతం చేయ రండి!
చేయి చేయి కలపండీ!
గురుదేవుల ఆహ్వానం
హృదయ పూర్వక స్వాగతం
బడి బాగోగులు తెలుసుకుని
ప్రగతి పథమున నడుపుదాం

-గద్వాల సోమన్న,
9966414580

సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక సమావేశం.

బెల్లంపల్లి డిసెంబర్ 2 (వార్తా ప్రభ ప్రతినిధి) సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మంగళవారం బెల్లంపల్లి పట్టణంలోని సింగరేణి గని కార్మిక సంఘం కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన సమావేశానికి తెలంగాణ గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా, హెచ్ ఎం ఎస్ నాయకులు రాజబాబు రాజబాబు, టిఎన్,టియుసి మని రామ్ సింగ్ , ఎస్ జి కె ఎస్ మహేందర్, ఏఐఎఫ్టియు పోచమల్లు, టి ఎస్ యు ఎస్ రాజన్న, టి యు సి ఐ శంకర్ లు హాజరయ్యారు సమావేశంలో వారు మాట్లాడుతూతెలంగాణ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అయిన సందర్భంగా ఈనెల 4న పెద్దపల్లి జిల్లా కేంద్రంలో భారీ బహిరంగ సమావేశం ఏర్పాటు చేస్తున్నారు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు గుర్తు చేసుకోవాలని సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక సభ్యులు కోరారు. ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారుసింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక హెచ్ఎంఎస్ నాయకులు రియాజ్ అహ్మద్ ను రెండు రోజుల ముందే అదుపులో తీసుకున్నారు. ముందస్తు అరెస్ట్ చేసిన కార్మిక నాయకులు రియాజ్ ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నట్లు వారు ప్రకటించారు...

అర్జీదారు సమస్యల శాశ్వత పరిష్కారానికి కృషి చేయాలి-జిల్లా కలెక్టర్

మచిలీపట్నం డిసెంబర్ 2 (వార్తా ప్రభ ప్రతినిధి) తమ సమస్యల పరిష్కారానికి ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి అధికారుల దృష్టికి తీసుకువచ్చిన సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదేశించారు.సోమవారం ఉదయం కలెక్టరేట్లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక సమావేశపు మందిరంలో ఆయన మీకోసం కార్యక్రమం నిర్వహించి డిఆర్ఓ కే చంద్రశేఖర రావు, కె ఆర్ ఆర్ సి డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, అదనపు ఎస్పి వివి నాయుడు, బందరు ఆర్టీవో కే స్వాతితో కలిసి వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చిన ప్రజల వద్ద నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ వచ్చిన అర్జీలను పరిశీలించి జాప్యం చేయకుండా సకాలంలో అర్జీదారునికి నాణ్యమైన పరిష్కారం చూపాలన్నారు. కోర్టు పెండింగ్ కేసులపై శాఖల వారీగా సమీక్షిస్తూ ఆయా శాఖలకు సంబంధించిన కేసులకు వెంటనే కౌంటర్ దాఖలు చేయాలని, భవిష్యత్తులో న్యాయపరమైన ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు ముందుగానే స్పందించాలని ఈ సందర్భంగా ఆయన అధికారులకు సూచించారు. డిఆర్ఓ చంద్రశేఖర రావు మాట్లాడుతూ కలెక్టరేట్ లోని వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వ వాహనాలు ఎంతోకాలంగా నిరుపయోగంగా పడి ఉన్నాయని అట్టి వాహనాలను గుర్తించి, ఫిట్నెస్ రిపోర్టు సమర్పించాలని రవాణా శాఖ అధికారికి సూచించారు. రిపోర్టు ఆధారంగా పనికిరాని వాహనాలకు స్క్రాప్ కోసం బహిరంగ వేలం వేయడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు వివిధ శాఖల్లోని పాత రికార్డులను గుర్తించి నివేదికను తయారు చేయాలని, అందులో పనికిరాని రికార్డులను నిబంధనల ప్రకారం నిర్మూలించాల్సి ఉంటుందన్నారు. పాత రికార్డుల నిర్మూలన ప్రక్రియ మొత్తాన్ని రికార్డుతో పాటు వీడియో చిత్రీకరణ చేయాల్సి ఉంటుందని, ఈనెల 15 కల్లా అది పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

మీకోసం కార్యక్రమంలోని కొన్ని అర్జీల వివరాలు:పుట్టుకతో వికలాంగుడనైన తనకు రేషన్ కార్డు మంజూరు చేయాలని గూడూరు మండలం కలపటం గ్రామానికి చెందిన మాదాసు రమేష్ అర్జీ ద్వారా విన్నవించుకున్నారు. తన భర్త మరణాంతరము వారసత్వంగా పొందిన భూమిని తన ఇద్దరు కుమారులతో పాటు తాను భాగాలుగా పంచుకున్నామని, అయితే తనకు వాటాగా వచ్చిన భూమిని తన పెద్ద కుమారుడు ఇతరులతో కలిసి తనను మోసం చేసి, అక్రమంగా 0.21 సెంట్ల భూమిని రిజిస్ట్రేషన్ చేసుకున్నాడని, వారిపై తగిన చర్యలు తీసుకొని భూమిని ఇప్పించవలసిందిగా కంకిపాడు మండలం వేల్పూరు గ్రామానికి చెందిన పలగాని శశిరేఖ అర్జీ సమర్పించారు. తన వయస్సు 83 సంవత్సరాలు అని, ఆస్తులు కోసం వృద్ధుడనని కూడా చూడకుండా తన కూతుళ్లు కొడుకులు తనను చిత్రహింసలకు గురి చేస్తూ తరచుగా తనపై దాడి చేస్తున్నారని వారి నుండి రక్షణ కల్పించాలని, కృత్తివెన్ను మండలం వర్లగొందితిప్ప గ్రామానికి చెందిన జల్లా కుటుంబరావు అర్జీ ద్వారా విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో కే కన్నమనాయుడు, వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

నీటి సంఘాల ఎన్నికల్లో-సహకార సంఘాల బ్యాంకులలో జనసేన ప్రాతినిధ్యం బలంగా ఉంటుంది-అక్కల గాంధీ

రెడ్డిగూడెం డిసెంబర్ 2 (వార్తా ప్రభ ప్రతినిధి)స్థానిక జనసేనపార్టీ కార్యాలయంలో జనసేనపార్టీ మండల అధ్యక్షులు చాపలమడుగు కాంతారావు ఆధ్వర్యంలో జనసేనపార్టీ రెడ్డిగూడెం మండల మరియు గ్రామ నాయకులు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశానికి జనసేనపార్టీ రాష్ట్ర అధికారప్రతినిధి మరియు మైలవరం నియోజకవర్గ ఇన్చార్జ్ అక్కల రామ్మోహన్ రావు(గాంధీ)ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సమావేశంలో గాంధీ మాట్లాడుతూ త్వరలో జరగనున్న నీటి సంఘాల ఎన్నికల్లోను ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఎన్నికల్లో జనసేన ప్రాతినిధ్యం బలంగా ఉండాలని దీనికి నాయకులంతా సమాయత్తం కావాలని సూచించారు.ప్రాథమిక సహకార సంఘాల బ్యాంకులు నామినేటెడ్ అయిన ఎలక్షన్ అయినా జనసేనపార్టీ ప్రతినిత్యం బలంగా ఉంటుందని తెలిపారు. మండల అధ్యక్షులు కాంతారావు మాట్లాడుతూ వివిధ గ్రామాల్లో ఉన్నటువంటి చెరువులు,కాలువలు ఆయకట్టు ప్రాంతంలో భూములున్నటువంటి జనసైనికులను నీటి సంఘాల ఎన్నికల్లో ప్రాతినిధ్యం వహించేలా నాయకులు కృషి చేయాలని పిలుపునిచ్చారు.కూటమి ప్రభుత్వంలో జనసేనకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని ఎన్డీఏ నాయకులను కోరమన్నారు.నిబద్ధతతో పనిచేసిన జనసైనికులకు న్యాయం జరగాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు పాములపాటి సుందరరామిరెడ్డి,నాయకులు క్రాంతిబాబు,కొండపల్లి మణికంఠ, పడిశాల రమేష్,గంగాధర్,సాంబశివరావు,రామకృష్ణ, సుభానీ,సురేష్,కొండలరావు,గురుప్రియతం, వేణు,సుధీర్,ప్రవీణ్,పీనానాయక్,ప్రవీణ్,బాబు తదితరులు పాల్గొన్నారు.

వడ్డెర సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటు

ఇబ్రహీంపట్నం డిసెంబర్ 02 (వార్తా ప్రభ ప్రతినిధి):కొండపల్లి మున్సిపాలిటీ వడియరాజుల సంక్షేమ సంఘం కార్యవర్గ నియామకం ఆదివారం నాడు ఘనంగా నిర్వహించారు.ముత్తవరపు కల్యాణ మండపంలో ఏర్పాటుచేసిన సర్వసభ్య సమావేశంలో నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎం ఎల్ సి చంద్రగిరి యేసు రత్నం,నందిగామ మున్సిపాలిటీ చైర్మన్ ఓర్సు లక్ష్మి జ్వాలా,గండికోట సీతయ్య,అంబపురం సర్పంచ్ రాయపాటి అరుణ ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వడియారాజులు సంఘం అధ్యక్షులు వేముల బేబీ,ఉద్యోగ సంఘం అధ్యక్షులు తన్నీరు శ్రీనివాసు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రం లో 45లక్షల జనాభా కలిగిన వడ్డెర కులం గా ఉన్న వడ్డెరలు ఉన్నారని,విద్య,ఉద్యోగం మరియు రాజకీయ రంగాలలో కీలక పాత్ర పోషించాల్సిన వడ్డెర సామాజిక వర్గం వెనుకపడి ఉందన్నారు.బి సి కార్పొరేషన్ లో వడ్డెరలకు ప్రత్యేక స్థానం కల్పించి,రాష్ట్రం లో ఇప్పటివరకు ఒక్క వడ్డెర కమ్యూనిటీ హాల్ కూడా లేకపోవడం బాధాకరం అన్నారు. నూతన అధ్యక్షుడిగా ఇర్ల దుర్గారావు,కార్యదర్శి గా కుంచం శివ, ఉపాధ్యక్షుడిగా వేముల కృష్ణ,వర్కింగ్ ప్రెసిడెంట్ గా బొంత బాబు,కోశాధికారి గా బాజీ, ఈ కార్యక్రమంలో స్థానిక వడ్డెర కులస్తులు వేముల నాగరాజు,బండారు నాగేంద్ర,వైస్ ప్రెసిడెంట్,చల్ల దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

బిజెపి మరింత బలోపేతాని నాయకత్వ మార్పులు

రిటర్నింగ్ అధికారి సూర్యనారాయణ రాజు

విజయవాడ పశ్చిమ డిసెంబర్ 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)భారతీయ జనతా పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా జిల్లాలో త్వరలో నాయకత్వ మార్పులు జరగనున్నాయని బిజెపి సంస్థాగత ఎన్నికల రిటర్నింగ్ అధికారి సూర్యనారాయణ రాజు అన్నారు.ఎన్టీఆర్ జిల్లా బిజెపి సంఘటన పర్వ్ నేతలు, మండల అధ్యక్షులు, ముఖ్య నేతలతో భవానిపురం లోని ఎన్డీఏ కార్యాలయంలో సోమవారం సమావేశం నిర్వహించారు. ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సూర్యనారాయణ రాజు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రాబోయే రోజుల్లో భారతీయ జనతా పార్టీకి సంబంధించి జిల్లాలో కీలక నియామకాలు జరుగుతాయన్నారు. బూత్ స్థాయి, మండల, జిల్లా స్థాయిలలో జరిగే అధ్యక్ష ఎన్నికల గురించి సమావేశంలో చర్చించారు.కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి బిజెపి కార్యకర్త ప్రజలకు వివరించాలన్నారు. పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు నూతన కమిటీలు దోహదం చేస్తాయన్నారు. కార్యక్రమంలో బిజెపి నేతలు అడ్డూరి శ్రీరామ్, మాదల రమేష్, ముప్పల వెంకటసుబ్బయ్య, ఉప్పలపాటి శ్రీనివాసరాజు, షేక్ బాజీ, బి ఎస్ కే పట్నాయక్, గుడివాడ నరేంద్ర రాఘవ, కోలపల్లి గణేష్, బోగవల్లి శ్రీధర్, పైలా సురేష్, మహిళా మోర్చా అధ్యక్షురాలు బొమ్మదేవర రత్నకుమారి మండల నియోజకవర్గ బిజెపి నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధికి సహకరించండి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హైదరాబాదులో కలిసిన ఎమ్మెల్యే యశస్విని రూన్సీ రెడ్డి

తొర్రూర్ డిసెంబర్ 2 (వార్తా ప్రభ)తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, సోమవారం హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిసి, పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధికి సహకరించాలని పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి అనుమాండ్ల రూన్సీ రాజేందర్ రెడ్డిలు కోరారు. గత కొంతకాలంగా నియోజకవర్గ విద్యా వైద్యం ఉపాధి రంగాలలో వెనుకబడి ఉందని, పెండింగ్లో ఉన్న పనులు కాలువలు రోడ్ల మరమ్మతు మార్కెట్ల అభివృద్ధికి చేతనందించాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రిని కోరారు. ఆయన సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధికి కావాల్సిన నిధులను ఏర్పాటు చేస్తానని, హామీ ఇచ్చినట్టు తెలిపారు.

వాటర్ వర్క్ జిఎంతో ఎమ్మెల్యే సమన్వయ సమావేశం

మల్కాజిగిరి డిసెంబర్ 2 (వార్తా ప్రభ ప్రతినిధి) మల్కాజిగిరి వాటర్

వర్క్ జి. యం, సికింద్రాబాద్ జి. యంలతో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిసమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని హిల్టాప్ కాలనీ, రామాంజనేయ నగర్, అయ్యన్ నగర్,జే.ఎల్.ఎస్ నగర్, న్యూ వేంకటేశ్వర నగర్ నీటి సరఫరా సమస్యలకు పరిష్కారం చూపాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కోరారు. గతంలో మంచినీరు సరఫరా రోజు విడిచి రోజు రెండు గంటల పాటు ఉండేదని, ఇప్పుడు 7 రోజులకోసారి అది కూడా కేవలం అరగంట మాత్రమే సరఫరా ఉందని, ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరుతూ వాటర్ వర్క్ సమన్వయ సమావేశం లో రెండు శాఖల వాటర్ వర్క్ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే మారెడ్ పల్లి రిజర్వాయర్ ద్వారా,మహింద్రహిల్స్ ట్యాంక్ నుండి మంచినీరు సరఫరా ఏడు రోజులకోసారి, అరగంట సేపు వదిలితే ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, పరిస్థితి చలి కాలంలోనే ఈ విధంగా ఉంటే రానున్న వేసవి కాలంలో తీవ్రంగా మారుతుందని, గతంలో ఈ సమస్య పై వాటర్ వర్క్ యం.డి.అశోక్ రెడ్డిని కూడా కలవడం జరిగిందని, నిధుల కొరత తో రిజర్వాయర్ నుండి ప్రత్యేక పైపులైన్ ఏర్పాటు చేయలేక పోతున్నానమని యం.డి చెప్పారని, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం దొరికే వరకు రోజు విడిచి రోజు నీటి సరఫరా చేయాలని సమావేశంలో ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మేకల సునితా రాము యాదవ్, బి.ఆర్.ఎస్. నాయకులు పాల్గొన్నారు.

పోలీస్ కృష్ణయ్య సేవలు మరువలేనివి.

పోలీస్ కృష్ణయ్యకు ఘన నివాళి అర్పించిన ముదిరాజ్ సంఘం నాయకులు

శేరిలింగంపల్లి,డిసెంబర్ 2 (వార్తాప్రభ):పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ 15వ వర్ధంతి సందర్భంగా ఆదివారం మియాపూర్ డివిజన్ పరిధిలోని మియాపూర్ గ్రామం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో సంఘం పెద్దలు అయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం పెద్దలు మాట్లాడుతూ తెలంగాణ తొలి అమరుడు పోలీసు కిష్టయ్య సేవలు మరువలేనివని,అలాగే పోలీస్ కిష్టయ్య ఆశయ సాధనకు యువత కృషి చేయాలని ముదిరాజ్ సంఘ నాయకులు అన్నారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సభ్యులు విట్టల్ ముదిరాజ్,లక్ష్మణ్ ముదిరాజ్,బండారు మోహన్ ముదిరాజ్,బండారు మహేందర్ ముదిరాజ్,సురేష్ ముదిరాజ్,గుండె గణేష్ ముదిరాజ్,గుండె దయానంద ముదిరాజ్,శివరాజ్ మహేష్ ముదిరాజ్,ముదిరాజ్ నరేందర్ ముదిరాజ్,శ్రీనివాస్ ముదిరాజ్,కుమార్ ముదిరాజ్,విజయ్ ముదిరాజ్,సాయిలు ముదిరాజ్,జగన్ ముదిరాజ్,జితేందర్ ముదిరాజ్ లతో పాటు స్థానిక ముదిరాజ్ సోదరులు తదితరులు పాల్గొన్నారు

గురుకులాల అభివృద్ధి కోసం కృషి

కీసర, నాగారం, డిసెంబర్, 02:(వార్తా ప్రభ)నాగారంలోని మైనారిటీ గురుకుల పాఠశాల ను సందర్శించిన తెలంగాణ రాష్ట్ర మహిళ సహకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్ శ్రీమతి బండ్రూ శోభారాణి, టీ.పీసీసీ ఉపాధ్యక్షుడు,మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ లు మైనారిటీ గురుకులాల పాఠశాలను సందర్శించి అక్కడ అందుతున్న వసతులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపాలిటీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి,నాగారం మున్సిపాలిటీ వైస్ ఛైర్మెన్ మల్లేష్ యాదవ్, కౌన్సిలర్లు పంగ హరిబాబు,వెంకట్ రెడ్డి,అన్నం రాజ్ సురేష్, ముక్క శ్రీనివాస్ యాదవ్, సత్యం సాగర్, శ్రీనివాస్ మేత తదితరులు పాల్గొన్నారు.

అస్తమించిన విద్యా వెలుగు దిగ్గజం నెహ్రూ విద్యా సంస్థల వ్యవస్థాపక చైర్మన్ ఆదినారాయణ మృతి

కాకినాడ,డిసెంబర్ 2 (వార్తాప్రభ) : ఎందరో కరస్పాండెంట్స్ 55 సంవత్సరాలుగా మార్గదర్శకులుగా నిలిచి వేల మంది విద్యార్థులను తీర్చిదిద్దిన నెహ్రూ విద్యా సంస్థలు, ఎంఎస్ఎన్ విద్యా సంస్థల వ్యవస్థాపక చైర్మన్, రాష్ట్ర లీగల్ అడ్వైజర్ మతుకుమిల్లి శ్రీ విజయ్ తండ్రి ఆదినారాయణ ఆదివారం రాత్రి మరణించారు.1945 సంవత్సరంలో కోనసీమ జిల్లా అమలాపురం ప్రాంతంలో శారిపల్లి లంక గ్రామంలో సత్యనారాయణ, నరసమ్మ లకు జన్మించారు.ఆదినారాయణ విద్యాభ్యాసం అసంతరం కొంతకాలం ఉపాధ్యాయునిగా పనిచేసి 1972లో కాకినాడ అశోక్ నగర్ లో నెహ్రూ కాన్వెంట్ లో ప్రాథమిక పాఠశాల స్థాపించారు.ఇసుక ,కంకులు, మామిడి తోటలు గల ఆనాటి అశోక్ నగర్ లో నెహ్రూ కామెంట్ స్కూల్ మాత్రమే ఉండేది.అనంతరం నెహ్రూ ప్రాథమిక పాఠశాల, తదుప నెహ్రూ కాన్వెంట్ హై స్కూల్ గా అభివృద్ధి చేశారు. గ్రాంట్ ఇన్ ఎయిడ్ పాఠశాలగా 1982లో నెహ్రూ కాన్వెంట్ పాఠశాల అనుమతి పొందింది.ఈక్రమంలో రామారావు పేట, గంజాం వారి వీధిలో నెహ్రూ కాన్వెంట్ బ్రాంచి ప్రారంభించారు. సుమారు 60 పోస్టులతో 1999 రాష్ట్రంలోనే నెహ్రూ కాన్వెంట్ పాఠశాల ఖ్యాతి పొందింది. ఆదినారాయణ భార్య లక్ష్మి తులసి నెహ్రూ ఎయిడెడ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా ఉత్తమ సేవలందించి జాతీయస్థాయి అవార్డును అందుకున్న బహుముఖ ప్రజ్ఞాశాలి. తన తండ్రి పేరుతో 1984లో ఎంఎస్ఎన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ను స్థాపించగా,2000లో ఎమ్మెస్ నారాయణ జూనియర్ కాలేజ్ శ్రీ విజయ్ స్థాపించారు. కార్పొరేట్ ప్రమాణాలకు ధీటుగా అన్నివర్గాల ప్రజలకు ఉత్తమ విద్య బోధన అందించడమే ఆదినారాయణ లక్ష్యం రాష్ట్ర ప్రైవేటు విద్యా సంస్థల అసోసియేషన్ అధ్యక్షునిగా ఉంటూ పాఠశాలలోని బలోపేతానికి మేనేజ్మెంట్ ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించేందుకు నిర్విరామంగా కృషి చేశారు.ప్రభుత్వ బి ఎస్ ఎస్ స్కీమ్ ద్వారా గిరిజన విద్యార్థులకు ఉత్తమ విద్యా బోధన అందించేందుకు ఏమో ఆదినారాయణ కృషి చేశారు.పాత్రికేయ రంగంపై తనకున్న ఆసక్తితో 1992 ఏం ఆదినారాయణ శ్రీ అభయ దినపత్రికను ప్రారంభించి అనేక సంచలన వార్తలను ప్రచురించారు. ఆదినారాయణకు శ్రీ సత్యనారాయణ, శ్రీ విజయ్,శ్రీ కృష్ణ అను ముగ్గురు కుమారులు ఉన్నారు. శ్రీ విజయ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయవాదిగా ఉంటూ విద్యాపరమైన ఎన్నో కేసులు వాదించారు. ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ పాఠశాల ఫెడరేషన్ అధ్యక్షునిగా అడ్వైజర్ గా ఉంటూ ప్రైవేట్ విద్యాసంస్థలు నుంచి విద్యార్థులకు విద్యా ప్రదాత వందలాది మంది ఉపాధ్యాయులకు జీవనాభ్యుదయ ప్రదాత నేటి తరానికి విద్యారంగానికి స్ఫూర్తి ప్రదాతగా నిలిచారు.సీనియర్ విద్యావేత్త ఎం ఆదినారాయణ మృతి పట్ల రాష్ట్ర జిల్లా ప్రైవేట్ విద్యా సంస్థలు కరస్పాండెంట్లు, విద్యాశాఖ సిబ్బంది, పలువురు ప్రముఖులు తమ సంతాపం వ్యక్తం చేశారు. నేటి తరం యువతకు అలాగే దశాబ్దాల పాటు విద్యారంగానికి సేవలందించిన మతుకుమిల్లి ఆదినారాయణ మృతికి పలువురు తమ సంతాపం వ్యక్తం చేశారు.

మండల పరిధిలోని సమస్యల్ని వెంటనే పరిష్కరించండి - సిపిఎం నేత మాజేటి

కృత్తివెన్ను,డిసెంబర్ 2 (వార్తాప్రభ) : మండలంలో గల సమస్యల్ని పరిష్కరించాల్సిందిగా సిపిఎం పార్టీ బంటుమిల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కార్యదర్శి మాజేటి శివ శ్రీనివాసరావు బంటుమిల్లి మండల తాసిల్దార్ భరత్ రెడ్డి కి అర్జీ ని సమర్పించారు. ట్రాఫిక్ సమస్య చాలా తీవ్రంగా ఉందని దానిని పరిష్కరించుటకు బైపాస్ రోడ్డు ని విస్తరణ చేయాల్సిందిగా కోరారు. మరియు జగనన్న కాలనీలో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని, డ్రైనేజీ సమస్య శాశ్వత పరిష్కారం కోసం ముందడుగు వేయాలని తేమశాస్త్రంతో సంబంధం లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేసి వెంటనే 48 గంటల్లో రైతుకు నగదును అందించాల్సిందిగా డిమాండ్ చేస్తూ అర్జీ పత్రాన్ని ఎమ్మార్వో కు మండల సిపిఎం కార్యదర్శి మాజేటి శివ శ్రీనివాస్ రావు సిపిఎం పార్టీ నాయకుల సమక్షంలో సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజేటితో పాటు మండల కమిటీ సభ్యులు లంకదాసుల అజయ్ ఘోష్, బొడ్డు నాగరాజు, పొదిలి వెంకన్న, వెంట్రపాటి రాంబాబు, వెంట్రపాటి శ్యాము, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు గొరిశెట్టి నాగేశ్వరరావు, వంగల రాజు తదితరులు పాల్గొన్నారు.

గొల్లపల్లి గ్రామములో జరిపిన దాడులు

నూజివీడు,డిసెంబర్ 2 (వార్తాప్రభ) : నూజివీడు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ నందు ఏలూరు జిల్లా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్, శ్రీలత ఏలూరు జిల్లా అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్, ఏలూరు నాగ ప్రభు కుమార్ మరియు ఏలూరు జిల్లా డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఆఫీసర్, అవులయ్య వారి ఆదేశాల మేరకు నూజివీడు మండలం గొల్లపల్లి గ్రామములో జరిపిన దాడులలో 05 లీటర్ల నాటు సారాయిని స్వాదిన పరచుకొని నేర స్తలము నుండి పారిపోయిన కందుల సాంబ శివ రావు తండ్రి వెంకటేశ్వర రావు పై కేసు నమోదు చేసినట్లు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మస్తానయ్య తెలిపినారు. నూజివీడు ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని ఆగిరిపల్లి, నూజివీడు, ముసునూరు, చాట్రాయి మండలంలో బెల్ట్ షాపులు నిర్వహించే వారి పైన, నాటు సారాయి తయారుచేసిన, అమ్మిన కలిగి ఉన్న నేరమని నాటు సారా తయారీకి ఉపయోగించే నల్ల బెల్లం సప్లై చేసే బెల్లం వ్యాపారుల పైన మరియు నాటు సారాయి తయారీకి ఉపయోగించే బెల్లపు ఊట కలిగి ఉన్న భూ యజమానుల పైన కూడా కేసులను నమోదు చేస్తామని, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ యొక్క ఫోన్ నెంబర్ 9949539933కు సమాచారం తెలియ చేసిన వెంటనే చర్యలు తీసుకుంటామని సమాచారం అందించిన వారి యొక్క వివరాలను గోప్యంగా ఉంచుతామని ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ తెలియ చేసినారు.

జవహర్ నవోదయ విద్యాలయంలో ఆనందంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

హనుమాన్ జంక్షన్,డిసెంబర్ 2 (వార్తాప్రభ) : కృష్ణా జిల్లా వేరలేరు నందు ఉన్న జవహర్ నవోదయ విద్యాలయంలో ఈరోజు ఆనందంగా పూర్వ విద్యార్థన జరిగింది. ఈ సభకు వేములపల్లి శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా విచ్చేసి తమ ఉపన్యాసంలో విద్యార్థులు ఆడుతూ పాడుతూ గోల చేస్తూ ఉంటేనే వారి యొక్క మానసిక శారీరిక వికాసాలు జరుగుతాయి అని విద్యార్థులని ఉద్దేశించి ప్రసంగించారు. విద్యాలయ ప్రిన్సిపల్ శ్రీ శ్రీనివాసరావు ఈ సంవత్సరం జరిగినటువంటి విద్యాలయ వికాస కార్యక్రమాలన్నీ సభకు వివరిస్తూ పూర్వ విద్యార్థులే భావి విద్యార్థులకు దిశ నిర్దేశం చేయటంలోనూ వారి భవిష్యత్తును తీర్చిద్దటం లోను ప్రత్యేక పాత్రని పోషిస్తారని చెప్పారు. ఈ సభలో స్థల దాతలు శ్రీయుతులు దోనవల్లి రామారావు చేతులు మీదిగా పూర్వ విద్యాయయ్క సంవత్సరం లో అత్యధిక మార్కులు సంపాదించినటువంటి ప్రతిభావంతులైన విద్యార్థులను, పూర్వ విద్యార్థులతో పాటు కలిసి బహుమతులు అందజేశారు. పూర్వ విద్యార్థుల సంఘం ప్రతినిధులు తమ భావి కార్యక్రమాలను ఉద్దేశించి ప్రసంగిస్తూ క్రమశిక్షణ కలిగి మంచి మార్కులు సంపాదించుకునేటువంటి ప్రతిభావంతులను వారికి విద్యాపరంగాను మరియు ఆర్థికంగాను సహాయం చేయగలం అని తెలియజేయడం జరిగింది. ఈ సమ్మేళనంలో సుమారు పూర్వ విద్యార్థులు 100 మంది పాల్గొనడం జరిగింది. ఈ సభ విద్యాలయ తరఫున అందించినటువంటి విందు భోజనాలతో ఎంతో ఘనంగా ముగిసిందిని విద్యాలయ ప్రిన్సిపల్ శ్రీ శ్రీనివాసరావు పత్రిక ముఖంగా తెలియజేయడం జరిగింది.

డైట్ ప్రిన్సిపాల్స్ గా(జిల్లా విద్యా శిక్షణా సంస్థలు) సీనియర్ డైట్ లెక్చరర్ ల ను నియమించాలి

- నిబంధనలకు విరుద్ధంగా ఉన్న వారిని రివర్ట్ చేయాలి
- నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ విజ్ఞప్తి

విజయవాడ,డిసెంబర్ 2 (వార్తాప్రభ) : "జిల్లా విద్యా శిక్షణా సంస్థలు"(డైట్) ప్రిన్సిపాల్స్ గా సీనియర్ డైట్ లెక్చరర్ ల ను నియమించాలని రాష్ట్ర విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ కి లేఖ ద్వారా విజ్ఞప్తి చేసినట్లు నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష ,కార్యదర్శులు కరణం హరికృష్ణ, మాగంటి శ్రీనివాసరావు లు తెలిపారు. ఆ పోస్టులలో నిబంధనలకు విరుద్ధంగా ఉన్న వారిని రివర్ట్ చేయాలని మనవి చేశారు.ఎం. హెచ్ .ఆర్. డి, ఎన్. సి. టి. ఇ, ఎన్. సి .ఇ .ఆర్ .టి నిబంధనలు అమలు చేయాలని కోరారు.1986 నూతన జాతీయ విద్యా విధానం ఆధారంగా "జిల్లా విద్యాశిక్షణ సంస్థలు"(డైట్) ఏర్పాటు కాబడి ఎం.హెచ్ .ఆర్. డి, ఎన్. సి. టి. ఇ, ఎన్. సి .ఇ .ఆర్ .టి తదితర కేంద్ర ప్రభుత్వ సంస్థలచే నిబంధనలు/ నియమాలు రూపొందించబడి అమలు జరుగుతున్నాయని చెప్పారు. ఆ నియమాల నందు స్టాప్ పాటర్న్, విద్యార్హతలు వివరించబడ్డాయని వివరించారు.ఒక డైట్ కళాశాల నందు ఒక ప్రిన్సిపాల్, సీనియర్ లెక్చరర్లు ఏడుగురు, లెక్చరర్లు 17 మంది చొప్పున ఉండాలని నిర్దేశించబడి ఉందన్నారు. డైట్ ప్రిన్సిపాల్ పోస్టు కేవలం ప్రమోషన్ ద్వారానే నింపబడాలి. డైరెక్ట్ రిక్రూట్మెంట్ ఉండదు. ఫీడర్ కేటగిరీ అయిన సీనియర్ లెక్చరర్లు డైట్ ప్రిన్సిపాల్ పోస్టుకు అర్హులు. వీరికి కనీస అర్హత పోస్ట్ గ్రాడ్యుయేషన్ తో పాటు ఎం.ఇ.డి ఉండాలని విశదీకరించారు. అయితే పలువురు అధికారులకు తప్పుడు సలహానిస్తూ.. నిబంధనలకు విరుద్ధంగా డైట్ ప్రిన్సిపాల్ పోస్టులకు ఫిడర్ కేటగిరి వారిని కాకుండా ఇతరులతో నింపడం జరిగిందని చెప్పారు. జీతం కోసం మాత్రమే అంటూ సర్దుబాటు చేయడం అశాస్త్రీయం, నిబంధనలకు వ్యతిరేకమని విశ్లేషించారు. డైట్ ను బలోపేతం చేయడం ద్వారా, నాణ్యమైన ఉపాధ్యాయులు రూపొందించబడటం ద్వారా, తరగతి గదులలో నాణ్యమైన విద్య అందించబడుతుంది. ఉన్నత సమాజం రూపొందించబడుతుందని తెలిపారు. కావున డైట్ ప్రిన్సిపాల్ గా ఫీడర్ కేటగిరి వారిని (సీనియర్ డైట్ లెక్చరర్ లను) తీసుకోవాలని,ఎం. హెచ్ .ఆర్. డి, ఎన్. సి. టి. ఇ, ఎన్. సి .ఇ .ఆర్ .టి నిబంధనలు పాటించాలని విన్నవించారు .సంబంధం లేని ఇతరులను/అర్హులు కానివారిని వెంటనే డైట్ ప్రిన్సిపాల్ పోస్టుల నుండి తొలగించాలని విజ్ఞప్తి చేశారు "జిల్లా విద్యా శిక్షణ సంస్థ"లను బలోపేతం చేయాలని, విద్యారంగ పరిరక్షణ కు తోడ్పడాలని అభిలాషను వ్యక్తం చేశారు.

ఉత్తమ బ్లడ్ బ్యాంకుగా రెడ్ క్రాస్ కు పురస్కారం

కాకినాడ,డిసెంబర్ 2 (వార్తాప్రభ) : ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ లో జరిగిన కార్యక్రమంలో గత రెండు దశాబ్దాలుగా జిల్లా ప్రజలకు సురక్షిత రక్తాన్ని అందిస్తూ సేవలను అందిస్తున్న రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకు కు ఉత్తమ బ్లడ్ బ్యాంకు పురస్కారాన్ని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి రెడ్ క్రాస్ చైర్మన్ వై .డి. రామా రావు కు అంద చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ హెచ్ఐవి ఎయిడ్స్ బాధితులకు రెడ్ క్రాస్ చేస్తున్న సేవలను ప్రశంసించారు.కలెక్టర్ ఒఎన్ జీసిసంస్థ రెడ్ క్రాస్ ద్వారా అంద చేసిన పౌష్టికాహార కిట్లను ఎయిడ్స్ బాధితులకు అందచేశారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, డిఎంహెచ్వో నరసింహ నాయక్, అడిషనల్ డిఎంఅండ్ హెచ్ వో డా.ఆర్.రమేష్ సిపిఎం, శైలజ తదితరులు పాల్గొన్నారు.

యాదవ అన్నదాన సత్రం లో ఉచిత మెగా వైద్య శిబిరం

శ్రీశైలం, డిసెంబర్ 2 (వార్తాప్రభ) : శ్రీశైలం యాదవ అన్నదాన సత్రం ఆవరణలో బిసీ నేత పిన్నిక లక్ష్మీ ప్రసాద్ యాదవ్ మరియు వారి మిత్ర బృందం ఆధ్వర్యంలో భారీగా ఉచిత మెగా వైద్య శిబిరం జరిగింది. ఈ ఉచిత మెగా వైద్య శిబిరాములో 400 పైచిలుకు రోగులను పరీక్షించి ఉచితంగా మందులను పంపిణీ చేయడం జరిగింది. ఈ వైద్య శిబిరం కు సుమారు లక్ష రూపాయల వరకు ఖర్చు అయినప్పటికీ తము పొందిన ఆనందం చెప్పనలివి కానిదని ఈ సందర్భంగా పిన్నిక లక్ష్మి ప్రసాద్ యాదవ్ పేర్కొన్నారు. తమదో గొప్ప కార్యక్రమం చేసాము, ఏదో సాధించామని చెప్పడం లేదనీ, సమాజానికి ఉన్నదాంట్లో కొంతైనా ఖర్చు పెట్టే ఉద్దేశంతో వీలున్నప్పుడల్లా ఇలాంటి చిన్న చిన్న కార్యక్రమాలు చేయడానికి మా మిత్ర బృందం ముందుకు నడుస్తూ ఉంటుందనీ పి. ఎల్.పి పేర్కొన్నారు. అందులో భాగంగా మాత్రమే వివిధ ప్రాంతాల్లో చేస్తున్నటువంటి సేవలు మన యాదవ సత్రంలో ఎందుకు చేయకూడదనే ఆలోచనతో, అత్యంత వెనుకబాటుతనముండి వైద్యం తక్కువగా అందుబాటులో ఉన్నటువంటి పరిస్థితులను గమనించిన తాను , తన మిత్రులతో మాట్లాడి తలా ఒక చేయి వేసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించమని వారు పేర్కొన్నారు. తమకు ఎంతగానో సహకరించినటువంటి గుడివాడ కార్తిక్ యాదవ్ , విశాఖపట్నం లాయర్ రాంబాబు యాదవ్, మంగళగిరి కూరాకుల బాపయ్య యాదవ్, కాంట్రాక్టర్ బాబు యాదవ్, పొన్నూరు అనిల్ యాదవ్ సహకారం కడు అభినందనీయమన్నారు. అదేవిధంగా డాక్టర్లు గానీ, ల్యాబ్ టెక్నీషియన్ గాని, ఇఎన్టి టెక్నీషియన్ కానీ, కంటి వైద్య టెక్నీషియన్ కానీ, స్త్రీ వైద్య నిపుణులు కానీ ఇచ్చినటువంటి సహకారం అనన్య సామాన్యమైందని చెప్పక తప్పదన్నారు ఏం.టి. టెక్నీషియన్ పొట్టెంద్ల బసవ–య్య యాదవ్ సూచన మేరకు కరపత్రాన్ని ముద్రించేటప్పుడే ఎవరైనా సరే పుట్టు మూగ పిల్లలు ఉంటే ఈ శిబిరానికి తీసుకొని రావలసిందిగా ప్రత్యేకమైన చికిత్సల గురించి సలహాలు సూచనలు చేస్తామని ప్రచురించామన్నారు.అనూహ్యంగా మా కృషి ఫలించి సున్ని పెంట గ్రామానికి చెందిన ఒక మహిళ తన కుమార్తెకు మాటలు రాకపోవడం కాలు రెండు చచ్చు బారిపోయే ఉండడం వంటి సమస్యలతో మన శిబిరానికి రావడంతో బసవయ్య ఆ పాపను పరీక్షించి తల్లిని పరీక్షించి వారికి ప్రత్యేకమైనటువంటి వైద్య సహాయం అందించే వారి యొక్క సమాచారాన్ని తెలియపరచడం జరిగిందన్నారు. రెండు కాళ్లు పనిచేయని పరిస్థితుల్లో ఉన్నటువంటి సదరు బాలిక వైద్యం కోసం తిరుపతిలో ఉన్నటువంటి బర్డ్ హాస్పిటల్ కి వెళ్తే ఆ పాపకు ఉపయోగకరంగా ఉంటుందని విషయాన్ని తెలుసుకొని నేను ఈరోజు పొదుట తిరుపతిలో ఉన్నటువంటి పెద్దలు వయోవృద్ధుల ఆశ్రమాన్ని నిర్మిస్తున్నటువంటి వారిలో ఒకరైన వెంకట ముని యాదవ్ ని సంప్రదించి ఆ పాప దినస్థితి గురించి చెప్పడం దానికి వారు స్పందించి తిరుపతికి పంపితే బర్డ్స్ హాస్పిటల్ లో ఉన్నటువంటి జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు అన్నా రామచంద్రయ్య యాదవ్ కుమారులు బర్డ్స్ లో వైద్యులు గా ఉన్నారని తాను దగ్గర ఉండి అన్ని విషయాలు చూసుకుంటానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు.... ఇది ఎంతో ఆనందించదగ్గ విషయమని పేర్కొన్నారు. ఈ ప్రోగ్రాం ద్వారా ఎంతోమందికి మన శక్తి మేరకు సహాయపడిన ఈ పాప విషయంలో మాత్రం పెద్ద స్థాయిలో తగు రీతిలో సహాయం చేయడానికి నేను తన మిత్రుడు బృందం అందరం కూడా తీర్మానించుకున్నామని ఈ సందర్భంగా అందరికీ తెలియజేస్తూ, మేము చేసిన ఈ పనిని భుజం తట్టి ప్రోత్సహించమని మాత్రమే కోరుతున్నాట్లు తెలిపారు. కొందరు ఏ పని పాట లేక ఎవరో ఒకరిని విమర్శిద్దాం అని ఆలోచన చేసుకునే వారు ఇటువంటి పనులు చేసే వారితో కలిసి ఉడతా సాయంగా నైనా సేవా భావాన్ని పెంపొందించుకొని సమాజ సేవ కోసం తమ జీవితంలో కొంత భాగాన్ని కేటాయించమని పి.ఎల్.పి. కోరారు. ఈ శిబిరం లో పాల్గొన్న వైద్య బృందానికి పి.ఎల్.పి. ధన్యవాదాలు తెలిపారు.

సీజ్ ది షిప్ అని ఆదేశించడం హాస్యాస్పదం-బడే గౌతమ్

అవనిగడ్డ,డిసెంబర్ 2 (వార్తాప్రభ) : కాకినాడ యాంకరేజ్ పోర్ట్ లో వెస్ట్ ఆఫ్రికాకు చెందిన 'స్టెల్లా ఎల్ పనామా' షిప్ ను సందర్శించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సీజ్ ది షిప్ అంటూ అధికారులను ఆదేశించటం హాస్యాస్పదమని యువ న్యాయవాది, వైకాపా సానుభూతిపరులు బడే గౌతమ్ అన్నారు. నౌకను మరియు అందులోకి లోడ్ అవుతున్న బియ్యాన్ని తనిఖీ చేయడానికి పోర్ట్ అధికారులు అనుమతించడం లేదు అని డిప్యూటీ సిఎం పవన్ అన్నారన్నారు. పత్రాలు, అందులో లోడ్ అవుతున్న 38000 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని సరిచూసుకునేందుకు ఓడలోకి వెళ్లాలనుకున్నప్పుడు ఓడరేవుల శాఖ అధికారులు తనకు సహకరించకపోవడంతో ఓడను సీజ్ చేయాలని పవన్ కల్యాణ్ ఆదేశించారన్నారు. ఎటువంటి షిప్ అయినా సీజ్ లేదా డిటైన్ చేసే అధికారం భారత నావికాదళానికి చెందిన కమీషన్డ్ ఆఫీసర్ లేదా ఏదైనా ఓడరేవు అధికారి, పైలట్, హార్బర్ మాస్టర్, పోర్ట్ పరిరక్షణ లేదా కస్టమ్స్ కలెక్టర్ ఓడను అదుపులోకి తీసుకోవచ్చన్నారు. అడ్మిరల్టీ అధికార పరిధిని కలిగి ఉన్న హైకోర్టు నుండి ఓడను అరెస్టు చేసే ఉత్తర్వును పొందవచ్చునని దావా దాఖలు చేసే సమయంలో ఆ నౌక హైకోర్టు యొక్క ఆ రాష్ట్ర అధికార పరిధిలో ఉండాలన్నారు. పోర్ట్ సెంట్రల్ గవర్నమెంట్ పరిధిలో ఉంటుందని నౌకను డిటైన్ చేయమని అధికారులను ఆదేశించే అధికారం రాష్ట్ర ఉపముఖ్యమంత్రికి లేదన్నారు . కస్టమ్స్ నిబంధనల ప్రకారం రేషన్ బియ్యం స్మగ్లింగ్ వస్తువుల జాబితాలో లేదని మొదటి సారి ప్రజా ప్రతినిధి కావడంతో పవన్ కళ్యాణ్ కు ఇలాంటి విషయాల పట్ల అవగాహన లేకపోవటం సహజమని విషయ అవగాహన ఉన్న నేతలు తమ పార్టీ అధినేతకు సరైన సలహా సూచనలు అందించాలని బడే గౌతమ్ విజ్ఞప్తి చేశారు.

సారా విక్రయ దారులు అరెస్ట్

మైలవరం,డిసెంబర్ 2 (వార్తాప్రభ) : స్థానిక ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని రెడ్డిగూడెం మండలం రెడ్డిగూడెం గ్రామంలో సారా విక్రయ దారులను సోమవారం అరెస్టు చేసినట్లు ఎక్సైజ్ సీఐ జె.శ్రీనివాస్ తెలిపారు.రెడ్డిగూడెం గ్రామానికి చెందిన చాట్ల బండయ్య అనే వ్యక్తి సారా అమ్ము తుండగా అరెస్ట్ చేశామని అతనివద్ద ఉన్న 4 లీటర్ల సారా సీజ్ చేసినట్లు తెలిపారు.అలాగే ఒక పాత కేసులో అరెస్ట్ చేయవలసిన ముద్దాయి కోమటి గోపయ్య ను అరెస్ట్ చేసి రిమాండ్ (జైలు) కి పంపించడం జరిగిందన్నారు. ఈ దాడుల్లో ఎస్ ఐ దుర్గా ప్రసాద్,హెచ్ సి లు కుమారస్వామి,నాగరాణి, సిబ్బంది రమేష్, సాయికృష్ణ , రాజకుమార్ పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందించారు..

నూజివీడు,డిసెంబర్ 2 (వార్తాప్రభ) : నూజివీడు ఆర్జీయూకేటీ పరిధిలోని శ్రీకాకుళం క్యాంపస్ విద్యార్థులు ప్రజా యాప్ కు సాఫ్ట్ వేర్ ఇంజనీర్లుగా ఆరు నెలలపాటు ఇంటర్న్ షిప్ చేసేందుకు ఎంపికైనట్లు ట్రిపుల్ ఐటి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎస్ అమరేంద్ర కుమార్ తెలిపారు. శ్రీకాకుళం క్యాంపస్ లో కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగంలో నాలుగవ సంవత్సరం చదువుతున్న బి సంజయ్, ఎం భవ్యశ్రీలు సర్కిల్ యాప్ ఆన్లైన్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ కు ఎంపిక కాబడి, నెలకు 30,000 స్కాలర్షిప్ పొందనున్నట్లు ఆయన తెలిపారు. ఇంటర్న్ షిప్ పూర్తి చేసిన అనంతరం వారు ఇరువురు బెంగళూరులో సాఫ్ట్వేర్ ఇంజనీర్లుగా నియమింపబడటంతో పాటు సంవత్సరానికి 16 లక్షలు జీతం అందుకోనున్నారని అమరేంద్ర కుమార్ తెలిపారు. ఈ ఘనత సాధించిన విద్యార్థులను రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎస్ అమరేంద్రకుమార్, సెంట్రల్ డీన్ డి.శ్రావణి, డిప్యూటీ అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఎస్ సతీష్కుమార్, ఇతర ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులను అభినందించారు.

టీడీపీ సభ్యత్వ నమోదు వేగవంతం చేయాలి

- టిడిపి మండల అధ్యక్షులు బండే శ్రీనివాసరావు

కోడూరు, డిసెంబర్ 2 (వార్తాప్రభ) : తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం సభ్యత్వ నమోదు త్వరగా పూర్తి చేయాలని అందుకు ప్రతి గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు సహకరించాలని కోడూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బండే శ్రీనివాసరావు పిలుపునిచ్చారు ఈరోజు తెలుగుదేశం పార్టీసభ్యత్వ నమోదు కార్యక్రమం యువ నాయకుడు దావుమల్లి ఆధ్వర్యంలో కోడూరు మెరకగొడపాలెం లో జరిగింది. ఈ కార్యక్రమంలో కోడూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బండే శ్రీనివాసరావు మండల నాయకులతో కలిసి పాల్గొని తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు యొక్క ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. గోగినేని సోమశేఖర రావు, పిల్లి మల్లికార్జునరావు, పూతబోయిన శ్రీనివాసరావు, కొక్కిలిగడ్డ జాన్ విల్సన్ అప్పికట్ల రవీంద్రబాబు, దావు మల్లీ ,చింతల రమేష్, యార్లగడ్డ రమణ, గుడివాక జనార్ధన్, అద్దంకి ఏడుకొండలు, చలపాటిశంకర్ ,దావు పాండురంగారావు, ప్రసాద్, పీత ఏడుకొండలు, అద్దంకి గోవర్ధన్, అద్దంకి నాగబాబు, అద్దంకి గంగాధర్ రావు, బెల్లంకొండ శ్రీ–ను, పరిసే దివాకర్, బండే వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా యాదవుల కార్తీక మాస వన భోజనాలు

- నక్క ఉమేష్ యాదవ్, నక్క శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహణ
- ముఖ్య అతిథిగా హాజరైన బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్

హైదరాబాద్,డిసెంబర్ 2 (వార్తాప్రభ) : తెలుగు రాష్ట్రాల్లో కార్తీక మాస వనభోజనాల సందడి కొనసాగుతుంది. కార్తీక మాసంలో ప్రత్యేక పూజలతో పాటు వనభోజనాలకు చాలా ప్రాము–ఖ్యత ఉంది. ఆదివారం వనస్థలిపురం జింకల పార్కులో నక్క ఉమేష్ యాదవ్, నక్క శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీక మాస వనభోజనాలు, వివాహ పరిచయ కార్యక్రమానికి యాదవ ఉద్యోగులు, రాజకీయ నాయకులు, యాదవులు జిల్లా వ్యాప్తంగా భారీ సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, బీసీ ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్, తెలంగాణ రాష్ట్ర భవన నిర్మాణ కార్మిక సంఘాల జేఏసీ అధ్యక్షులు బి.అనంతయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వాహకులు నక్క ఉమేష్ యాదవ్, నక్క శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ..కార్తీక మాస వనభోజనాలు కార్యక్రమం నిర్వహించడం చాలా ఆనందంగా ఉందన్నారు. అదే విధంగా తమ తల్లిదండ్రులు నక్క యాదగిరి స్వామి యాదవ్, నక్క వెంకటమ్మ యాదవ్ పేరు మీద ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ ఫౌండేషన్ ట్రస్ట్ ఏర్పాటు చేసి ఎంతో మంది పేద విద్యార్థుల విద్యకు ఆర్థిక సాయం అందిస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ ప్రాంత స్కూళ్లలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించడంతో పాటు పలు పాఠశాలలకు డిజిటల్ బోధన కోసం ప్రొజెక్టర్లు అందజేస్తున్

ఎయిడ్స్ బాధితుల్లో మనోధైర్యం నింపాలి

గుడివాడ,డిసెంబర్ 2 (వార్తాప్రభ) : ఎయిడ్స్ బాధితులలో మనో ధైర్యం నింపి వారికీ అండగా ఉండాల్సిన బాధ్యత సమాజంలోని ప్రతి వ్యక్తి పై ఉందని దివ్య డెంటల్ కేర్ విజయవాడ వైద్య నిపుణులు డా॥ సి.హెచ్. లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం పురస్కరించుకుని అక్కినేని నాగేశ్వర రావు కళాశాలలో ఎయిడ్స్ వ్యాధి పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎయిడ్స్ బాధితులు తరచూ రక్త హీనతకు గురవుతారని అన్నారు. ఎయిడ్స్ తో బాధ పడే వారికి ఏడాదికోసారి సిడి 4 పరీక్ష చేయించాలని దాని కౌంట్ 250 లోపు వుంటే వారికి చికిత్స ప్రారంభిస్తారని అన్నారు. నేడు ఎయిడ్స్ వ్యాధికి మంచి మందులు వచ్చాయని దీనివల్ల వాళ్ళ జీవిత కాలాన్ని పెంచుకోవచ్చని అన్నారు. ఎయిడ్స్ భాధితులను అంటారాని వారిగా చూడరాదని మరియు 2030 నాటికి ఎయిడ్స్ వ్యాధికి సరైన ఔషధం వస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల పాలకవర్గ ప్రెసిడెంట్ ఎల్.ఆర్.కె. ప్రసాద్, సెక్రటరీ & కరస్పాండెంట్ కె.ఎస్. అప్పారావు, ప్రిన్సిపాల్ డాక్టర్ పి జె యస్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ బి.ఎస్.ఎస్ పద్మజ, రెడ్ రిబ్బన్ క్లబ్ మరియు ఎన్.ఎస్.ఎస్. మెంబర్స్ వి. నాగేంద్ర కుమార్, ఎం. జేసుబాబు, ఎ. గ్రీష్మ, మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

వీ.కే.ఆర్ & వీ.ఎన్.బి ఇంజినీరింగ్ కళాశాలలో "రైనెక్స్ టెక్నాలజీస్" చే ప్రాంగణ ఎంపికలు

గుడివాడ,డిసెంబర్ 2 (వార్తాప్రభ) : స్థానిక వీ.కే.ఆర్, వీ.యన్.బి అండ్ ఏ.జి.కె కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ లో సోమవారం 'రైనెక్స్ టెక్నాలజీస్' హెచ్.ఆర్ మేనేజర్ అనిరుధ్ బీ.టెక్ ఆఖరి సంవత్సరం విద్యార్థులకు ప్రాంగణ ఎంపికలు చేపట్టారు. విద్యార్థులకు గ్రూప్ డిస్కషన్, వ్రాతపరిక్ష మరియు ఇంటర్వ్యూలను నిర్వహించారు. మొత్తం 180 మంది విద్యార్థులు పాల్గొనగా ఎలక్ట్రానిక్స్ విభాగం నుండి ఐదుగురు, కంప్యూటర్ సైన్సెస్ నుండి ఇరవై ఎనిమిది మంది, ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్ బ్రాంచ్ నుండి ఐదుగురు, ఎమ్.బి.ఏ నుండి ఒకరు, మొత్తం 30 మంది విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా॥ ఎస్.హెచ్.వి.ప్రసాదరావు తెలిపారు. ఈ విద్యార్థులు త్వరలో బెంగుళూరులో ఉద్యోగ బాధ్యతలు చేపడతారు. నియామకం పొందిన విద్యార్థులను కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండెంట్ వేములపల్లి కోదండరామయ్య, ప్రిన్సిపాల్ డా॥ ఎస్.హెచ్.వి.ప్రసాదరావు, డైరెక్టర్ బి.కళ్యాణ్ కుమార్, ప్లేస్మెంట్ ఆఫీసర్ ఎస్.నవీన్, ట్రైనింగ్ ఆఫీసర్ ఎన్.ధనుంజయరావు, డీన్లు, విభాగాధిపతులు మరియు అధ్యాపకులు అభినందించారు. అవే కాకుండా హృదయ చిహ్నంలో వున్న ఐ లవ్ గుడివాడ అని మొక్కలను ప్రత్యేకంగా తయారు చేయించి ఎమ్మెల్యేకు బహుమతి ఇవ్వడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

అట్లూరి సుజాత స్మృత్యర్థం అల్పాహారం పంపిణీ

గుడివాడ,డిసెంబర్ 2 (వార్తాప్రభ) : మానవత స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యాన గూడపాటి సత్యనారాయణ ఉమాదేవి దంపతులు కీ॥శే॥ లు అట్లూరి సుజాత స్మృత్యర్థం స్థానిక ఏజికె అన్న క్యాంటిన్లో ఉదయం 500 మందికి అల్పాహారం ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా మానవత స్వచ్ఛంద సంస్థ నేతలు దండమూడి సీతారామస్వామి, పిన్నమనేని వేణుగోపాలరావు, నందమూరి పద్మజ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దండమూడి సీతారామస్వామి, నందమూరి పద్మజలు మాట్లాడుతూ గూడపాటి ఉమాదేవి తల్లి అట్లూరి సుజాత జ్ఞాపకార్థం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన నిర్వాహకులు కీ॥శే॥ సుజాత అల్లుడు మాధవి ఎలక్ట్రికల్స్ అధినేత గూడపాటి సత్యనారాయణ, సుజాత కుమార్తె, సత్యనారాయణ సతీమణి ఉమాదేవిలు అభినందనీయులన్నారు.

తెలుగు భాషా వికాసం పై కవితా గానం శత కవుల సమ్మేళనం లో గుడివాడ సాహితీ మిత్రులు..

● కవి సమ్మేళనాలు.. కవుల ఉన్నతికి సోపానాలు : "వసుధ"

గుడివాడ,డిసెంబర్ 2 (వార్తాప్రభ) : విజయవాడ లోని బుక్ ఫెస్టివల్ సొసైటీ ప్రాంగణం లో శతాధిక కవుల సమ్మేళనం ఆదివారం ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన వందకు పైగా లబ్ద ప్రతిష్టలైన కవులతో సంబరంగా సాగింది. తెలుగు పోయెట్రి ఫెస్టివల్ పేరిట అమరావతి ఆర్ట్ ఫౌండషన్ ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఈ సమ్మేళనంలో గుడివాడ సాహితీ మిత్రులు బృందంలోని కవులు వసుధ బసవేశ్వర రావు, ఆముదాలపల్లి గోవర్ధనా చార్యులు, బత్తిన ఆగస్తేశ్వరరావు, చోడవరపు రూప, పి.వి.వి.ఎన్ రాజకుమారి తదితరులు పాల్గొని తెలుగు భాషా వికాసం పైన, పలు సామాజిక రుగ్మతలపైనా కవితలు గేయాలు వినిపించి సభను ఆకర్షించారు. ఈ సమ్మేళనంలో తొలిసారిగా పాల్గొన్న అనేక మంది వర్ధమాన కవులను ఉద్దేశించి సాహితీమిత్రులు కన్వీనర్ వసుధ మాట్లాడుతూ.. ఇలాంటి కవి సమ్మేళనాలు కవుల ప్రతిభకు ప్రగతికి సోపానాలని పేర్కొంటూ వీటిని సద్వినియోగం చేసుకోవాలని హితవు పలికారు. సభలో మంచి కవితలు చదివిన ఇరువురు వర్ధమాన కవు-ిత్రులను వసుధ వ్యక్తిగతంగా బహుమతులనిచ్చి అభినందించారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కళారత్న డా॥ పొట్లూరి హరికృష్ణ, ప్రముఖ సంఘ సేవకులు కళా పోషకులు గోళ్ళ నారాయణ, సాహితీవేత్త యస్.డి. సుభాని, ప్రముఖ సాహితీవేత్త బివివి సత్యనారాయణ, అమరావతి ఆర్ట్ ఫౌండషన్ అధ్యక్షురాలు కె. విజయలక్ష్మి స్వహస్తాల మీదగా జ్ఞాపిక, శాలువ, ప్రశంసా పత్రాలను అందజేసి కవులను ఘనంగా సత్కరించారు.

కుట్టు యంత్రం మెకానిక్ అబ్దుల్ ఖాదర్ జ్ఞాపకార్థం.. అన్నక్యాంటీన్ లో అన్నదానం..

గుడివాడ,డిసెంబర్ 2 (వార్తాప్రభ) : పట్టణ ప్రజలకు కుట్టు మిషను మెకానీకంగా సుపరిచితులైన కీ॥ శే॥ అబ్దుల్ ఖాదర్ జయంతిని పురస్కరించుకుని ఆయన కుమారుడు, ప్రవాస భారతీయుడు అబ్దుల్ సుభాన్ మరియు కుటుంబసభ్యుల వితరణతో సోమవారం స్థానిక పాత మున్సిపల్ కార్యాలయం సమీపంలోని అన్న క్యాంటిన్లో నిరుపేదలకు 500 టోకెన్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి టెలికం అడ్వయిజరీ బోర్డు సభ్యులు వలపర్ల వెంకటేశ్వరరావు ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగతులైన వారు జ్ఞాపకార్థం వారి కుటుంబసభ్యులు నిర్వహించే సేవా కార్యక్రమాలు భౌతికంగా లేని వారి స్మృతులను గుర్తు చేస్తాయన్నారు. తన ఉన్నతికి అహోరాత్రులు కష్టపడిన తండ్రి ఖాదర్ జ్ఞాపకార్థం నిరుపేదలకు భోజన వసతిని ఏర్పాటు చేసిన అబ్దుల్ సుభానీని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో గుడివాడ తాలుకా ఎన్టీజీవో యూనిట్ మాజీ అధ్యక్షులు షేక్ ఫరీద్భాషా, నవభారత్ ఖాదీస్టోర్స్ ప్రొప్రయిటర్ సయ్యద్ గఫార్, ఫ్రెండ్స్ ప్రోగ్రెస్సివ్ ఫ్రంట్ కన్వీనర్ డిఆర్బీ ప్రసాద్, సభ్యులు పల్లపోతు వెంకటేశ్వరరావు, కార్యక్రమ నిర్వాహకులు అబ్దుల్ సుభాన్, అన్న క్యాంటిన్ మేనేజర్ షేక్ నూర్జహాన్ తదితరులు పాల్గొన్నారు.

వాసవి క్లబ్ కపుల్స్ గుడివాడకి అవార్డుల పంట

గుడివాడ,డిసెంబర్ 2 (వార్తాప్రభ) : విజయవాడలో శనివారం జరిగిన జిల్లా వాసవీ క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్కాన్ లో జిల్లా గవర్నర్ చేతుల మీదుగా వాసవి క్లబ్ కపుల్స్ గుడివాడ ఏడు (7) అవార్డులు సొంతం చేసుకోవడం జరిగింది. ఇందులో బెస్ట్ ప్రెసిడెంట్ అవార్డు, బెస్ట్ సెక్రెటరీ అవార్డ్, బెస్ట్ ట్రెజరర్ అవార్డు, సిఎంఆర్ అవార్డు, ఐ కార్నియ కలెక్షన్ అవార్డు, క్యాలెండర్ ఆఫ్ ఈవెంట్స్ అవార్డు, వాసవి క్లబ్ కపుల్స్ గుడివాడ క్లబ్ అవార్డులు గెలుచుకోవడం జరిగింది. వీరిని వాసవి నాయకులు తాతా రజనీకుమారి, శేగు బబిత, గాదె మోహన్ బాబు, కారుమూరి సాయి దిలీప్ కుమార్, బచ్చు జగన్ వెంకట మురళీకృష్ణ, అమ్మ చారిటబుల్ ట్రస్ట్ అధినేత మాటూరి రంగనాథ్, కృష్ణాజిల్లా వాసవి పరివార్ అధ్యక్షులు కూరాల శ్యాంసుందర్, పట్టణ సంఘం అధ్యక్షులు జవ్వాజి గంగరాజు, ఆర్యవైశ్య కళ్యాణ మందిర అధ్యక్షులు పోకూరి మోహన్ రావు, ఆర్యవైశ్య ప్రముఖులు బొగ్గరపు తిరుపతయ్య, కపుల్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు మాటూరి హరికృష్ణ తదితరులు అభినందనలు తెలియజేశారు.

రైతులు సన్న బియ్యం పండించడానికి ప్రభుత్వం ప్రోత్సహించాలి

కంకిపాడు,డిసెంబర్ 2 (వార్తాప్రభ) : రైతులు సన్న బియ్యం పండించే విధంగా ప్రభుత్వం ప్రోత్సాహం అందించాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు యలమంచిలి కిషోర్ బాబు అన్నారు. సోమవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ గత కొద్దిరోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేకెత్తిస్తున్న రేషన్ బియ్యం మాఫియా అక్రమాలపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. దేశంలోనే మొట్టమొదటి సారిగా, నాలుగు దశాబ్దాల క్రితం స్వర్గీయ ఎన్టీఆర్ ప్రవేశ పెట్టిన రూ.2/-కి కిలో బియ్యం పంపిణీ పధకం సంచలనం సృష్టించడమే కాకుండా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో లక్షలాది మంది ప్రజలు వరి బియ్యాన్ని తమ దైనందిన జీవితంలో ఆహారంగా తీసుకుంటున్నారు. ప్రభుత్వం అందిస్తున్న రేషన్ బియ్యాన్ని కొంతమంది ప్రజలు తినలేక బయటకు విక్రయించడంతో, ఇదే అదునుగా అక్రమంగా విదేశాలకు అన్ని సొమ్ము చేసుకుంటున్నారు అన్నారు. ప్రభుత్వం రైతులకు నాణ్యమైన సన్న వరి వంగడాలు సబ్సిడీపై అందించి, ప్రజలు తినగాలితే నాణ్యమైన ధాన్యాన్ని మాత్రమే ప్రజా పంపిణీ నిమిత్తం రైతుల నుండి సేకరించడం ద్వారా, అటు అక్రమార్కుల ఆటకట్టించడంతో పాటు, సామాన్య ప్రజలకు తలకు మించిన భారంగా పరిణమించిన బియ్యం ధరల మంటల నుండి ఉపశమనం కలుగుతుందన్నారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

నూజివీడు,డిసెంబర్ 2 (వార్తాప్రభ) : నూజివీడులో ఎల్ ఏ ఎఫ్ చర్చి ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి సెమీ క్రిస్మస్ (క్రిస్మస్ రీ జాయిస్) వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన వేడుకల్లో లవ్ ఇన్ యాక్షన్ ఫెలోషిప్ చర్చ్, బేతస్థ ఇంటిగ్రేటెడ్ పాఠశాల వ్యవస్థాపకులు, అంతర్జాతీయ సువార్తికులు బండి ఐజక్ క్రిస్మస్ సందేశం ఇచ్చారు. నిత్య సజీవుడైన యేసు క్రీస్తు యొక్క విశ్వవ్యాప్తత మీ చైతన్యంలో పునర్జన్మించాలని, ఈ మహా మానవ కుటుంబంలోని ప్రతి వారికి, క్రీస్తు ప్రేమ, ఆనందం అనే శాశ్వతమైన బహుమతి లభించాలని ఆకాంక్షించారు. ఏసుక్రీస్తు సర్వ మానవాళి పాపాలను పరిహరించడానికి ఈ లోకంలో జన్మించారని, ఆయన మన పాపాల ప్రక్షాళన కోసం 40 రోజులు అనేక శ్రమలు అనుభవించి, పవిత్ర సిలువపై కొట్టబడి మృతి చెంది, తిరిగి మూడవ రోజున లేచి మరణాన్ని జయించాడన్నారు. క్రీస్తు చూపిన మార్గాన్ని ప్రతి క్రైస్తవ సహోదరులు స్ఫూర్తిగా తీసుకొని, ఆయన చూపిన మార్గంలో నడుచుకున్నప్పుడు ఆయన త్యాగానికి ఫలితం ఉంటుందన్నారు. క్రిస్మస్ రీ జాయిస్ అంటే మారుమనసు పొంది క్రీస్తు చెప్పిన మార్గంలో నడుచుకోవాలని తెలిపారు. అనంతరం బిస్ పాఠశాల డైరెక్టర్ బండి శ్యామ్ క్రిస్మస్ సందేశం ఇచ్చారు. ఏసుక్రీస్తుని పోలి జీవించడం అంటే, ఆయన పాపాత్ములపై చూపిన కరుణ, ప్రేమ, జాలి, క్షమించే గుణం, ఆదరించే మనసుతో ప్రతి ఒక్కరు తోటి వారి యెడల ప్రదర్శించాలన్నారు. ప్రపంచానికి వెలుగు, ఆదరణ కర్త, పాప విమోచకుడు, రక్షణ ఇచ్చే నాయకుడు ఏసుక్రీస్తు ఒక్కరే అని సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా సినీ గాయిని, గాయకులు క్రైస్తవ భక్తి గీతాలు ఆలపించారు. ఈ క్రిస్మస్ రీ జాయిస్ వేడుకల్లో సుమారు 7000 మందికి పైగా క్రైస్తవ సహోదరి, సహోదరులు పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ ఆఫ్ గుడివాడ వారిచే ఉచిత వైద్య శిబిరం..

గుడివాడ,డిసెంబర్ 2 (వార్తాప్రభ) : రోటరీ క్లబ్ ఆఫ్ గుడివాడ వారి ఆధ్వర్యంలో డాక్టర్ పిన్నమనేని సిద్ధార్థ మెడికల్ కాలేజీ, పెద అవుటపల్లి వారిచే నిర్వహించబడిన వైద్య శిబిరంలో క్లబ్ కౌన్సిలర్ రొటేరియన్ డాక్టర్ పి. విశ్వేశ్వరరావు గారు 105 మంది కంటి సమస్యలతో బాధపడుతున్న రోగులకు పరీక్షలు చేశారు. అర్హులైన రోగులకు ఉచిత కళ్ళ జోళ్ళు కూడా పంపిణీ చేయబడతాయి. దీనితో పాటు ఈ రోగులకు డాక్టర్ ఎం ప్రసాద్ ఆర్థో విభాగంలోను, డా॥ కె.ధనుష్, డా॥ సి.హెచ్.వి.అశోక్, డా॥ వై.గణేష్, డా॥ ఎం.తేజస్విని లు జనరల్ మెడిసిన్ విభాగాలలో చికిత్స అందించారు. అలాగే ఉచిత మందులు కూడా పంపిణీ చేయబడ్డాయి. ఈ వైద్య శిబిరంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు టి.ఎన్.రాజశేఖర్ మాట్లాడుతూ ప్రతి మొదటి, మూడవ ఆదివారాలలో నిర్వహించబడే ఈ వైద్య శిబిరాన్ని గుడివాడ ప్రజలందరూ వినియోగించుకోవాలని, ఉచిత మందులు తీసుకుని ఆరోగ్యవంతులు కావాలని పిలుపునిచ్చారు. సెక్రటరీ జి.కిరణ్ బాబు, ప్రెసిడెంట్ ఎలెక్ట్ వై.నాగేశ్వరరావు, క్లబ్ కౌన్సిలర్ డాక్టర్ పి.విశ్వేశ్వరరావు, పూర్వ అధ్యక్షులు కె.వెంకటేశ్వరరావు, ఎ.సుబ్రహ్మణ్యేశ్వర రావు సభ్యులు పి.వి.రామిరెడ్డి, ఎ.జె.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పసుపు కొమ్ముల అలంకారం తో శ్రీ తిరుపతమ్మ దర్శనం..

పెనుగంచిప్రోలు,డిసెంబర్ 2 (వార్తాప్రభ) : కార్తీక మాసం ఐదవ ఆదివారం సందర్భముగా ప్రత్యేక అలంకారంలో శ్రీ గోపయ్య సమేత తిరుపతమ్మ అమ్మవారు పసుపు కొమ్ములు అలంకారం లోభక్తులకు దర్శనం ఇస్తున్నారు. "పసుపుకొమ్ముల "అలంకరణ దాతలు.మర్రిబోయిన హుస్సేన్ (శివయ్య) ధర్మపత్ని తిరుపతమ్మ దంపతులు. అనంత్ త్రివేణి .దేవస్థానం అర్చకులు. పెనుగంచిప్రోలు. శేషగిరిరావు శర్మ ధర్మపత్ని దేవి (ఏనుగు మహల్ స్వామీజీ)ఆదివారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో శ్రీ స్వామీ అమ్మవార్లను దర్శించుకున్నారు. వచ్చి న భక్తుల ఎలాంటి ఇబ్బంది కలుగ కుండా డిప్యూటీ కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి. భూపతి రాజు సత్య నాగ కిశోర్ కుమార్. చైర్మన్. జంగాల. శ్రీనివాసరావు. పర్యవేక్షణ చేశారు.

కోడిపందాల శిబిరాలపై పోలీసులు దాడి

● 47 మంది పందెపురాయుళ్ళు అరెస్ట్ ● రూ.29,100 నగదు,10కోడి పుంజులు స్వాధీనం చేసుకున్న పోలీసులు

మైలవరం,డిసెంబర్ 2 (వార్తాప్రభ) : కోడిపందాల శిబిరాలపై పోలీసులు సోమవారం మెరుపు దాడులు చేశారు.మండలం పరధిలోని పుల్లూరు గ్రామ శివారు మరియు పోరాటానగర్ గ్రామ శివారులో రహస్య ప్రాంతాలలో కోడి పందాలు నిర్వహిస్తు న్నారని సమాచారం రావడంతో స్థానిక ఎస్ఐ కె.సుధాకర్ సిబ్బందితో కలిసి కోడిపందాలు శిబిరాలపై దాడులు చేశా రు.ఈ దాడులలో వివిధ గ్రామాలకు చెందిన మొ త్తం 47 మంది జూదరులను అదుపులో తీసుకుని వారి నుంచి రూ. 29,100 నగదు, 10 కోడి పుంజులతో పాటు 10 కోడి కత్తులు స్వాధీన పరచుకుని కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ సుధాకర్ తెలియజేశారు. అరెస్టు చేసిన వారిని కోర్టులో హాజరుపరచను న్నట్లు తెలిపారు.

సామాజిక బాధ్యతతో పని చేయాలి

కంకిపాడు,డిసెంబర్ 2 (వార్తాప్రభ) : సామాజిక బాధ్యతతో ప్రతి ఒక్కరు పనిచేయాలని పెనమలూరు శాసనసభ్యులు బోడె ప్రసాద్ అన్నారు. మండల కేంద్రమైన కంకిపాడులో సామాజిక ఆరోగ్య కేంద్రం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం కార్యక్రమాన్ని నిర్వహించారు. టిడిపి నాయకులు తుమ్మలపల్లి హరికృష్ణ అధ్యక్షతన సభను ప్రారంభించారు. ఎమ్మెల్యే బోడె ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని సి.హెచ్. సి నూతన కమిటీ ఇంచార్జ్ అధ్యక్షురాలు రోహిణి కుమారి, మరియు డైరెక్టర్ల చేత ప్రమాణ స్వీకారాన్ని చేయించారు. ఈ సందర్భంగా బోడే ప్రసాద్ మాట్లాడుతూ పేద ప్రజలకు వైద్యులకు అనుసంధానంగా నూతన కమిటీ పని చేయాలని, ఆసుపత్రి అభివృద్ధికి సామాజిక బాధ్యతతో ముందుకు వెళ్లాలని సూచించారు. కోట్ల రూపాయల విలువ చేసే స్థలాన్ని ఉదారంగా పేద ప్రజల ఆరోగ్య అవసరాలకు ప్రభుత్వానికి స్థలం స్థలం అందజేసిన దాత అక్కినేని కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. పెనమలూరు నియోజకవర్గం అభివృద్ధికి కూటమి ప్రభుత్వం నాయకులు కృషి చేస్తున్నారని, చిన్న చిన్న పర్వత్యాలు వచ్చిన సర్దుకొని ముందుకు వెళ్లి అభివృద్ధి చేయాలని పిలుపునిచ్చారు. ఆధారాలు లేకుండా అసత్య ఆరోపణలు చేస్తూ యూట్యూబ్ ఛానల్ లో ప్రచారం చేస్తున్న వారిని ఉపేక్షించేది లేదని వారి వెనుక ఎవరి ఉన్న క్రిమినల్ కేసులు పెట్టి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. జనవరి సంక్రాంతి పండుగ లోపు గ్రామాల్లో అన్ని రోడ్లు పూర్తిచేసి పల్లె పండగ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాజా, పెనమలూరు నియోజకవర్గం జనసేన ఇంచార్జ్ రాజా, ఎంపీడీవో అనూష, సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది. కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

భారతీయ పారిశ్రామిక దిగ్గజం రతన్ టాటా..

● బీసీ నేత, సేవా తత్పరులు భేరి రామచందర్ యాదవ్

హైదరాబాద్,డిసెంబర్ 2 (వార్తాప్రభ) : భారతీయ పారిశ్రామిక దిగ్గజం రతన్ టాటా అని సామాజిక సేవ రత్న, పరిగి నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే బీసీ ఐక్య వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ అన్నారు. శ్రీ రతన్ టాటా మెమోరియల్ అవార్డు మహోత్సవ కార్యక్రమంలో భేరి పాల్గొన్నారు. అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమం హైదరాబాద్ బాలా నగర్ లోని ఆడిటోరియం ఎఫిల్ లైఫ్ ఆర్ట్స్ క్రాఫ్ట్స్, కల్చరల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ ఎంతో మందికి ఉద్యోగాల కల్పనకై కృషి చేశారని, పేద ప్రజల ఆరోగ్యాల కోసం టాటా ట్రస్ట్ ద్వారా సేవలు అందించారన్నారు. ఎంతో మంది నిరుపేదలను చదివించిన మహానుభావుడు అన్నారు.. భారతదేశానికి గొప్ప గర్వకారణం.. రతన్ టాటా వారి అడుగుజాడల్లో మనమందరం నడవాలని, రతన్ టాటా దేశ అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. కరోనా మహమ్మారి సమయంలో వందల కోట్ల రూపాయలు ప్రభుత్వానికి ఇచ్చినారు స్వర్గీయ రతన్ టాటాని పురస్కరించుకుని "రతన్ టాటా మెమోరియల్ అవార్డ్స్" పేరుతో "విద్య , వైద్య , సామాజిక , వాణిజ్య , పాత్రికేయ , సినీ మరియు సేవా రంగాలలో తమ సేవలందిస్తున్న సేవా తత్పరులను సత్కరించుకొని "రతన్ టాటా స్మారక పురస్కారాలని"తము అందుకోవడం సంతోషంగా ఉందన్నారు. భారతీయ పారిశ్రామిక దిగ్గజం, సేవ మూర్తి భరతమాత ముద్దుబిడ్డ స్వర్గీయ రతన్ టాటా" ని పురస్కరించుకొని "ఈఫిల్ లైఫ్ ఆర్ట్స్ క్రాఫ్ట్స్ కల్చరల్ సొసైటీ" వ్యవస్థాపక అధ్యక్షుడు "కలవకొలను శివరాం" మాట్లాడుతూ రతన్ టాటా కోట్లాది భారతీయ హృదయాలకు సీఈఓ అనే నినాదంతో నిర్వాహకుడు కే.శివరాం భావోద్వేకంతో రతన్ టాటా ని స్మరించుకున్నారు, ఈ నినాదం కేవలం నా ఒక్కడిదే కాదు యావత్ భారతీయుల అందరిదీ అని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా (ఎంఎస్ఎన్ఈ) జాయింట్ డైరెక్టర్ విజయ్ కుమార్ , అసిస్టెంట్ డైరెక్టర్ దశరథ్ , అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీధర్ , ఆయుర్వేదిక్ డాక్టర్ జి.లక్ష్మీ , పొట్లూరి జగదీష్ , తికిరికి విష్ణుమూర్తి , నందం రాంప్రసాద్ , ఆలపాటి లక్ష్మీనారాయణ , ఏడిది సుధాకర్ , ఫిలిం ప్రొడ్యూసర్ బాబ్జి , సినీ హీరో శ్రీచరణ్ మరియు ఎంతో మంది పారిశ్రామికవేత్తలు, పాత్రికేయులు, సామాజిక సేవామూర్తులు, మానవతావాదులు, టాటా వీరాభిమానులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం భారతదేశంలో మొట్టమొదటిసారిగా హైదరాబాద్ నుండి ప్రారంభం కావడం యావత్ తెలుగు ప్రజలందరూ గర్వించదగ్గ విషయమని అన్నారు,

ఉచిత శిక్షణ కార్యక్రమం

గుడివాడ,డిసెంబర్ 2 (వార్తాప్రభ) : ప్రముఖ కె.బి.ఆర్. గవర్నమెంట్ ఐటిఐ నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ద్వారా నిర్వహించబడుతున్న స్కిల్ హబ్ లో వెబ్ డెవలపర్ అనే కోర్సును ఉచితంగా అందిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాధికారి డా॥ పి. నరేష్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కోర్స్ లో చేరదలిచినవారు ఇంటర్మీడియట్ పూర్తి చేసి ఉండాలనీ పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని గుడివాడ నియోజకవర్గ ప్రజలు ఉపయోగించుకోవాలని ఐటిఐ ప్రిన్సిపాల్/ కన్వీనర్ ఎల్. గౌరీ మణి ఈ సందర్భంగా తెలియజేశారు. అలాగే సందేహాల నివృత్తి కోసం 9848819682, 9666654641 నెంబర్లను సంప్రదించవచ్చన్నారు.

కనక సీతామాలక్ష్మి గారి 39వ వర్ధంతి సందర్భంగా పామర్రు వాసవీ వృద్ధ శరణాలయం లో ఆమె కుమారుడు, కొనకళ్ళ సీతయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కొనకళ్ళ సీతయ్య ఆధ్వర్యంలో వృద్ధ మహిళలకు చీరలు, పురుషులకు లుంగీలు టవల్ 20 మందికి అందజేయడం తో పాటు, వారందరికీ ఆదివారం అన్నదానము చేసినారు.. ఈ కార్యక్రమం లో ఆశ్రమం నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

-గుడివాడ,డిసెంబర్ 2 (వార్తాప్రభ) :

In The Court of The Hon'ble II Addl. Judge (Senior Division) Vijayawada
IP No : 53/2024
Between :
Tulimelli Lakshmi Sridevi
-Petitioner
and
Sairam Sujatha & 50 Years
-Respondent
6th Respondent
To,
Alubilli Venkatesh
S/o Poli Naindu
D.No. : 44-15-152,
Urmila Nagar, Gunadala,
Vijayawada -4. NTR Dist

In the above Petition the notice could not surved on 6th respondent by the Hou'ble court that the 6th respondent should appear in Person or through counsil on 20-12-2024 at 10.30am before the said hon'ble court otherwise next so be ordered by the Hon'ble court

(BY COURT ORDER)
Date : 20-12-2024

B.NAGARJUNA RAO
Advocate for Petitioner
Vijayawada

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188

శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా కార్తీక వనభోజనాలు

కుత్బుల్లాపూర్,డిసెంబర్ 2 (వార్తాప్రభ) : కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 130 సుభాష్ నగర్ డివిజన్ అపురూప కాలనీలోని ప్రశాంత వనము ఫారెస్ట్ బ్లాక్ పార్క్ లో శ్రీ గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్తీక వనభోజనం, ఆత్మీయ సమ్మేళనం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కే.పీ.వివేకానంద, మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాలచారి, కొంపల్లి మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, జీడిమెట్ల ట్రాఫిక్ సిఐ. శ్రీనివాస్, సూరారం ఎస్సై వెంకటేశం ప్రభృతులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ బ్రాహ్మణ అభ్యున్నతి, సంక్షేమం కోసం తన వంతు కృషి చేస్తానని అన్నారు. గత సంవత్సరం మీ అందరి ఆశీర్వాదంతో తాను అత్యధిక మెజారిటీతో గెలుపొందనని ఈ సందర్భంగా కేపి వివేకానంద గుర్తు చేశారు. బ్రాహ్మణ భవనం కోసం స్థలం కేటాయించి వారికి భవన నిర్మాణానికి తన వంతు శాయశక్తుల కృషి చేస్తానని ఆయన అన్నారు. సముద్రాల వేణుగోపాలచారి మాట్లాడుతూ బ్రాహ్మణులలో పేదవారు అధిక సంఖ్యలో ఉన్నారని, ప్రతిఒక్కరూ ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలని సూచించారు. త్వరలోనే విదేశాలకు వెళ్లిన బ్రాహ్మణ విద్యార్థులకు తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ ద్వారా నిధులు మంజూరు అవ్వడానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జీడిమెట్ల ట్రాఫిక్ సిఐ. శ్రీనివాస్, సూరారం ఎస్సై వెంకటేశంలు మాట్లాడుతూ కార్తీక మాసంలో వనభోజనాలు కార్యక్రమం ఫంక్షన్ హాళ్ళలో కాకుండా ఇలాంటి వనాలలో, ప్రకృతి వడిలో చేసుకోవడం, ఇందులో తాము పాల్గొనడం తమకెంతో ఆనందంగా ఉందని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి సభాధ్యక్షత వహించిన శ్రీ గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్ మాట్లాడుతూ బ్రాహ్మణులు అంటే ఒక కులం కాదని అది ఒక వ్యక్తిత్వం అని పేర్కొంటూ తదనుగుణంగా తమ జీవన విధానం మార్చుకొని తమ పిల్లలకు ఆచార వ్యవహారాలు, విద్యాబుద్దులు నేర్పించడం తో పాటు బ్రాహ్మణులంతా ఐకమత్యంగా ఉంటూ సమగ్రాభివృద్ధి సాధించాలని కోరారు. కార్తీక వనభోజనాలు సందర్భంగా వేదపండితులు జనమంచి శశికుమార్, సింహాచలం కార్తీకాచార్యులు, హరి రాఘవేంద్ర, రుద్రావర్జుల సాగర్ శర్మ లో ఆధ్వర్యంలో రుద్రసహిత శివలింగార్చన తో పూజా కార్యక్రమాలు ప్రారంభించారు. అనంతరం నవ్య, సమన్విత, సునీత ల సమక్షంలో చిన్నారులతో నృత్యాలు, పిల్లలకు, పెద్దలకు ఆటపాటలు ఎంతో చక్కగా నిర్వహించారు ఈ ఆత్మీయ సమ్మేళనం ఆనందంగా గడిచిందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు. అనంతరం నిర్వాహకులు.. అతిధులను, దాతలు ముక్కామల హనుమంతరాయ శర్మ దంపతులను, సౌరవ్ సింగ్ ఠాగూర్ లతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్న చిన్నారులను, ఆటపాటల్లో పాల్గొన్న వారిని, సంఘ సభ్యులందరినీ బహుమతులతో పాటు కృష్ణ తులసి మొక్కను బహుమతిగా అందజేసి సత్కరించారు. కార్యక్రమంలో శ్రీ గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం సలహాదారులు సీనియర్ జర్నలిస్ట్ సర్వేపల్లి రమేష్ కుమార్, పరశు రామశర్మ, గురజాడ రంగారావు, సంఘం సభ్యులు గడ్డం రుచిత రాంబాబు, గీతా శ్రీధరాచార్యులు, హైమ శివభాస్కర్, , లక్ష్మీ సంజీవరావు, అచ్యుతుని ఫణీంద్ర, సాయి, భరత్, దుర్గానాగమోహన్, కోటేశ్వరరావు, మహిళా సభ్యులు మాలతి శ్రీనివాస్, రేఖాజ్యోతి, లక్ష్మీ కుమారి, శ్రావణి, సూర్య సుందరి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పుట్టినరోజు వేడుకలు

● రాజేంద్రనగర్ లోని స్వగృహంలో అర్ధరాత్రి నుండే ఎమ్మెల్యే రాముకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన అభిమానులు, కూటమి నేతలు..

మాతృమూర్తి శాంతమ్మ ఆశీస్సులు తీసుకొని.. వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాము.. ఎమ్మెల్యే రాముకు ఆత్మీయ ఆలింగనం చేసుకుంటూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన.. ఏపీ ఎస్.డబ్ల్యూ.సి చైర్మన్ రావి వెంకటేశ్వరరావు.. ఆత్మీయ శుభాకాంక్షలు తెలియజేసిన ప్రభుత్వ శాఖల అధికారులు..

గుడివాడ,డిసెంబర్ 2 (వార్తాప్రభ) : గుడివాడ తెలుగుదేశం పార్టీ కార్యాలయం ప్రజా వేదికలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఏపీ ఎస్.డబ్ల్యూ.సి చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, గుడివాడ జనసేన పార్టీ ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, సీనియర్ టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జి, డాక్టర్ గొర్జి సత్యనారాయణ, బిజెపి కన్వీనర్ దావులూరి సురేంద్రబాబు, పెద్ద సంఖ్యలో అభిమానులు ఎమ్మెల్యే రాముకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. పలువురు కూటమి నాయకులు, పార్టీల శ్రేణులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, పెద్ద సంఖ్యలో అభిమానులు జ్ఞాపికలు, నోట్ పుస్తకాలు, పూల మొక్కలతో ఎమ్మెల్యే రాముకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయగా.. నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాలకు చెందిన ప్రజలు ఆశీస్సులు అందిస్తూ ఎమ్మెల్యే రాము పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్నారు.

ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రాము పుట్టినరోజు కార్యక్రమాలు.. : గుడివాడ ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పుట్టినరోజు కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ముందుగా స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే రాము, యలవర్తి, రావి పూల మాలలతో అనంతరం ఎన్టీఆర్ స్టేడియం కమిటీ సభ్యులు మరియు పలువురు పట్టణ ప్రముఖులు పుష్పగుచ్ఛాలు అందజేస్తూ ఎమ్మెల్యే రాముకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా స్టేడియం కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కేక్ ను కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, ఏపీ ఎస్ డబ్ల్యూ సి చైర్మన్ రావి వెంకటేశ్వరరావుతో కలిసి ఎమ్మెల్యే రాము కట్ చేసి నాయకులకు తినిపించారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు ఎమ్మెల్యే రాము మిఠాయిలు పంపిణీ చేశారు. గుడివాడ అభివృద్ధి... ప్రజలకు మంచి చేసేందుకు అమెరికాలో సర్వ సుఖాలు వదులుకొని గుడివాడ వచ్చిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అనతి కాలంలోనే ప్రజల మన్ననలు చూడడమే కాకుండా.. 53వేల రికార్డు స్థాయి మెజార్టీతో విజయం సాధించారని ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు కొనియాడారు. అయన ఆశయాలకు అనుగుణంగా గుడివాడ ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ఆధ్వర్యంలో మట్టిలో మాణిక్యాలను వెలికి తీసేలా క్రీడ ప్రోత్సాహక కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా యలవర్తి పేర్కొన్నారు. ఎమ్మెల్యే రాము పుట్టినరోజు కార్యక్రమంలో స్టేడియం కమిటీ సంయుక్త కార్యదర్శి కిలారపు రంగప్రసాద్, విశ్వ భారతి విద్యాసంస్థల చైర్మన్ పొట్లూరి శ్రీమన్నారాయణ, స్టేడియం కమిటీ సభ్యులు వల్లభనేని ప్రసాద్, గుండిమెడ రాఘవేంద్రరావు, మేనేజర్ సత్యనారాయణ, కోచ్ లు మారేళ్ళ వెంకటేశ్వరరావు, శ్రీనివాస్, బాజీ ఖాన్, మల్లికార్జునరావు, పలువురు కూటమి పార్టీల నాయకులు, పెద్ద సంఖ్యలో క్రీడాకారులు పాల్గొన్నారు.

అభివృద్ధికి దూరంగా ఉన్న గుడివాడ ప్రజల కోసం.. ధ్రువ తారల ఎమ్మెల్యే రాము వచ్చారు : గుడివాడ జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్.. సత్యనారాయణపురంలోని గుడివాడ నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయం వద్ద ఆదివారం మధ్యాహ్నం జరిగిన తన పుట్టినరోజు వేడుకల్లో కూటమి నేతలతో కలిసి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పాల్గొన్నారు. తొలుత కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ఎమ్మెల్యే రాము, కూటమి నాయకులకు.. టపాసులు కాలుస్తూ జనసైనికులు... మంగళ హారతులు ఇస్తూ జనసేన వీర మహిళలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ.. నా రాజకీయ ప్రస్థానంలో ప్రతి అడుగులో తనకు తోడుగా నిలిచిన జన సేన ఇన్చార్జి శ్రీకాంత్, మరియు జన సైనికులకు ఎమ్మెల్యే రాము ధన్యవాదాలు తెలియజేశారు. జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్ మాట్లాడుతూ గుడివాడను అభివృద్ధి పథంలో నడిపించే మంచి నాయకుడు వెనిగండ్ల రాము అని కొనియాడారు. 20ఏళ్లుగా అభివృద్ధికి దూరంగా ఉంటూ.. అనేక ఇబ్బందులుపడుతున్న గుడివాడ ప్రజల మంచి కోసం ఎమ్మెల్యే రాము ధ్రువతారాల మన ముందుకు వచ్చారని శ్రీకాంత్ పేర్కొన్నారు. అనంతరం పార్టీ నాయకులు షేక్ నాగూర్ బాషా రూపొందించిన నూతన సంవత్సరం క్యాలెండర్లను కూటమినేతలతో కలిసి ఎమ్మెల్యే రాము ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము, ఏపీ ఎస్ డబ్ల్యూ సి చైర్మన్ రావి వెంకటేశ్వర్రావును జనసేన నాయకులు గజ మాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు పిన్నమనేని బాబ్జి, పండ్రాజు సాంబయ్య, చేకూరి జగన్మోహన్రావు, గుడివాడ జనసేన పార్టీ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సాయన రాజేష్, నాయకులు వేమూరి త్రినాథ్, చింతా రామకృష్ణ, సీతారం, వెంకట్రావు, మీరా షరీఫ్, సుంకర వెంకట్ మరియు జనసేన నాయకులు, తెలుగుదేశం నాయకులు మరియు వీర మహిళలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పుట్టినరోజు సందర్భంగా.. పలు సేవా కార్యక్రమాలు నిర్వహించిన అభిమానులు.. గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పుట్టినరోజు సందర్భంగా అభిమానులు మరియు పలు స్వచ్ఛంద సంస్థలు పట్టణంలో విస్తృతంగా సేవా కార్యక్రమాలు నిర్వహించాయి. పట్టణంలోని గాంధీ మున్సిపల్ పాఠశాల పదో తరగతి విద్యార్థులకు జనసేన నాయకుడు కందుల రవి సమకూర్చిన స్టడీ మెటీరియల్స్ తెలుగుదేశం నాయకులు కామేపల్లి తులసి బాబు విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పందిళ్ళ మల్లి, పులపా మహేష్, టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, అల్లాడ శ్రీనివాస్, పాఠశాల ప్రిన్సిపల్ షేక్ జాన్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

వెనిగండ్ల శుభాకాంక్షలు తెలిపిన లయన్స్‌క్లబ్ ఆఫ్ గుడివాడ.. : లయన్స్ క్లబ్ ఆఫ్ గుడివాడ అధ్యక్షులు ఉప్పలపాటి సతీష్ ఆధ్వర్యాన ఏలూరురోడ్లోని ప్రజావేదికలో శాసనసభ్యులు వెనిగండ్ల రామును కలసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య నిర్వహణలో వినియోగించే 3 తోపుడు బళ్ళను అందజేశారు. అవే కాకుండా హృదయ చిహ్నంలో వున్న ఐ లవ్ గుడివాడ అని మొక్కలను ప్రత్యేకంగా తయారు చేయించి ఎమ్మెల్యేకు బహుమతి ఇవ్వడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ పట్టణాన్ని సుందరీకరణ వైపు నడిపించడంలో పారిశుద్ధ్య నిర్వహణ ఎంతో కీలంగా ఉంటుందన్నారు. ఇప్పటికే లయన్స్ క్లబ్ తో పాటు పలు స్వచ్ఛంద సంస్థలు స్వచ్ఛభారత్ లో పాల్గొంటున్నాయని గుర్తు చేశారు. ఈ దిశగా తాను చేస్తున్న కృషికి ప్రతి ఒక్కరూ సహకారాన్ని అందించాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గుడివాడ వేణుగోపాల స్వామి, జోన్ చైర్‌పర్సన్ వి. కృష్ణకిషోర్, లయన్స్ క్లబ్ పెద్దలు నిమ్మగడ్డ శివశంకర్, శివన్నారాయణ, యార్లగడ్డ వాసు, కూటమి పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వెనిగండ్ల రాముకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ముస్లిం నాయకులు.. : గుడివాడ నియోజకవర్గ శాసనసభ్యులు వెనిగండ్ల రాము ను తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ ముజాహిద్ నేతృత్వంలో గుడివాడ నియోజకవర్గ ముస్లిం నాయకులు కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ సర్కార్ పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ జాని షరీఫ్, మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ అబ్దుల్ మున్వర్, ఇబ్రహీం బేగ్, అలీ, ఇర్ఫాన్, కమల్ భాషా, రబ్బాని, నూర్జహాన్ తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ సేవారత్న అవార్డు

● నడికూడ రఘునాథ్ యాదవ్ కు దక్కిన అరుదైన గౌరవం

షాద్ నగర్,డిసెంబర్ 2 (వార్తాప్రభ) : ఈ నెల 15వ తారీఖున అంతర్జాతీయ స్థాయిలో డిల్లీ లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టిన కార్యక్రమంలో రాష్ట్రపతి చేతుల మీదుగా అందచేసి "అంతర్జాతీయ సేవారత్న" అవార్డుకు షాద్ నగర్ కు చెందిన నడికూడ రఘునాథ్ యాదవ్ ఎంపిక కావడం జరిగింది. ప్రతి రాష్ట్రం నుండి ఒక్కరిని ఎంపిక చేసే క్రమంలో ఈసారి తెలంగాణ రాష్ట్రం నుండి అఖిలభారత యాదవ మహాసభ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి, అడ్వకేట్, సేవా తత్పరులు నడికూడ రఘునాథ్ యాదవ్ కు దక్కడం జరిగింది. ఈ యొక్క ఎంపిక బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఎంఎం గౌతం ల ఆధ్వర్యంలో నడికుడ రఘునాథ్ యాదవ్ సేవలను గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ మాట్లాడుతూ బహుజనులకు నిరంతరం సేవలందిస్తూ, నిరుపేదలకు,బీద విద్యార్థిని విద్యార్థులకు, స్వచ్ఛంద సేవా కార్యక్రమంలో ప్రతి ఒక్కరికి ఆదర్శవంతంగా మెలిగే విధంగా ఉన్నవారికి రాష్ట్ర మరియు జాతీయస్థాయిలో ప్రత్యేక గుర్తింపును మా యొక్క బహుజన సాహిత్య అకాడమీ గుర్తించి వారికి అత్యున్నత స్థాయిలో ప్రతిష్టాత్మకంగా ఇచ్చే గౌరవప్రదమైన అవార్డుకు ఎంపిక చేసి వారి యొక్క సేవలను ముమ్ముందు మరెన్నో రకాలుగా విస్తరింప చేయడానికి,వారిని ప్రోత్సహించేందుకు ఇవ్వడమే ఈ యొక్క అవార్డు ముఖ్య ఉద్దేశమని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో అఖిలభారత యాదవ మహాసభ షాద్ నగర్ తాలుకా అధ్యక్షుడు షాబాద్ మల్లేష్ యాదవ్, మెండే కృష్ణ యాదవ్,జిల్లా ఉపాధ్యక్షుడు బాతుకు దేవేందర్ యాదవ్, పద్మారం వెంకటేష్ యాదవ్, షాద్ నగర్ మున్సిపాలిటీ టౌన్ అధ్యక్షుడు నక్క బాల్ రాజ్ యాదవ్ ఫరూక్ నగర్ మండల అధ్యక్షుడు బాలమోణి మల్లేష్ యాదవ్, కొత్తూరు మండల అధ్యక్షుడు దన్నాడ జంగయ్య యాదవ్, కొందర్గు మండల అధ్యక్షుడు భుయ్యని రవీందర్ యాదవ్, చౌదరిగూడ మండల అధ్యక్షుడు అంకం శేఖర్ యాదవ్, నడి కూడ రమేష్ యాదవ్,నడికూడ మహేందర్ యాదవ్ లు పాల్గొని అంతర్జాతీయ సేవ రత్న అవార్డు గ్రహీత నడికూడ రఘునాథ్ యాదవ్ ను ఘనంగా సత్కరించారు.

చెవుటూరులో రేషన్ బియ్యం పట్టివేత

జి.కొండూరు,డిసెంబర్ 2 (వార్తాప్రభ) : మండలంలోని చెవుటూరు గ్రామంలో ఒక ఇంటిలో అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యాన్ని స్థానిక ఎస్ఐ సతీష్ కుమార్ సిబ్బంది తో కలిసి సోమవారం స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనపరచుకున్న రేషన్ బియ్యాన్ని రెవిన్యూ అధికారులకు అప్పగించారు. పట్టుబడిన రేషన్ బియ్యం సుమారు 6 నుంచి 7 టన్నులవరకు ఉండవచ్చని పిడిఎస్ డి టి మాధవి లత తెలిపారు. పట్టుకున్న రేషన్ బియ్యాన్ని చెవుటూరు గ్రామ వీఆర్వో కృపానందంతో కలిసి ఆమె వెంకటాపురం రేషన్ డీలర్ కి అప్పగించారు.రేషన్ బియ్యాన్ని అక్రమం గా నిల్వ ఉంచిన వి.నిఖిల్ అనే వ్యక్తి పై కేసు నమోదు చేయనున్నట్లు పిడిఎస్ డిటి వెల్లడించారు.నిందితులు గ్రామాల్లో తక్కువ ధరకు రేషన్ బియ్యాన్ని కొనుగో లు చేసి ఇతర ప్రాంతాలకు అక్రమంగా రవాణా చేస్తున్నారని ఆమె తెలిపారు.

చిన్న,పెద్ద పత్రికలు అనే తేడా లు నా దృష్టిలో లేవు...

● మంచి కథనాలు ప్రజలకు అందించాలి - ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మి షా

విజయవాడ,డిసెంబర్ 2 (వార్తాప్రభ) : ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీషా ను ఆంధ్రప్రదేశ్ పత్రికా సంపాదకుల సంఘం (ఏ.పి.ఎస్.ఎస్.) అధ్యక్షులు కే ప్రసాద్ బాబు, రాష్ట్ర నాయకులు కాకుమాను వెంకట వేణు, ఏ రామ్మోహన్ రెడ్డి, ఏపీ మ్ పి ఏ నాయకులు కలిశారు. ఇటీవల ఏపీఎస్ఎస్ రాష్ట్ర స్థాయి సమ్మేళనానికి సంబంధించిన మెమెంటోను నాయకులు కలెక్టర్ కు అందించారు. ప్రజా కలెక్టర్, జిల్లా అభివృద్ధిలో విజయం సాధించి, మహోన్నత పేరు సాధించాలని సంపాదకులు నూతన కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలిపారు.



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, పలు రాష్ట్రాల గవర్నర్ దివంగత డాక్టర్ మర్రి చెన్నారెడ్డి ఘాట్ వద్ద సోమవారం ఘన నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి సి .కృష్ణ యాదవ్ , మాజీ పార్లమెంట్ సభ్యులు ఏం.అంజన్ కుమార్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మర్రి శశిధర్ రెడ్డి తదితరులు
-హైదరాబాద్,డిసెంబర్ 2 (వార్తాప్రభ) :

ఈనెల 9వతేదీన ఉచిత వైద్య శిబిరం

కాకినాడ,డిసెంబర్ 2 (వార్తాప్రభ) : ఎఐసిసి కాకినాడ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈనెల 9వతేదీన కాకినాడ రూరల్ చీడిగలో గల బైబిల్ మిషన్ ప్రాంగణంలో ట్రినిటీ హాస్పిటల్స్ సౌజన్యంతో మహాత్మా గాంధీ కేన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ వారిచే ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు ఎఐసిసి కాకినాడ జిల్లా శాఖ అధ్యక్షులు బ్రదర్. జాన్ రిక్కీ గూటం ఒక ప్రకటనలో తెలిపారు.ఉదయం 9గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఈ శిబిరం నిర్వహించడం జరుగుతుందని,ఈ వైద్య శిబిరంలో బ్రెస్టు,సర్వేకల్, డెంటల్, కళ్ళు, గర్భాశయం,జనరల్ వైద్య నిపుణులు పరీక్షలు చేస్తారని తెలిపారు.

ట్రాఫిక్ కు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం - ఏసీపీ వై.ప్రసాద రావు

● మైలవరం పట్టణంలో ట్రాఫిక్ సమస్యపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించిన ఏసీపీ

మైలవరం,డిసెంబర్ 2 (వార్తాప్రభ) : మైలవరం పట్టణంలో నిత్యం ట్రాఫిక్ సమస్యతో వాహన చోదకులు, ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారనీ, ట్రాఫిక్ కు ఎవరైనా విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఏసీపీ వై.ప్రసాదరావు అన్నారు. సోమవారం సాయంత్రం స్థానిక సీఐ దాడి చంద్రశేఖర్,ఎస్ఐ కె.సుధాకర్, సిబ్బంది తో కలిసి ట్రాఫిక్ సమస్యపై మైలవరం పట్టణంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు.పట్టణ ప్రధాన రహదారు ల వెంబడి ఉన్న వ్యాపారస్తులు వారి దుకాణాల ముందు కొంతమంది చిరు వ్యాపారులకు సబ్ లీజు కు ఇవ్వడంతో పంచాయతీ డ్రైవేజీలను సైతం అధిక మించి రోడ్డపైనే వ్యాపారాలు కొనసాగి స్తున్నారు.దీంతో ట్రాఫిక్ సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఈ క్రమంలో ఏసీపీ వై.ప్రసాదరావు ఆధ్వర్యంలో పట్టణంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. డ్రైనేజీ ముందుకు వచ్చి వ్యాపారాలు కొనసాగిస్తున్నవారికి హెచ్చరికలు, ట్రాఫిక్ సూచనలు జారీ చేశారు.ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తే ఎంతటివారినైనా ఉపేక్షించబోమని, అటువంటి వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.త్వరలో సీసీ కెమెరాలు, ట్రాఫిక్ నియంత్రణకై ప్రత్యేక సిబ్బందిని నియమిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

అలరించిన కరక రాజబాబు "భక్తి సంగీత గీతా లాపన"

విజయవాడ,డిసెంబర్ 2 (వార్తాప్రభ) : శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి దేవస్థానమందు, కార్యనిర్వహణాధికారి టీ. రామారావు, ఉప కార్యనిర్వహణాధికారి రత్నారాజు ఆధ్వర్యంలో కార్తీకమాస పర్వదినాల్లో నిర్వహించు సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా దేవస్థాన కలావేదికపై ఆకాశవాణి గాయకులు కరక రాజబాబు, కాకినాడ వారిచే "భక్తి సంగీత గీతాలాపన" కార్యక్రమం జనరంజకంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని భక్తులు ఆద్యంతమూ ఆసక్తిగా వీక్షించారు. అనంతరం దేవస్థాన కార్యనిర్వహణాధికారి, ఉపకర్యనిర్వాహనాధికారులు గాయకులు రాజుబాబును అభినందిస్తూ, ఆలయ మర్యాదలతో సత్కరించారు.ఈ సందర్భంగా గాయకులు రాజబాబు మాట్లాడుతూ, భక్తుల స్వర్గధమమైన శ్రీ దుర్గామల్లేశ్వరుల సన్నిధిలో తనకు భక్తి సంగీత గీతలపన చేసేందుకు అవకాశమిచ్చిన ఆలయ ఇ.ఓ రామారావు కు, డి.ఇ.ఓ రత్నారాజుకు కృతజ్ఞతలు తెలిపారు.